# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com








సూపర్ GST
సూపర్
సేవింగ్స్



GST కార్డ్: మీరు ఎంత ఆదా చేశారో తెలుసుకోండి

GST 2.0 సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమం మరియు
అభివృద్ధి కార్యక్రమాల కోసం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేస్తున్న..

గౌ॥ భారత ప్రధాని

## శ్రీ నరేంద్ర మోదీ గారికి

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహృదయ సుస్వాగతం!

16 అక్టోబర్ 2025, సాయంత్రం 4 గంటలకు రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ

ప్రధాని పాల్గొనే కార్యక్రమాలు

గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిచే రూ.13,429 కోట్లు విలువైన ప్రాజెక్టుల
శంకుస్థాపన I ప్రారంభోత్సవాలు I జాతికి అంకితం

### శంకుస్థాపనలు

- కర్నూలులో రూ.2,886 కోట్ల విద్యుత్ ప్రాజెక్టులు
- కర్నూలు జిల్లా, ఓర్వకల్లులో రూ.2,786 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- కడప జిల్లా, కొప్పర్తిలో రూ.2,136 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- రూ.677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు
- రూ.964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం-షీలా నగర్ రోడ్డు

### ప్రారంభోత్సవాలు

- రూ.1,142 కోట్లతో చేపట్టిన 6 రహదారి ప్రాజెక్టులు
- కృష్ణాజిల్లా, నిమ్మలూరులో రూ.362 కోట్లతో చేపట్టిన రక్షణ పరికరాల ఉత్పత్తి ప్రాజెక్టు
- రూ.200 కోట్లతో చిత్తూరులో చేపట్టిన ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం


- రూ.546 కోట్లతో చేపట్టి పూర్తిచేసిన రైల్వే ప్రాజెక్టులు
- రూ.1,730 కోట్లతో నిర్మించిన 422 కి.మీ.ల శ్రీకాకుళం-అంగుల్ సహజ వాయు పైప్‌లైన్

జీఎస్టీ లాభాలకు ధన్యవాదాలు - ప్రధాని, ముఖ్యమంత్రి కృషికి అభినందనలు

Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో
అతిముఖ్యమైనది
శాంతి, సుఖం,
సంతోషం, ఆర్థికాభివృద్ధి,
ఎదుగుదల ఇలాంటివి
సాధించుటకు ఎదురయ్యే సమస్యలు, గృహవాస్తు,
జాతక దోషాలు, విద్య, పూజలు, హోమాలు ఇలా అనేక సందేహాల
నివృత్తి కోసం చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
79970 39039
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ శర్మగారు
లలితాంబిక పీఠ వ్యవస్థాపకులు,
మహామంత్రోపాసకులు, వాస్తు, జ్యోతిష్య పండితులు


అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No.03 | సంచిక : 49 Issue No.49 | గురువారం Thursday | అక్టోబరు 16, 2025 16 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## లొంగిపోయిన 27మంది మావోయిస్టులు



**ప్రజాభూమి ప్రతినిధి,రాయ్‌పూర్ :**
ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మొత్తం 27మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. వారిపై మొత్తం రూ.50లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులందరూ క్రియాశీల సభ్యులేనని, వారిలో 17 మంది పురుషులు, పది మంది మహిళలు ఉన్నారని పోలీసులు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఓయం లఖ్ము(53)పై అత్యధికంగా రూ.10 లక్షల రివార్డు ప్రభుత్వం ప్రక టించిందని, అతను హెడ్‌క్వార్టర్ ప్లాటూన్ నెంబర్ 2 సరఫరా బృంద కమాండర్ పదవిలో ఉన్నాడని సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ పేర్కొన్నారు.

- మిగతా 2లో..



కూరపాటి శంకర్ రెడ్డి | కోనేటి ఆధిమూలం

# కూటమిలో కుంపటి

(వల్లిపి విద్యాసాగర్,ప్రజాభూమి రీజనల్ బ్యూరో,తిరుపతి)

ఎమ్మెల్యే పవర్ ఉంటే కూటమిలోని అన్ని పార్టీలకు సమన్యాయం, కూటమిగా వెలితే విజయం తప్పదు, కలిసి సేవ చేస్తే అనుకోకుండానే పథవులు వరిస్తాయి, తద్వారా తమ వారికి న్యాయం చేయగలం, తమ బ్రతుకులు మారుతాయి. ఇవి ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమిలో భాగమైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కన్న కళలు.అయితే అప్పుడు ఆశ పడిన వారు ఇప్పుడు బంగ పడడమే కాకుండా,వారు కన్న కళలు అన్నీ కళలుగానే మిగులుతున్నాయి. వారిని నమ్ముకున్న వారికి న్యాయం చేయలేక పోగా తాము కూడా ఆర్థిక ప్రళయంలో చిక్కుమంటున్నామని చంద్రగిరి, వెంకటగిరి, గుడూరు నియోజనవర్గంలోని జనసేనా, బీజేపీ నేతలు వాపోతున్నారు.

- సత్యవేడులో ధుమారం రేపుతున్న శంకర్ రెడ్డి తీరు..?
- శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జల, జనసేన కేంద్రంగా వీడియోలు హల్ చల్
- సూళ్లూరుపేటలో జిపి వర్సెస్ ఎమ్మెల్యే కుటుంబం అంతర్గతంగా పోరు అంటూ గుసగుసలు
- జిల్లా పరిధిలో కషాయ పార్టీ అసంతృప్తులు

సత్యవేడు, సూళ్లూరుపేట, తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం నేతలు, నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దళిత, గిరిజనలకు కల్పించిన రిజర్వేషన్లు సైతం సత్యవేడు నియోజకవర్గం కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి తుంగలో తొక్కి ఆ రిజర్వేషన్లను సైతం అగ్రవర్ణాల

2 పేజీలో..

## పలు జిల్లాలో పిడుగులతో కూడిన వర్షాలు

**ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:** గురువారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

- మిగతా 2లో..



## గ్రీన్ క్రాకర్స్ అమ్మకం, వాడకానికి సుప్రీంకోర్టు అనుమతి



**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** ఈ ఏడాది దీపావళికి పటాకుల అమ్మకానికి, పేల్చడానికి సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. అయితే ఢిల్లీలో విపరీతమైన వాతావరణ కాలుష్య నేపథ్యంలో నిర్దిష్ట సమయంలోనే.. అది కూడా కేవలం గ్రీన్‌క్రాకర్స్ అమ్మకానికి, వాటి వాడకానికి సుప్రీంకోర్టు బుధవారం అనుమతినిచ్చింది.

2 పేజీలో..

## గతంలో కూల్చితే.. ఇప్పుడు నిర్మిస్తున్నాం..

- అప్పుడు బుల్డోజర్లు కూల్చడానికి
- ఇ ప్పుడు మాత్రం అభివృద్ధి కోసం వాడుతున్నాం..
- మంత్రి నారా లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి: నాడు శుక్ర, శనివారం ఎవరి కొంపలు కూల్చాలని చూస్తుంటే నేడు ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి బుల్డోజరు ను వాడాల్సిన పరిస్థితి ఉందని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేసారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్ కవేటర్ పెట్టారు.



## ఏపీలో గూగుల్ పెట్టుబడులు..

**చంద్రబాబు, లోకేష్‌ల కృషి ఫలితమే**

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ రావడం పట్ల లోకేష్, చంద్రబాబు లను అభినందించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సముద్రంలో నుంచి ఒక డేటా కేబుల్ రాబోతోంది.. పదేళ్లలోపే ఏపీ స్వరూపమే మారబోతోంది. రాష్టానికి అద్భుతమైన అభివృద్ధి రాబోతోంది.. మాజీమంత్రి అమర్నాథ్ కు వీటిపై మాట్లాడే అర్హత ఉందా ? అని రవీంద్ర ప్రశ్నించారు. నవంబర్ 15న కూడా ఇన్వెస్టెంట్ సమ్మిట్ విశాఖలో జరగబోతోంది.

- మిగతా 2లో..

## వైఎస్సార్‌సీపీకి క్రియాశీల క్షేత్రస్థాయి నాయకత్వం ఉంది

**పార్టీ సంస్థాగత నిర్మాణంపై జగన్ ఆలోచనలు, బ్లూప్రింట్‌ను మనం అమలుచేయాలి**

- వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాలన్నీ చిత్తశుద్ధిగా పనిచేయాలి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలకు అనూహ్య స్పందన
- వైయస్ జగన్ సంక్షేమాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకెల్లారు
- చంద్రబాబుది రివర్స్ పాలన
- చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను గట్టిగా ఎదుర్కోవాలి
- మనమంతా సంఘటితంగా పనిచేయాలి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షుల సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : వైసీపీ కి బలమైన కార్యకర్తలున్నారని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం రాష్ట్ర స్థాయి సమావేశం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ" వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించి మన నాయకుడు జగన్ ఆలోచనలు, ఇప్పటికే సిద్ధమైన బ్లూప్రింట్‌ను ఏ విధంగా అమలు చేయాలనేదానిపై మనం ఏ విధమైన కార్యచరణతో ముందుకెళ్ళాలని వరుసగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం.

2 పేజీలో..

## టీటీడీ నెల ఉద్యోగి విలాస జీవితం

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి

తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)లో నెలవారీ వేతనంతో ఉద్యోగం ప్రారంభించిన ఓ ముని బాలుడు తిరుమల అనుబంధ ఆలయాలలో పనిచేస్తూ ప్రస్తుతం సూపరింటిడెంట్ గా కొనసాగుతూ ఇప్పుడు కోట్లు విలువైన ఆస్తులకు యజమానిగా, విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడని తిరుపతి లోని అనేక వర్గాలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ వేతనం పొందే ఉద్యోగి ఈ స్థాయికి ఎలా చేరుకున్నాడో తెలుసుకోవడానికి ప్రజల్లో తీవ్ర ఆశక్తి నెలకొంది. అవినీతి 'రహస్యం' పెరుమాళ్ కేరుక సహోద్యోగుల మాటల్లో, ఈయనకు అవినీతి అంటే ఇదే అనగల రీతిలో పేరుంది.

టీటీడీలో వివిధ విభాగాల్లో పనిచేసిన కాలంలో అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు, కేసులు నమోదై నప్పటికీ, టీటీడీ అతన్ని సస్పెండ్ చేసినప్పటికీ, తన ధనబలంతో వాటిని మసకబార్చాడని ధన బలంతో ఆ కేసులను ప్రారంభ దశలోనే ఉంచి తన ఉద్యోగాన్ని కొనసాగిస్తున్నారని సమాచారం. కోట్లు విలువ చేసే ఆస్తులు, విలాసవంతమైన జీవితం, విశ్వసనీయ వర్గాల ప్రకారం, తిరుపతిలో ఆయనకు కోట్ల విలువ చేసే భవనాలు, స్థలాలు, విలాసవాహనాలు ఉన్నాయి.

2 పేజీలో..

- తిరుచానూరులో కోట్లు విలువైన ఆస్తులు
- అనుమతులుకు మించి కట్టడాలు
- ఆయన అవినీతి రహస్యం కళ్యాణ వెంకటేశ్వర స్వామికేరుక!



తిరుచానూరులో సదరు ఉద్యోగి నిర్మిస్తున్న భవనం

## రన్నింగ్ ట్రైన్‌లో మహిళపై అత్యాచారం..

**గుంటూరులో దారుణం**

- బోగీలో ఒంటరిగా ఉన్న తనను కత్తితో బెదిరించి రేప్ చేశాడని వెల్లడి
- గుంటూరు, పెద్దకూరపాడు స్టేషన్ల మధ్య ఘటన
- చర్లపల్లి చేరుకున్నాక రైల్వే పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు



**ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు :** రైలు ప్రయాణంలో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బోగీలో బాధితురాలు తప్ప ఎవరూ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న దుండగుడు.. కత్తితో బెదిరించి అత్యాచారం చేయడంతో పాటు బాధితురాలి డబ్బు, నగలు ఎత్తుకెళ్లాడు. ఏపీలోని రాజమహేంద్రవరం సంత్రగచి స్పెషల్ ట్రైన్ లో ఈ దారుణం చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చర్లపల్లి వెళ్లేందుకు బాధిత మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి స్పెషల్ ఎక్కింది.

2 పేజీలో..

# సంపాదకీయం

## అఫ్ఘాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి




ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పలేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ధి చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్టయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

## వైఎస్సార్‌సీపీకి క్రియాశీల క్షేత్రస్థాయి నాయకత్వం ఉంది

మొదటి పేజీ తరువాయి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల ఏపీలోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాలి, ఈ దుర్మార్గాలను ఆపగలగాలి, ఇందులో భాగంగా మనం రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు చేస్తున్నాం. పార్టీ అనుబంధ విభాగాలు అన్నీ దీనిపై చిత్తశుద్ధిగా పనిచేయాలి. పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రధానంగా అనుబంధ విభాగాలు పటిష్టంగా ఉండాలని జగన్ గారు ఆలోచించి అందుకు అనుగుణంగా స్ట్రక్చర్ నిర్మించారు. క్షేత్రస్థాయిలో కూడా మన అనుబంధ విభాగాలు ఫోకస్డ్‌గా పనిచేయాలి. ప్రధానంగా 7 అనుబంధ విభాగాలు కీలకపాత్ర పోషించాలి. పార్టీ లైన్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి అనుబంధ విభాగాలదే ప్రధాన పాత్ర. మన సొసైటీకి ఎలా మంచి చేయాలని తపన పడే నాయకుడు జగన్ , మనం ఎక్కడా అబద్దాలు చెప్పాల్సిన అవసరం లేదు, మన పార్టీకి కోట్లాదిమంది సైన్యం సిద్దంగా ఉంది, అందరినీ సంఘటితం చేయాలన్న ప్రయత్నంలో భాగంగా ఈ కసరత్తు చేస్తున్నాం. మనం ఇప్పటికే మండల స్థాయి కమిటీలలో ఉన్నాం, ఇక గ్రామస్థాయికి వెళ్ళబోతున్నాం, డేటా ప్రొఫైలింగ్ చేస్తూ ముందుకెళుతున్నాం. దీనిపై అందరూ సీరియస్‌గా దృష్టిపెట్టాలి. వైఎస్సార్సీపీ అంటే 18 నుంచి 20 లక్షల క్రియాశీల క్షేత్రస్థాయి నాయకత్వం ఉంటుంది. వీరందరి డేటా ప్రొఫైలింగ్‌ను మనం సరిగా నమోదు చేయగలిగినప్పుడే మనం అనుకున్న ఫలితాలను అందుకోగలుగుతాం. అందుకు అందరూ సిద్దంగా ఉండాలి, ఈ ప్రక్రియకు అవసరమైన సపోర్ట్ సిస్టమ్‌ను మనం అందుబాటులోకి తెచ్చుకోవాలి. అన్ని విభాగాల మధ్య సమన్వయం చేసుకోవాలి. పార్టీ అనుబంధ విభాగాల కమిటీల నిర్మాణంలో అలసత్వం వద్దు. ఉత్సాహం, తపన, బాధ్యతతో పనిచేయాలని ముందుకొచ్చేవారిని గుర్తించి వారికి కమిటీలలో ప్రాధాన్యతనివ్వాలి. ఏపీలో నకిలీ మద్యం ఏరులై పారుతుంది, జగన్ గారి హయాంలో డెలివరీ సిస్టమ్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ చక్కగా ఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తే చంద్రబాబు మాత్రం రివర్స్ పాలన సాగిస్తున్నారు. గతంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని చక్కగా చేశాం. ఇప్పుడు జరుగుతున్న రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలతో పాటు కమిటీల నియామకాలు కూడా పూర్తి చేద్దాం. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అనుబంధ విభాగాలు క్రియాశీలకంగా ఉండాలి. పార్టీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని"సజ్జల అన్నారు.

# కూటమిలో కుంపటి

వారి వీపులకు రుద్దడం పట్ల సత్యవేడు నియోజకవర్గం పరిధిలో దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్యవేడు నియోజకవర్గంలో పార్టీలో కష్టపడిన వారికి తగిన న్యాయం లేకపోగా నేర చరిత్ర కలిగిన వారికి పధవులు పంపకాలు చేయడం పట్ల తెలుగు తమ్ముళ్ళు పెదవి విరుస్తున్నారు.మరో దళిత నియోజకవర్గం సూళ్లూరుపేట పరిస్థితి చూస్తే జిపి, ఎమ్మెల్యే వర్గం చెలిమితో వేనాటి వర్గం, మాజి మంత్రి పరసా వర్గం దాదాపు కనుమరుగయ్యే పరిస్థితుల్లో ఉంది. ఇప్పుడు ఎమ్మెల్యే కుటుంబం వర్సెస్ గంగాప్రసాద్ అంతర్గతంగా పోరు జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ రెండు వర్గాల మధ్య ఎప్పుడో ఒకప్పుడు నేరుగా తాడోపెడు తేల్చుకునే పరిస్థితి వస్తుందని రెండు వర్గాల అనుచరులే మాట్లాడుకుంటున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. సత్యవేడు నియోజకవర్గంలో పరిస్థితులు అన్నీ ప్రస్తుత పార్టీ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి పనితీరుపైనే విమర్శలుగా మారుతు న్నాయి. ఈ క్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే తమకు అందుబాటులో ఉంటే పధవుల్లా సమన్యాయం జరిగేదన్న వాదనలు కూడా బలంగా సత్యవేడు నియోజకవర్గంలో బలంగా వినిపిస్తున్నాయ్. ఈ రెండు నియోజకవర్గ పరిస్థితి అలా ఉంటే శ్రీకాళహస్తి నియోజకవర్గం లో మాజీ జనసేన ఇంచార్జ్ వర్సెస్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వర్గం వీడియోలుతో ఒకరిపై ఒకరు దాడి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. శ్రీకాళహస్తి జనసేన మాజీ ఇంచార్జ్ కోట వినుత అంతర్గత వీడియోలు కోసం డబ్బులు ఆశ చూపారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై కోట వినూత మాజి డ్రైవర్ చనిపోయిన రాయుడు మాట్లాడినట్టు ఒక వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. ఈ ఆరోపణలు నేపథ్యంలో కొందరు దళిత నాయకులు ఆగమేఘాలపై దళిత ఎమ్మెల్యే పై సస్పెన్స్ వేటి వేసిన తెలుగుదేశం అధిష్టానం అగ్రవర్ణం ఎమ్మెల్యే పై మౌనం వహిస్తుందని ఆరోపణలు గుప్పిస్తున్నారు.

**సత్యవేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సస్పెన్షన్ తో రెడ్డి వర్గం ఇంచార్జ్**

తిరుపతి జిల్లా పరిధిలో ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలు సత్యవేడు, సూళ్లూరుపేట. అందులో సత్యవేడు నియోజకవర్గ రాష్ట్రంలో హాట్ టాపిక్ గా నిలబడింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నో వ్యతిరేకిస్తూ ఎంపీ టికెట్ కేటాయించిన వదులుకొని నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని తెలుగుదేశంలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, క్యాడర్ వ్యతిరేకించిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో టిడిపి టికెట్ తెచ్చుకొని స్వయంగా చంద్రబాబు నాయుడు ప్రచారం నిర్వహించి మంచి మెజారిటీతో గెలుపొందారు. కానీ టికెట్ ఆశించి భంగపడిన నేతలు నియోజవర్గంలోని అగ్రవర్ణాల తెలుగుదేశం క్యాడర్ కుమ్మక్కై ఎమ్మెల్యే పై హనీ ట్రాప్ నిర్వహించి వీడియోలు బయటకు ఎట్టకేలుకోవాలనుకున్నట్టు ఎమ్మెల్యే పై సస్పెన్షన్ వేటు వేయించారు. ఎలాగోలాగా సదర ఫన్నీ డ్రాప్ ను రాజీ చేసుకున్నా ఎమ్మెల్యే కేసు లేకుండా బయటపడిన అధిష్టానం ఎప్పుడు కరుణిస్తుందా అని ఎదురుచూస్తూ ఎల్లప్పుడూ నియోజకవర్గంలో ప్రజలలో తిరుగుతూ ప్రజాభివృద్ధి కొరకు పాటుపడుతున్నాడు. ఇలా ఎమ్మెల్యే పై సస్పెన్స్ వేటు వేయడంతో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలుగా కొంతమందిని తెరమీదకు తీసుకొచ్చింది. అందులో భాగంగా ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో రెడ్డి వర్గానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, పార్టీ ఫైనాన్సిల్ గా అండగా ఉండే శంకర్ రెడ్డిని నియోజకవర్గం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమించింది. నాగలాపురం మండలం, సురుటుపల్లిలో ఉన్న శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆళయ చైర్మన్ పదవి ప్రస్తుతం సత్యవేడు రాజకీ యాలల్లో తీవ్ర దుమార రేపుతుంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీని నమ్ముకుని, నిశ్వార్థంగా పార్టీ కోసం సేవ చేసిన వారి అధికార కూటమి మొండి చూపుతుందని కూటమి లోని సొంత పార్టీ నేతలు, కార్యకర్తలే మండి పడుతున్నారు. సురుటుపల్లి ఆళయ బోర్డు చైర్మ న్గా పదవులు ఆశించి బంగ్ల పడిన వారి కంటే కార్య కర్తకలకు ఇది మింగుడు పడడం లేదు. దళితుడైన ఆదిమూలంకు పవర్ లేకపోవడంతోనే రిజర్వ్ నియోజకవర్గంలో పెద్దలు దళితులకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని సొంత పార్టీ నేతలే గొల్లుమంటున్నారు. రెడ్డి సామాజిక వర్గంకు చెందిన శంకర్ రెడ్డి దళితులను పూర్తిగా పధవులకు దూరం చేస్తున్నారని మండి పడుతున్నారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని బుచ్చినాయుడు కండ్రిగ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులు ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తే స్థానిక పెద్దలు ఆ రిజర్వే షన్లను కాదని సొంత్త రిజర్వేషన్లు మార్చుకుని జనసేన ప్రమాణస్వీకారాలకు సిద్ధం అయ్యారు.అయితే దీనిని వ్యతిరేఖించిన దళిత నేతలు కోర్టుకు వెల్లడంతొ ప్రస్తుతం ఆ పధవుల పై స్టే కొనసాగు తుంది. దళిత నేతలు సత్యవేడుకు నాయకత్వం వహించి ఉన్నా, ఎమ్మెల్యే ఆదిమూలం తమకు అందు బాటులో ఉన్నా ఇలాంటి అన్యాయాలు జరిగేవి కావని నేతలు వాపోతున్నారు. మధ్యం పాపు ఉన్న వ్యక్తిని శివయ్య సేవకు పంపుతున్నారు. ప్రస్తుతం సురుటుపల్లి ఆళయ చైర్మన్ గా నియామకం అయిన దొమ్మరాజు పద్మరాజు అనే వ్యక్తి పేరుతో పన్నూరు సబ్ స్టేషన్ వద్ద మధ్యం షాపు ఉంది. లైసెన్స్ కూడా పద్మ నాభరాజు పేరుతోనే ఉంది. మద్యం సరఫరా కూడా ఆయన పేరుతోనే జరుగు తుంది. అయితే ఈ మధ్యం షాపును ఇటీవలే వేరొకరికి విక్రయించినట్లు తెలుస్తుంది. అంతే కాకుండా ఆయనపై పిచ్చాటూరు, కేవీబీపురం మండల పోలీస్ స్టేషన్లలో రైస్ పుల్లింగ్ (రేషన్ బియ్యం అక్రమ సరఫరా) కేసులు నమోదై ఉన్నాయి. ఇదే కేసుల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి సెక్యూరిటీ ఛీఫ్ సెక్రటరీ గా ఉన్న టీడీ యశ్వంత్ అప్పట్లో పుత్తూరు డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో ఈయనను అరెస్ట్ చేసేందుకు సిద్ధం అయ్యారు. ఇది తెలుసుకున్న పద్మనాభ రాజు పరారీ లో ఉండి యాంట్ స్పెటరీ బెయిల్ తీసుకుని ఉన్నారు. ఇలాంటి వ్యక్తికి పవిత్రమైన ఆళయ పాలక భాధ్యతలు ఇస్తే అక్కడ జరిగే అన్నప్రసాదం బియ్యాన్ని కూడా పద్మనాభ రాజు మాయం చేస్తారని నియోజకవర్గ నేతలు ఎద్దేవచేస్తున్నారు.

**శంకర్ రెడ్డి పై అసంతృప్తి :** సత్యవేడు తెలుగుదేశం పార్టీ కో ఆర్డినే టర్గా కొనసాగుతున్న వ్యక్తిపై నియోజక వర్గం నేతలు,కార్యకర్తలు తీవ్రమైన ఆరోపణలు గుప్పిస్తున్నారు. శంకర్ రెడ్డి కేవలం అధికారం అనుభవించేందుకే పార్టీ నియోజకవర్గ పగ్గాలు చేపట్టినట్లు ఉందని, నేతలకు, కార్యకర్తలకు ముఖ్యంగా పార్టీకీ న్యాయం చేసేందుకు, పరిస్థితుల ను చెక్కదిద్దేంకు వచ్చినట్లు లేదని మండి పడుతున్నారు. పార్టీ ఆదేశాలను దిక్కరించి, పార్టీకి వెన్నుపోడిచిన వారినే శంఖర్ రెడ్డి పక్కన పెట్టుకుని వారు చెప్పిన మాటలకు ముక్తుడుగా మారాధని అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే ఆది మూలంకి వ్యతిరేకులకు పధవులు కట్ట బెట్టి, గంగా ప్రసాద్ను వ్యతిరేఖించి నోళ్ళకు మేలు చేసి,పార్టీ నేతలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పార్టీ అధి ష్టానం ఈ పరిస్థితులను చక్కదిద్దకుంటే తాము పార్టీని వీడడం తప్పా వేరే మార్గం లేదని ఇంకెందరు వాపోతున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితులు మాత్రం కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి వైఫల్యాలను ఎత్తి చూపుతున్నాయి.

**కూటమి నేతలకు మొండి చెయ్యి**

ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన జనసేన, బీజేపీ నేతలకు సత్యవేడులో ఎమ్మెల్యే పరిస్థితుల తరువాత షాకులు తగులుతున్నాయి. ఆశించిన వారికి బంగ్ల పాటు తప్పడం లేదు. పార్టీ ఒప్పందాల ప్రకారం ఆయా పార్టీలకు చేరాల్సిన పద వులు సైతం టీడీపీ నేతలనే వరిస్తున్నా యి. ఇది ఇరు పార్టీ ముఖ్యనేతలు అసం తృప్తిని వ్యక్త పరుస్తున్నారు. ఎమ్మెల్యేగా తమకు సమాన హక్కులు, గౌరవం ఆదిమూలం కల్పించడమే కాకుండా, తమ పదవులకు సైతం ఎమ్మెల్యే సిఫారు సులు చేస్తూ లెటర్ ప్యాడ్లు ఇచ్చారని సధరు నేతలే వాస్తవాలను బయట పెట్టారు.

**ఆదిమూలంపై సస్పెన్షన్ ఎత్త కుంటే**

కో ఆర్డినేటర్ గా భాద్యతలు తీసుకున్న శంకర్ రెడ్డి తీరు ఇప్పుడు పార్టీలో తిరు గుబాటు పరిస్థితులను నెలకొల్పాయి. అసహనంతొ పాటు, అగ్రహంతొ ఉన్న నేతలు కార్యకర్తలు శంకర్ రెడ్డి కార్యక్ర మాలపై తిరుగుబాటు చేసేందుకు సైతం వెనుకాడరు అని సొంత పార్టీలో జరుగు తున్న చర్చ.అంతే కాకుండా ఇలాంటి పరిస్థితుల్లొ లోకల్ బాడీ ఎన్నికల్లొ పార్టీకి తీవ్రం నష్టం తప్పదన్నది కూటమి నేతల వాదన. కాబట్టి అధిష్టానం ఎమ్మెల్యే ఆది మూలంపై సస్పెన్షన్ ఎత్తితే సమస్యలు అన్నీ కొలిక్కి వస్తాయని నియోజకవర్గం లోని అధికార నేతల గట్టి వాదన ఈ పరిస్థితులపై అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుదొ వేచి చూడాలి.

సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి నియోజకవర్గాలపై ప్రజా భూమి ప్రత్యేక కథనం రేపటి సంచికలో

# టీటీడీ నెల ఉద్యోగి విలాస జీవితం

సాధారణ వేతనంతో పోలిస్తే వందల రెట్లు ఎక్కువ సంపద ప్రజల్లో ఈ సంపద ఎక్కడి నుండి వచ్చిందో? అనే ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి. చేసేది అవినీతి, చెప్పేది శ్రీరంగ నీతులు అనే సామెత ఆయన జీవన విధానానికి సరిపోతుందని సమీప వర్గాలు చెబుతున్నాయి. టీటీడీలో భక్తి, నిజాయితీతో సేవ చేయాల్సిన ఉద్యోగి అక్రమంగా తన ఉద్యోగాన్ని అమ్ముకుంటూ సంపన్నులకు విఐపి ప్రోటోకాల్ దర్శనాలు చేపిస్తూ కోట్లు గడించి విలాసంలో మునిగితేలడం, ధార్మిక సంస్థ టీటీడీ ప్రతిష్టను మసకబరచడం మహా పాపమని సహచర ఉద్యోగులు వాపోతున్నారు.

**హత్యచార ఘటనలో ఆయన పాత్ర**

తిరుమలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో సప్తగిరి గెస్ట్ హౌస్ నందు ఒక అత్యాచార కేసులోనూ ఆయన పాత్ర ఉన్నట్లు సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన పైన అనేక ఆరోపణలు, అనేక కేసులు ప్రారంభ దశలోనే ఉన్నాయనేది అక్షరసత్యం. టీటీడీ ఉన్నత అధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని అక్రమ సంపదను స్వాధీనం చేసుకోవాలని, బాధ్యతాయుతంగా ఆయనను శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. టీటీడీ వంటి ధార్మిక సంస్థల్లో భక్తి, నిజాయితీతో పనిచేయాలనే తీరుకు విరుద్ధంగా ఈయన జీవితం మాయని మచ్చ అని సహెూద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ నెల వేతన ఉద్యోగి నుంచి కోట్లు విలువైన ఆస్తుల యజమానిగా మారిన ఈ ఘటన, ఇప్పుడు తిరుపతిలోని ప్రజలు, ప్రజాసంఘాల చర్చలకు కేంద్రబిందువైంది. ప్రజలు, స్థానికులు, భక్తులు, అధికార వర్గాలు అందరూ ఈ అవినీతి తిమింగలం గురించి కథల కథలుగా చర్చించుకుంటున్నారు. టీటీడీ ఉన్నతాధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

**తిరుచానూరులో తుడా అధికారుల సహకారంతో అక్రమ కట్టడాలు**

తిరుపతి రూరల్ మండలంలోని తిరుచానూరులో ఈ అధికారికి ఒక భవనం నిర్మాణంలో ఉంది. తిరుచానూరులో పవనాలు 6 అంతస్తులు వరకే అనుమతులు సదరు టిటిడి ఉద్యోగి తుడా అధికారులు అవినీతిమాయతో భవనాలు ఆకాశాన్ని హద్దుగా నిర్మాణం జరుగుతున్నాయి. ఇప్పటికైనా టీటీడీని ప్రక్షాళన చేస్తున్న కూటమి ప్రభుత్వం, టిటిడి, తూడ ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారి అక్రమ ఆస్తులపై విచారణ చేపట్టి తన నిర్మిస్తున్న అనుమతులు లేని భవనాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# గతంలో కూల్చితే.. ఇప్పుడు నిర్మిస్తున్నాం..

మొదటి పేజీ తరువాయి



అది చూసినప్పుడు నాకు 2019–24 మధ్య రోజులు గుర్తుకువచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్ ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స కవేటర్స్ ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్లు అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసే వారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎకో సిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చా. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయా, నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నా. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని నన్ను చాలా మంది కోరారు. అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పా. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరా. ఏకంగా నన్ను 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపించారు. ఈ రోజు సీఎం గారు, డిప్యూటీ సీఎం గారు, సహచర మంత్రులను కలిసి మంగళగిరి పని అంటే కాదు అని చెప్పేవారే లేరు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఇది బుల్డోజర్ ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ను మంగళగిరిలో ఏర్పాటుచేస్తాం. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తాను. గూగుల్ ఎంత ముఖ్యమో డీలర్ షిప్ కూడా నాకు అంతే ముఖ్యం.

**గూగుల్ తో పాటు డీలర్ షిప్ లు కూడా ముఖ్యమే**

డీలర్ షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్ కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబు గారిని చూసే నేను ఇది నేర్చుకున్నా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్ షిప్ ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకో సిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్ షిప్ లను కూడా మంగళగిరి ఏర్పాటుచేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నా. లక్ష్మీ గ్రూప్ ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను.

**దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం**

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటా. దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1 అభివృద్ధి చేస్తాం. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తాం. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నాను. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉంది. అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యం అని అన్నారు. అనంతరం ఎక్స్ కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె.జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె.వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో గూగుల్ పెట్టుబడులు..

64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం.. రాష్ట్రంలో అస్థిరత తీసుకు రావాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చుగా చేయాలని చూశారని మంత్రి రవీంద్ర చెప్పుకొచ్చారు. వైఎస్సార్ సిపి నేతలు కులాల్ని మతాలని రెచ్చగొట్టాలని చూస్తున్నారని అని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. గోరంట్ల మాధవ్ కు మాట్లాడే అర్హత ఉందా? కియా మోటార్స్ ను ఏపీకి రాకుండా చేశారు. చాలా ఇండస్ట్రీస్ పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోయాయంటే గోరంట్ల మాధవ్ కారణం కాదా ? అని ఆయన ప్రశ్నించారు. బందరులో ఉన్న వైన్ షాపులన్నీ పేర్ని నాని మనుషులవే.. అన్ని షాపుల ముందూ డివైజ్ పెడుతున్నాం.. సామాన్యుడు కూడా ఆ డివైజ్ లలో చెక్ చేసుకోవచ్చు.. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించాలని చూస్తున్నారు.. ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తే మీ ప్రయత్నాలు సాగవు అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## లొంగిపోయిన 27మంది మావోయిస్టులు

మిగిలిన వారిలో ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.8 లక్షల రివార్డు, ఒకరికి రూ.3లక్షల రివార్డు ఉందని అన్నారు. మరో ఇద్దరు మావోయిస్టులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, తొమ్మిది మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.50 లక్షలు రివార్డు ప్రకటించినట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రకటించిన 'ఛత్తీస్‌గఢ్ నక్సలైట్ సరెండర్ రిహాబిలిటేషన్ పాలసీ' పథకంతో ప్రభావితమై వారంతా పోలీసుల ఎదుట లొంగిపోయారని అన్నారు. అక్టోబర్ 10న నారాయణ్‌పూర్ జిల్లాలో 16 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోగా, వారిపై మొత్తంగా రూ.48 లక్షల రివార్డు ప్రకటించారు. అక్టోబర్ 2న వందమందికి పైగా మావోయిస్టులు లొంగిపోయిన సంగతి తెలిసిందే.

## పలు జిల్లాలో పిడుగులతో కూడిన వర్షాలు

**అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి 35-45కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, భారీ హెూర్డింగ్స్ వద్ద నిలబడవద్దని హెచ్చరించింది.**

## గ్రీన్ క్రాకర్స్ అమ్మకం, వాడకానికి సుప్రీంకోర్టు అనుమతి

అక్టోబర్ 18–21 తేదీల్లో జరగనున్న దీపావళి పండుగ సందర్భంగా ఆయా రోజుల్లో ఉదయం 6–7, రాత్రి 8–10 గంటల సమయంలోనే పటాకుల్ని పేల్చడానికి అత్యున్నత న్యాయస్థానం అనుమతినిచ్చింది. ఇటు పండుగను, అటు వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమతుల్యత పాటించేవిధంగా కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ సడలింపు కాలుష్య నియంత్రణ ప్రయత్నాల్లో ఈ తాత్కాలిక చర్యలు సహకరిస్తాయా అని అంచనా వేయడానికే ఈ ఉత్తర్వు అని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవారు, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అక్టోబర్ 14–21 వరకు నీటి నాణ్యతను పర్యవేక్షించాలని, ఢిల్లీలోని గాలి నాణ్యతపై పటాకుల ప్రభావాన్ని పరిశీలించాలని, దానికి సంబంధించిన నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, రాష్ట్ర బోర్డులను ఆదేశించింది. పర్యావరణ విషయంలో మనం సమతుల్య విధానాన్ని తీసుకురావాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో రాజీపడకుండా.. పరిమితమైన చర్యలకు అనుమతిస్తూ ఉండాలి అని సిజెఐ ఈ సందర్భంగా అన్నారు. అక్రమంగా రవాణా చేసిన బాణాసంచా సర్టిఫైడ్ గ్రీన్ బాణాసంచా కంటే చాలా ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుందని సిజెఐ పేర్కొన్నారు.కాగా, గ్రీన్ టపాకులకు అనుమతిని మొదట 2018లో అమల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం టపాకులపై సంబంధించిన కేసులో అర్జున్ గోపాల్ గ్రీన్ క్రాకర్స్‌కి అనుమతినిస్తూ తీర్పునిచ్చారు.

## రన్నింగ్ ట్రైన్‌లో మహిళపై అత్యాచారం..

**రైలు గుంటూరు దాటిన తర్వాత ఆ బోగీలో తను తప్ప ఎవరూ లేరని, ఇంతలోనే 40 సంవత్సరాల వయస్సున్న దుండగుడు బోగీలోకి వచ్చాడని తెలిపింది. తాను ఒంటరిగా ఉండాన్ని అవకాశంగా తీసుకున్న నిందితుడు.. కత్తితో బెదిరించి తనపై అఘాయిత్యం చేశాడని తెలిపింది. రైలు గుంటూరు, పెద్దకూరపాడు మధ్య ప్రయాణిస్తుండగా ఈ దారుణానికి పాల్పడ్డాడని చెప్పింది. అనంతరం, తన హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కుని పెద్దకూరపాడు స్టేషన్ లో రైలు ఆగగానే దిగిపోయాడని తెలిపింది. చర్లపల్లికి చేరుకున్నాక బాధితురాలు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు.**

# స్వచ్ఛమైన గాలికి సమష్టిగా కృషిచేద్దాం..

❖ ఈ నెల 18న క్లీన్ ఎయిర్ థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర
❖ పర్యావరణహిత దీపావళి పండగను జరుపుకుందాం
❖ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఈ నెల 18వ తేదీన స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో నిర్వహించనున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల విజయవంతానికి ప్రణాళికాయుత కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లా, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుసంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర @ 2047 దార్శనిక పత్రంలోని పది సూత్రాల్లో సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర అనేది ఒక సూత్రంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల మూడో శనివారం క్లీన్ ఎయిర్ థీమ్‌తో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. గాలి కాలుష్య కారకాలకు అడ్డుకట్ట వేస్తూ హరిత విస్తీర్ణం పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలిని ఐశ్వర్యంగా పొందొచ్చన్నారు. గాలి కాలుష్యం వల్ల ఎదురయ్యే అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ప్రజా రవాణా వ్యవస్థ, సౌర విద్యుత్ వినియోగం వంటి వాటిని ప్రోత్సహించాలన్నారు. నిత్య జీవిత ప్రయాణాన్ని పర్యావ రణహిత మార్గంలో సాగించేలా అవగా హన కల్పించాలని.. హానికర టపాసులు కాకుండా దీపాల కాంతులతో పర్యావరణహిత దీపావళిని జరుపుకుందామని.. అధికారులు, సిబ్బంది కూడా ఇదే బాటలో నడిచి భావితరాలకు స్వచ్ఛ మైన గాలి రూపంలో వెలకట్టలేని సంపదను బహుమతిగా అందించడంలో భాగస్వాముల మవుదామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు

## పత్తి రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరతో సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి



వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాభూమి ,జగ్గయ్యపేట
న్యూస్జగ్గయ్యపేట నియోజకవర్గంలో పత్తి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం నిర్ణ యించిన రూ. 8,110 /- ధరతో పత్తిని కొనుగోలు చేయాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం లో తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో సుమారుగా 20 వేల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మిర్చిని అమ్ముకోలేక రైతులు ఇంకా కోల్డ్ స్టోరేజీలలో నిల్వ ఉంచారన్నారు. మిర్చి పంటకు రేటు ఉంటుందో లేదో తెలియక ఈ సారి రైతులు అధికంగా పత్తి పంటను సాగు చేశారన్నారు. పత్తి ఎకరానికి 10 నుండి 12 క్వింటాలు పండుతుందన్నారు.

కానీ రైతులు పత్తి పంట వేసిన దగ్గర నుండి అధిక వర్షాలు పడటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన వ్యవసాయ అధికారుల గణాంకాల ప్రకారం ఎకరానికి 6 క్వింటాలు వస్తుందని అధికారులు చెప్తున్నారన్నారు. ఇప్పటికే మార్కెట్లోకి 20% శాతం పత్తి వచ్చిందన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ మార్కెట్ యార్డులలో పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర పత్తి క్వింటాకు 8,110 /- రూపాయలతో పత్తిని వ్యవసాయ అధికారులు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి దళారీల వ్యవస్థ నుండి రైతులను కాపాడాలన్నారు.

గత ప్రభుత్వంలో మాజీ సీయం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా పత్తికి ఎకరానికి 10 వేలు అందజేసి ఆదుకున్నారని తెలియజేశారు. ప్రస్తుతం పత్తి ఎకరానికి 2 నుండి 3 క్వింటాలు కూడా రావడం కష్టమని రైతులు లబోదిబో మంటున్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు చెప్తున్న లెక్కల ప్రకారం ఎకరానికి క్వింటాలకు పత్తి ధర క్వింటాకు 8,110 /- రూపాయలతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి పత్తి 2 క్వింటాలు మాత్రమే వస్తే మిగతా 4 క్వింటాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డులో రానున్న 3 రోజుల్లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కేశినేని శివనాధ్ ( చిన్ని ) , జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య ) ను కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతుల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర చేనేత విభాగం అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠం రావు, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజార్ సాయి, జిల్లా రైతు విభాగ కార్యదర్శి మోరే దుర్గాప్రసాద్, జిల్లా మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ ఖాదర్, జిల్లా చేనేత విభాగ కార్యదర్శి దేవరశెట్టి వీరాంజనేయులు, నియోజవర్గ ఎంప్లాయిస్ విభాగ అధ్యక్షులు దర్శి వెంకటేశ్వర్లు,నియోజవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఓర్సు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ బీసీ సెల్ విభాగ అధ్యక్షులు గుంజ ఆశీర్వాదం, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సైదాలి, పట్టణ కార్మిక విభాగ అధ్యక్షులు ఊస సురేష్, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, అనుమంచిపల్లి గ్రామ సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివేణీ - బ్రహ్మానాయుడు, మంగోలు గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం కిరణ్, మాజీ మార్కెట్ యాడ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, మారిశెట్టి అనిల్, దారెల్లి రాజు, శ్రీను, దాచేపల్లి సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు

## నిమ్మకూరు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
బుధవారం ఉదయం పామర్రు నియోజకవర్గం పామర్రు మండలంలోని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు జన్మస్థలమైన నిమ్మకూరు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి గ్రామ సచివాలయ ప్రాంగణంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలోని శ్రీ బుజ్జీశ్వర స్వామి శివాలయం జీర్ణోదరణకు మంజూరైన 1.10 కోట్ల రూపాయల పనులకు సంబంధించి వివరాలు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సాంబశివరావును అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఉన్నతి కల్పిస్తూ గతంలో 5.69 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరైన 30 పడకల ఆసుపత్రి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మండలానికి ఒక సిహెచ్సి ఉండాలని రెండవ సి హెచ్ సి గ్రామంలో మంజూరు కావడంతో సరైన విధివిధానాలు అందాల్సి ఉందని డిఎంహెచ్వో వెంకటరావు కలెక్టర్కు వివరించారు.ఉండ్రపూడి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి నిమ్మకూరు బస్సు స్టాప్ వరకు 7 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి సంబంధించి మంజూరైన 3.10 కోట్ల రూపాయల బిటి రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు.

గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బి.టి. రహదారుల నిర్మాణానికి 62 లక్షల రూపాయలు, భవనాల నిర్మాణానికి 65 లక్షల రూపాయలు, చెరువుల కంచె నిర్మాణం కోసం 12 లక్షల రూపాయలు , రివిట్మెంటుల నిర్మాణం కోసం 20 లక్షల రూపాయల వ్యయంతో ప్రతిపాదనలు పంపించామని ఇంకనూ మంజూరు ఉత్తర్వులు రావాల్సి ఉందని పంచాయతీరాజ్ ఇంజనీర్లు జిల్లా కలెక్టర్కు వివరించారు. గ్రామంలో కల్వర్టు మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.గ్రామంలో ప్రజల సౌకర్యార్థం 10 లక్షల రూపాయల వ్యయంతో సామాజిక గోకులం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామం లోని నందమూరి లక్ష్మయ్య వెంకట రావమ్మ సంస్మరణ గురుకుల వృత్తి విద్యా పాఠశాల, కళాశాల బాలుర బాలికల డార్మిటరీలను పరిశీలించారు. బాలికల డార్మెటరీలో దెబ్బతిన్న టాయిలెట్ బ్లాక్ పడగొట్టి నూతనంగా నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పక్కనున్న బ్లాకుకు మరమ్మతులు చేపట్టి బాగు చేయించాలన్నారు. విద్యాసంస్థలలో ఒకసారి పూర్తిగా పారిశుధ్యం చేపట్టాలని ఇదివరకే ఆదేశించామని, దాన్ని సజావుగా పర్యవేక్షించాలని ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటిని సెల్ఫోన్లో ఆదేశించారు.తదుపరి బాలుర డార్మెటరీ సందర్శించి ఇక్కడ సీలింగ్ లో ఇనుప కడ్డిలు బయటపడి దెబ్బతిని ఉండటం పరిశీలించి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

కొత్త భవనం నిర్మాణానికి కూడా అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భవనాల స్థితిగతులను ఏపీ ఆర్ ఐ ఈ ఎస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి మస్తానయ్యకు జిల్లా కలెక్టర్ వివరించి నిధులు మంజూరు చేయాలని ఫోన్లో కోరారు.తదనంతరం గ్రామం నుండి తిరిగి వెళుతూ వంతెన మధ్యలో ఒకటిన్నర అడుగు అంతరాన్నీ పరిశీలించి తగిన మరమ్మతులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గ్రామ సర్పంచ్ దుర్గా శ్రీనివాస్ , దేవాదాయ శాఖ ఏసి సాంబశివరావు, డిఎంహెచ్వో డాక్టర్ ఎ వెంకట్రావు, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఈఈ లు సుధాకర్ గౌడ్, లోకేశ్వరరావు, విద్యుత్ శాఖ ఈఈ గోవిందరావు, డి ఈ లు సురేష్ బాబు, సుందర్రావు, ఉప విద్య అధికారి పద్మారాణి, ఏపీఆర్జెసీ కళాశాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకుమారి, బ్రాహ్మణేశ్వరి, ఏపీ ఆర్ ఐ ఎస్ సొసైటీ డిప్యూటీ కార్యదర్శి సురేష్ బాబు, వైద్యశాల డాక్టర్ విజయ్ కుమార్. పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్, స్థానిక నాయకులు కుదరవల్లి ప్రవీణ్, మురళి, తదితర అధికారులు అనధికారులు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాంకు ఘన నివాళులు

డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

ప్రజాభూమి ,జగ్గయ్యపేట
న్యూస్డెక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి నివాసంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడు తూ — శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా మాత్రమే కాకుండా అసాధారణ వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడిగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, నేతలు తాటి రామారావు, కోట పురుషోత్తం, మార్కపూడి శ్రీకాంత్ తదిత రులు పాల్గొన్నారు



## గాంధీ శిల్ప బజార్‌కు విశేష స్పందన..

- దేశవ్యాప్త హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై
-ప్రదర్శన, అమ్మకాలు మరో నాలుగు రోజులే
- ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలి
-లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
దేశ సాంస్కృతిక వైభవానికి చిహ్నాలైన చేనేత, హస్తకళా ఉత్పత్తుల విశిష్ట సంపదను భావితరాలకు అందించాలనే ప్రయత్నంలో భాగంగా నగరంలో ఈ నెల 10న ప్రారంభించిన గాంధీ శిల్ప బజార్‌కు విశేష స్పందన లభిస్తోందని.. దేశవ్యాప్త హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై అందుబాటులో ఉన్న శిల్ప బజార్ ఈ నెల 19వ తేదీ వరకు మరో నాలుగు రోజులే అందుబాటులో ఉంటుందని, ఔత్సాహికులు సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ బుధవారం తెలిపారు. విజయవాడ పటమట ఎన్‌టీఆర్ సర్కిల్ సమీపంలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో అఖిల భారత హస్తకళా వస్తువులు, కళాత్మక వస్త్ర ప్రదర్శన, అమ్మకం వేదిక గాంధీ శిల్ప బజార్‌లో దేశ వ్యాప్తంగా హస్తకళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకువచ్చి ప్రదర్శించడంతో పాటు అమ్మకాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కమిషనర్ సహకారంతో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్‌లో మంగళగిరి, పోచంపల్లి, వెంకటగిరి, గద్వాల్, సిద్దిపేట్, నారాయణపేట్, చీరాల, కలంకారి, బాటిక్ ప్రింటింగ్, బెంగాలి కాటన్, కాశ్మీరి సిల్క్, కోసా సిల్క్, మధురై, లక్నో చికన్ వర్క్, నారాయణవరం, గాగ్రా చోళి, కాటన్ ప్రింటెడ్, సంబల్పూర్, కోసా (టస్సర్), అప్లిక్ వర్క్, ప్యాచ్ వర్క్, ఖాదీ మెటీరియల్, బెడ్ షీట్స్ వంటివి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు గాంధీ శిల్ప బజార్ అందుబాటులో ఉంటుందని, రూ. కోటి విలువైన అమ్మకాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ. 40 లక్షల విలువైన వస్తువులను ఔత్సాహికులు కొనుగోలు చేసినట్లు లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ వెల్లడించారు

# గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో రోజూ లక్కీడ్రా

- కొనుగోలుదారులకు ఆకర్షణీయ బహుమతుల బొనాంజా
- చివరిరోజు బంపర్ డ్రాలో విజేతకు స్కూటీ బహుమతి
- సూపర్ జీఎస్‌టీ సూపర్ సేవింగ్స్ ఉత్సవాలను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఈ నెల 13న నగరంలోని పున్నమిఘాట్‌లో ప్రారంభమైన గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో ప్రతి రోజూ లక్కీడ్రా నిర్వహిస్తున్నామని.. కొనుగోలుదారులు ఆకర్షణీ యమైన బహుమతులు సొంతం చేసుకుంటున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు.సూపర్ జీఎస్‌టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి మార్గనిర్దేశనంతో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపింగ్ ఫెస్టివల్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్థానిక హస్తకళాకారుల ఉత్పత్తులు వంటి స్టాళ్లు ఉన్నాయని.. ప్రజలు ఈ ఫెస్ట్‌ను సందర్శించి వినోదంతో పాటు ప్రత్యేక ఆఫర్లు, జీఎస్‌టీ సేవింగ్స్‌తో షాపింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ప్రతి కొనుగోలుపై కూపన్లు అందించి ప్రతిరోజూ లక్కీడ్రా తీసి విజేతలను ఎంపికచేసి ఆకర్షణీయ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.ఫెస్టివల్ చివరిరోజు బంపర్‌డ్రా నిర్వహించి విజేతకు స్కూటీ బహుకరించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు తగ్గిన జీఎస్‌టీ రేట్లతో, ప్రత్యేక రాయితీలతో వ్యాపార, వాణిజ్య సంస్థలు అందిస్తున్నాయని.. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు లక్కీడ్రా వంటి మనోరంజక కార్యక్రమాల ద్వారా సందర్శకులు, కొనుగోలుదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని.. ఫెస్ట్‌ను విజయవంతంగా ముందుకుతీసుకెళ్తున్న స్టాళ్ల యజమానులకు, సందర్శకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జేసీ ఇలక్కియ పేర్కొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరి 4

గురువారం 16 ,అక్టోబర్ 2025


# రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్ ప్రక్రియలలో ఏలూరు జిల్లాకు మంచిపేరును తీసుకురావాలి

## కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి ఆధారిటీ ఆక్ట్‌ను అనుసరించి జిల్లాలోని ఆక్వా చెరువులు అప్పడా రిజిస్ట్రేషన్లు ప‌క్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆక్వాసాగులో ఉన్న పది మండలాల్లో గ్రామాలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. కనీసం 50 శాతం పూర్తి చేయలేక పోయారని జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. టార్గెట్ పూర్తి చెయ్యని అధికారులను, అసిస్టెంట్లను సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. ఇబ్బందులను ఏదుర్కొకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో మకాంవేసి టార్గెట్ వేగవంతం చేసి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలో ఆక్వా ఉన్న మండలాలు కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, ఏలూరు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మొత్తం పదిమండలాల్లో 1లక్షా49 వేల, 828 ఏకరాలు ఉండగా ఇప్పటివరకు 52,613 ఏకరాలు అప్పడా రిజిస్ట్రేషన్లు ప‌క్రియ పూర్తి అయిందని, ఇంకనూ 97వేలు215 ఏకరాలు రిజిస్ట్రేషన్లు చెయ్యవలసి ఉన్నదని తెలిపారు. యల్ పియం అప్డేషన్ వెంటనే చేసి రేపటి సాయంత్రానికి కనీసం 8 వేల ఏకరాలు రిజిస్ట్రేషన్‌లోకి తీసుకువచ్చి ప్రగతి చూపించాలని ఆదేశించారు. ఆక్వా జొనేషన్ ప్రపోజల్ డేటా వెంటనే ఆన్లైన్ చెయ్యడం ద్వారా జోన్ లోకి వచ్చే 22,905 ఏకరాలు వెంటనే ప్రాసెస్ చెయ్యాలని సూచించారు. కొల్లేరు భూములు వైల్డ్ లైఫ్ పరిధిలో ఉంటుంది కాబట్టి ఆ భూములు లైసెన్స్ ఇవ్వరాదని తెలిపారు. రైతులు అందుబాటులో లేని యెడల లీస్ హోల్డర్ లైసెన్సులు ఇవ్వాల్సిందిగా, రైతులు ఆధారు లేదావెబ్‌ల్యాండు లింకు అవ్వని యెడల సివోసి సర్టిఫికెటు ఆఫ్ కల్టివేషన్ ద్వారా లైసె న్సులు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు విజయ వాడ మత్స్యశాఖ కమీషరు కార్యాలయం జాయింటు డైరెక్టరు షేక్. లాల్ మొహమ్మద్, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, సహాయ సంచాలకులు బి.రాజ్ కుమార్, కె.రవికుమార్, మండల మత్స్యశాఖ అధికారులు, గ్రామాల మత్స్యశాఖ సహాయకులు, జిల్లా మత్స్యశాఖ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికే ప్రాధాన్యత

### పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని అలివేరు గుబ్బల మంగమ్మ జలాశయం నుండి బుధవారం సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఆశయం అన్నారు. కష్టపడి పంటలు పండించే రైతుకు సమయానికి సాగునీరు, సహకారం అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. గుబ్బల మంగమ్మ జలాశయంద్వారా సాగు నీరు విడుదల కావడంతో ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జనసేన సీనియర్ నాయకులు జి.ఎస్.ఎన్. నాయుడు, కోన కుమార్ నాయుడు, తీగల గోపాలకృష్ణ, మనోహర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనుంది : ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమిప్రతినిధి – ఏలూరు

విశాఖలో గూగుల్ సెంటర్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్, అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అంతేకాకుండా గూగుల్ రాకతో విశాఖపట్నం ఖ్యాతి విశ్వవ్యాప్తం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కృషివలనే ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే బడేటి చంటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్ర ప్రదేశ్‌కు శుభపరిణామమని, ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్‌ను చంద్రబాబు ఏ విధంగా అభివృద్ధి చేశారో, విశాఖకు గూగుల్‌ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చనున్నారని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వం రాష్ట్రానికి ఉండడం వలనే గూగుల్, టిసిఎస్, అక్సెంచర్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఈ 16 నెలల్లోనే 11.20లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటూ, 9.5లక్షల ఉద్యోగ అవకాశాలు లభించాయని చెప్పారు. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా గూగుల్ వంటి సంస్థలను రాష్ట్రానికి తీసుకువస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప దార్శనీకుడని ఆయన కొనియాడారు. 55వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో సౌత్ అసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు కావడం రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరితరం కాదని ఆయన స్పష్టం చేశారు.

## కేంద్రీయ విద్యాలయంలో అంతర్వేది జస్విక నారాయన్‌కు ఛాంపియన్షిప్



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

గోపన్న పాలెం కేంద్రీయ విద్యాలయంలో 5వ తరగతి చదువుతున్న అంతర్వేది జస్విక నారాయన్ ఆటల పోటీల్లో ఛాంపియన్షిప్ కైవసం చేసుకుంది. కబడ్డీ, రన్నింగ్ హ్యాండ్ బాల్ విభాగాల్లో జరిగిన పోటీల్లో అత్యుత్తమంగా రాణించి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకుంది. జస్విక నారాయన్ దెందులూరు మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ కుమార్తె. ఈ సందర్భంగా విజేతను పలువురు అధికార్లు కేంద్రీయ సిబ్బంది అభినందించారు.

## సి ఆర్ రెడ్డి కాలేజీ విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాలపై ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు సి ఆర్ రెడ్డి కాలేజీ విద్యార్థిని విద్యార్థినులకు యాంటీ ర్యాగింగ్ %ఇ% సైబర్ నేరాలపై మరియు పోస్కో యాక్ట్, సైబర్ ఫ్రాడ్, క్రైమ్ అగ్నిస్ట్ విమెన్ కేసులను గురించి శక్తి యాప్ను గురించినా అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల మనోవేదన, ఆత్మహత్యల వరకు దారితీసే ప్రమాదం ఉందని,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చేలా చదువుపై దృష్టిపెట్టాలన్నారు.సైబర్ నేరాలపై చైతన్యం కల్పిస్తూ, ఆయన వివరించిన ముఖ్య అంశాలు:ఫేక్ జాబ్ ఆఫర్లు,లోన్ యాప్‌లు,డిస్కౌంట్ స్కామ్‌లు, ఏటీఎం కార్డ్ క్లోనింగ్, ఫేస్‌బుక్ వేధింపులు, ఫోన్ నంబర్ల దుర్వినియోగం,పోక్సో యాక్ట్ & గుడ్ టచ్ – బ్యాడ్ టచ్‌పై అవగాహన వ్యక్తిగత సమాచారం/ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దని,ఇంటర్నెట్‌ను సమాచార సాధనంగా మాత్రమే వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ నాగమణి శక్తి టీం సభ్యులు సి ఆర్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకుల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఏలూరు శాంతినగర్ లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ సందేశం ఇస్తూ.. కలలు కనండి, ఆ కలలు సాకారం అయ్యేవరకూ పట్టువదలకుండా ప్రయత్నించండి అంటూ యువతలో స్ఫూర్తి నింపిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని, తమిళనాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి కృషితో పట్టుదలతో అత్యున్నత శిఖరాలకు ఎదిగిన అబ్దుల్ కలాం ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో రాష్ట్రంలో విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా యువనేత నారా లోకేష్ నాయకత్వంలో సంస్కరణలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ, అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీ నేతలు పాల్గొని కలాం చిత్రపటానికి నివాళి అర్పించారు.

## పెట్రోలియం, సహజవాయువు స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ఎంపీ మహేష్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశం బుధవారం ఢిల్లీలో పార్లమెంట్ హౌస్ లోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి స్థాయీ సంఘం సభ్యుడిగా ఉన్న ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్ హాజరయ్యారు. సమావేశంలో కమిటీ చైర్మన్ తత్కరే సునీల్ దత్తాత్రే, పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ అధికారులు, పెట్రోలియం రంగంలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్ల (పి ఎస్ యు) ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు.

## అమరావతి రాజధాని సిఆర్డిఏ అసిస్టెంట్ కమిషనర్‌గా సొంగా రవీంద్ర ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

రాజధాని అమరావతి అభివృద్ధి సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ సిఆర్డిఏ అసిస్టెంట్ డైరెక్టర్ గా దెందులూరు మండలం గంగన్న గూడెం గ్రామానికి చెందిన సొంగా రవీంద్ర ప్రసాద్ అమరావతి సి ఆర్ డి ఏ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.తొలుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం సిఆర్డిఏ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు దెందులూరు మండలం గంగన్నగూడెం, అక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పలువురు రవీంద్ర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు,

## ఏలూరులో ఘనంగా ఇంటర్నేషనల్ వైట్ కేన్ డే వేడుకలు




ప్రజాభూమిప్రతినిధి – ఏలూరు

ఏలూరులో వైట్ కేన్ దినోత్సవం వేడుకలను బుధవారం జన్మభూమి పార్క్ వద్ద ఉన్న యాదవ సంఘం సమావేశ మందిరంలో విజువల్లి ఛాలెంజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, ఏపీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.హరనాధ్, ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నెరుసు రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజువల్లి ఛాలెంజెడ్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు వీరభద్రరావు మాట్లాడుతూ గతంలో రెడ్డి అప్పలనాయుడు సర్పంచ్ గా ఉన్న సమయంలో మాకు చాలా సందర్భాల్లోనూ సహాయ సహకారాలు అందించారు. వారికి మా డిపార్ట్మెంట్ అందరి తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మా కోసం రెడ్డి అప్పలనాయుడు సర్పంచ్ గా ఉన్నప్పుడు 1150 గజాల స్థలాన్ని మా అంధుల పాఠశాల కోసం ప్రత్యేకంగా కేటాయించారు. ఈ విషయంలో రెడ్డి అప్పలనాయుడు కి మేము ఎంతగానో రుణపడి ఉన్నామన్నారు. దృష్టి లోపం ఉన్న ఎంతోమంది పిల్లలు అక్కడే చదువుకుని ప్రయోజకులు అయ్యారు. ఎంతోమంది దేశ విదేశాల్లోనూ ఉద్యోగాలు చేస్తున్నారు. రెడ్డి అప్పలనాయుడు రూపంలో మాకు ఆరోజున అన్ని సౌకర్యాలు సమకూరాయని వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈరోజున దృష్టి లోపం ఉన్నవారు పడుతున్న బాధలను ఆర్టీసి జోనల్ రెడ్డి అప్పల నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. పవన్ కళ్యాణ్ దగ్గరకు తమ సమస్యల్ని తీసుకెళ్ళాలని వారు కోరారు.అంతేకాకుండా ఆర్టీసీ లోను అంధులకు రాయితీ కల్పించాలని రెడ్డి అప్పల నాయుడుని వారు కోరారు. ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ చూపు కోల్పోయిన నా సోదర సోదరీమణులకు, వారికి కావలసిన వసతి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత సాటి మానవులుగా మనఅందరి పైన, రాష్ట్ర ప్రభుత్వం పైన ఎంతైనా ఉందన్నారు. వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లోను తగిన సౌకర్యం కల్పిస్తామన్నారు.ఈరోజున మనం జరుపుకుంటున్నది వైట్ కెన్ డే. ఇది ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న జరుపుకుంటాం. 1964లో అమెరికా అధ్య క్షుడు లిండన్ బి జాన్సన్ ఈరోజును అధికారికంగా ప్రకటించారు. అప్పటి నుంచి ప్రపంచమంతా ఈ దినాన్ని పాటిస్తుందన్నారు. వైట్ కాన్ అంటే కేవలం ఒక కర్ర కాదు, ఇది దృష్టి లోపం ఉన్నవారికి కళ్లు లాంటి స్నేహితుడు అని అన్నారు. ఈ కర్ర వాళ్లకు దారి చూపుతుంది. చూపు కోల్పోయిన వారికి ధైర్యం ఇస్తుంది. స్వతంత్రంగా నడవడానికి సహాయపడుతుంది. ఇది వారికి ఆత్మవిశ్వాసం, గౌరవం, స్వేచ్ఛ ఇస్తుంది. మన సమాజానికి వైట్ కేన్ ఒక సందేశాన్ని ఇస్తుందన్నారు. దృష్టిలోపం ఉన్న వారిని మనం గౌరవించాలి. వారికి సహాయం చేయాలి కానీ కనికరంతో కాదు గౌరవంతో. రోడ్లు, పాఠశాలలు, ఆఫీసులు అన్ని అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా చూడాలన్నారు. ఈ రోజున మనం అందరికీ గుర్తు చేస్తున్నాం. దృష్టిలోపం ఉన్నవారు కూడా మనలాగే స్వతంత్రంగా జీవించగలరు. చూపులేని వారు కలలు కంటారు సాధిస్తారు కూడా. విద్యార్థులు యువత ఈ రోజు గురించి అవగాహన కలిగి ఉండాలి. స్కూల్స్, కాలేజీల్లో ప్రసంగాలు, ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు చేయాలి. చివరిగా చెప్పేది ఒకటి వైట్ కేన్ డే అనేది కేవలం కర్ర కాదు. అది చూపు కోల్పోయిన వారికి ఆశ, ధైర్యం, స్వాతంత్రం సమాన హక్కుల ప్రతీక అని అన్నారు. విజువల్లి ఛాలెంజ్ డిపార్ట్మెంట్ వారు, పాల్గొన్నారు.

## 17న దెందులూరు మండలం సర్వసభ్య సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

దెందులూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 17న దెందులూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ బొమ్మన బోయిన సుమలత అధ్యక్షతన జరుగుతుందని దెందులూరు ఎంపీడీవో ఎం భీమరాజు తెలిపారు. ఎంపీటీసీలు అధికారులకు సమాచారం అందించామని అన్ని శాఖల మండల అధికారులు పూర్తి సమాచారంతో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## ఆశ్రం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన సదస్సు

### అవగాహన, అప్రమత్తతే ఆయుధం డా.పి.జె. అమృతం, జిల్లా వైద్య అధికారిణి వెల్లడి




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఆశ్రం క్యాన్సర్ కేర్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారిణి డా. పి.జె. అమృతం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, రొమ్ము క్యాన్సర్ ప్రస్తుత రోజుల్లో ఎక్కువగా ప్రభలుతోందని, అవగాహన లేక పోవడం వలన చాలా మంది స్త్రీలు ఇబ్బందులు పడి, ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేసారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు అవగాహనా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం కల్పిస్తున్నామని, అవగాహనే ఆయుధమని తెలియజేసారు. ఆశ్రం హాస్పిటల్స్, సి.ఇ.ఒ.డా. కె. హనుమంతరావు మాట్లాడుతూ, ఆశ్రం క్యాన్సర్ కేర్ ద్వారా ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఆశ్రం క్యాన్సర్ కేర్ తరపున ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ను గుర్తించేందుకు స్క్రీనింగ్ శిబిరాలను, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే శిబిరాలలో పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి క్యాన్సర్ చికిత్సలను ఉచితముగా, ప్రత్యేక రాయితీల తోనూ చేస్తున్నామని తెలియజేసారు. ఆశ్రం క్యాన్సర్ కేర్ ద్వారా రొమ్ము క్యాన్సర్ చికిత్స పొందిన జి. లలిత మాట్లాడుతూ ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం వలన క్యాన్సర్ పై పోరాడి విజయం సాధించామని తెలియజేసారు.బి. వెంకట లక్ష్మి మాట్లాడుతూ రొమ్ములో ఇబ్బందిని ముందుగా గుర్తించనప్పుటికి, అవగాహన లేక, భయం వలన సరైన సమయంలో చికిత్స తీసుకోలేకపోయానని, కాని కుటుంబ సభ్యుల సహకారంతో, ఆశ్రం కాన్సర్ కేర్ చికిత్స తరువాత కొలుకున్నానని, నాలా ఎవరూ ఇబ్బంది పడకుండా, ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆంకాలజిస్టు డా.సింధు, డా. సారధి, సర్జికల్ ఆంకాలజిస్ట్ డ. శైలజ, డా. చంద్రశేఖర్, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా.కణ్మణి, డా. మౌనిక, డా. ధాత్రి, ఆశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.చేబ్రోలు శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. వేణుగోపాల్ రాజు, మెడికల్ సూపరింటిండెంట్ డా. శాంతయ్య, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డా.పి. హరీష్ గౌతమ్, గ్రూప్ సి.ఒ.ఒ. రాజరాజన్, ఇతర వైద్యులు సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి సురేష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

హైకోర్టు న్యాయమూర్తి కే సురేష్ రెడ్డి అడ్మినిస్ట్రేషన్ జడ్జి ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా, గౌరవ జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి హైకోర్టు న్యాయమూర్తులు బుధవారం ఏలూరు పర్యటన నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ న్యాయమూర్తులుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చములను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శ్రీదేవి, మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.రామకృష్ణంరాజు, రెండవ అదనపు జిల్లా జడ్జి ఇందిరా ప్రియదర్శిని, ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ, ఏడవ అదనపు జిల్లా జడ్జి వై శ్రీనివాసరావు, ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఐ. శ్రీనివాసమూర్తి, ఫోక్సో స్పెషల్ జడ్జ్ కుమారి కె వాణిశ్రీ, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్పర్సన్ మేరీ గ్రేస్ కుమారి , జిల్లాలోని ఇతర న్యాయమూర్తులు జిల్లా అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఏలూరు త్రి టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన కిక్ బాక్సర్ నిహారిక

## పలువురు ప్రముఖులు అభినందనలు





**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణానికి చెందిన రత్నం కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థిని కారుమూరి నిహారిక జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఈమేరకు రాజమండ్రి ఎస్ కే వి టి హై స్కూల్లో ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అండర్ 14 17 విభాగంలో 69వ ఎస్ఏఏపి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో సుమారు 2000 వేల మంది విద్యార్థులు పాల్గొనగా రామచంద్రపురం పట్టణానికి చెందిన రత్నం కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థిని కారుమూరి నిహారిక ఫైనల్ ఫైట్ లో విశాఖపటణానికు చెందిన సాయి అకాడమీ అమ్మాయితో తలబడి ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. దీంతో ఈనెల 28న అరుణాచల ప్రదేశ్ లో జరగబోయే జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి నిహారిక మాత్రమే స్వర్ణ పథకాన్ని సాధించడం గర్వకారణం అని ఈ పోటీలను నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ బాక్సింగ్ అడ్మిన్ సెక్రటరీ వి.భువనేశ్వరి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏవిడి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిహారికాను ఎంతగానో ప్రోత్సహిస్తున్న మాస్టర్ బికే రత్నం కోచ్ ఆంజనీ కుమార్ ఎస్ వెంకటేష్ రామచంద్రపురం పట్టణంలో ప్రముఖులతో పాటు నియోజక వర్గంలో పలువురు ఈసందర్భంగా అభినందించారు.

## ఆదిత్య యూనివర్సిటీలో రక్తదాన శిబిరం




**ప్రజాభూమి ప్రతినిధి–గండేపల్లి**

గండేపల్లి మండలం, సూరంపాలెం లో ఆదిత్య యూనివర్సిటీ యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ వారిచే రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ రక్త దాన శిబిరం రోటరీ బ్లడ్ బ్యాంక్, పెద్దాపురం వారు బ్లడ్ యూనిట్లను స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో వైస్ చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం అని రక్తదానం అంటే ప్రాణదానంతో సమానం అని రక్త దానం పట్ల ప్రజల్లో యువతలో ఉన్న అపోహలు తొలగిన నాడు మరింత ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయడానికి ముందుకు వస్తారు అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్ (ఇంజినీరింగ్ సైన్సెస్) డా. ఎ. రమేష్, ప్రో వైస్ చాన్సలర్ (అకాడెమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. కిషోర్ రోటరీ బ్లడ్ బ్యాంక్ పెద్దాపురం సిబ్బంది పాల్గొన్నారు 135 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి యూత్ రెడ్ క్రాస్ యూనిట్ కోఆర్డినేటర్,పి. శివ కుమార్ నేతృత్వం వహించారు.

## అబ్దుల్ కలాం దార్శనికుడు, స్ఫూర్తి ప్రదాత

### మంత్రి సుభాష్ తండ్రి సత్యం



**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**

భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న, క్షిపణి పితామహుడు ఎపిజె అబ్దుల్ కలాం గొప్ప దార్శనికుడు, మార్గ దర్శిని అని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాలయంలో అబ్దుల్ కలాం 94వ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు, అసామాన్యుడు కాగలడని కలాం నిరూపించారన్నారు. అలాగే రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు పోగలడని, ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడని భారత మాజీ రాష్ట్రపతి కలాం నిరూపించారన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని కలాం ఇచ్చిన సందేశం ప్రపంచ వ్యాప్తంగా యువతకు తారక మంత్రంలా పని చేసిందన్నారు. రక్షణ, అంతరిక్ష, వైద్య, మానవ రంగాల కోసం కృషి చేసిన శాస్త్రవేత్త అన్నారు. అగ్ని, పృధ్వీ క్షిపణుల రూప శిల్పి కలాం అన్నారు. కలాం సూక్తి వలన పర్యావరణం,చెట్ల పెంపకం పట్ల ఆయనకున్న అవగాహనను తెలియ జేస్తుందని చెప్పారు. ఆయన నిత్య విద్యార్థి అని అందుకే అబ్దుల్ కలాం జన్మదినమైన అక్టోబర్ 15 ను అంతర్జాతీయ విద్యార్థి దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని చెప్పారు. ఆయన నిరాడంబరత, మానవీయత ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె పిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, కూటమి పార్టీ నాయకులు కడియాల రాఘవన్, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, వీరబాబు, కోట తాతబ్బాయి, ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ, ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో మహిళల ఆరోగ్యంపై... అవగాహన సదస్సు




**ప్రజాభూమి ప్రతినిధి–గండేపల్లి**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం, లోని ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం (అండాశయ వ్యాధులు మరియు క్యాన్సర్ వ్యాధిపై) నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో–చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి కి చెందినహెలియోస్ హాస్పిటల్ డా. లలిత కంభంపాటి మరియు ముంబై కు చెందిన, ఎం.ఎస్.డి. ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, సీనియర్ థెరపీ మేనేజర్ అష్రఫ్ మహమ్మద్ చావడా ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.డా. లలిత కంభంపాటి మహిళల్లో అండాశయ వ్యాధి నియంత్రణ, హార్మోన్ల సమతుల్యత, మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యత గురించి వివరించారు.శ్రీ అష్రఫ్ మహమ్మద్ చావడా గర్భాశయ క్యాన్సర్ టీకా యొక్క ప్రాముఖ్యత మరియు అది సర్వైకల్ మరియు ఇతర పెల్విక్ క్యాన్సర్లను నివారించడంలో చేసే పాత్ర గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 312 మంది విద్యార్థినులు మరియు మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు, అనంతరం అతిధులను ఆదిత్య యూనివర్సిటీ తరపున ఫార్మసీ కళా శాల డీన్. డా. డి. సతీష్ కుమార్ దుశ్శాలువా జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.

## గూగుల్‌తో.... గేమ్ చేంజర్ కాబోతున్న విశాఖ..

- విశ్వనగరంగా ఎదిగేందుకు మరో అడుగు ముందుకు
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.**

గూగుల్ సెంటర్ ఏర్పాటుతో విశాఖపట్నం విశ్వనగరంగా ఎదిగేందుకు మరో అడుగు ముందుకు పడిందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ల కృషి వల్లే ఇది సాధ్యమైందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ఈ కొత్త సాంకేతికత ఉపయోగపడుతుందన్న ఆశా భావాన్ని సుభాష్ వ్యక్తం చేశారు. గూగుల్ సంస్థ విశాఖలో హైపర్ స్కిల్ డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖపట్నం గేమ్ చేంజర్ గా మారబోతోందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు అంటే ఐటీ.. ఐటీ అనేలా విశాఖనగరం రూపుదిద్దుకోబోతోందని ఆయన తెలియజేశారు. ఏఐ టెక్నాలజీని సైతం విశాఖకు నిలయంగా మలిచే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బలమైన పునాదులు వేస్తున్నారని మంత్రి సుభాష్ కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల పాలనలో ఏకంగా దాదాపు 11లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, ఒక్కగూగుల్ సంస్థే లక్ష 33 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెడుతోందంటే అది బాబు గ్యారెంటీకి దిక్సూచిగా నిలుస్తుందని వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి పథంలో సాగుతున్న విశాఖ రూపురేఖలు ఈ డేటా సెంటర్ తో పూర్తిగా మారిపోతాయన్న ఆకాంక్షను సుభాష్ వ్యక్తం చేశారు.అటు ఉత్తరాంధ్ర వారికే కాకుండా కోస్తా జిల్లాలోని ఐటి నిపుణులకు ఈ సెంటర్ ద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. భారత డిజిటల్ ఎకానమీని సమూలంగా మార్చేందుకు ఈ కేంద్రం ప్రేరకం అవుతుందని మంత్రి తెలియజేశారు. సీఎం చంద్రబాబు చొరవ, లోకేష్ శ్రద్ధాసక్తులకు మంత్రి సుభాష్ అభినందనలు తెలియ జేశారు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకి హాసన్ బాద సర్పంచ్ సతీష్ రావు శుభాకాంక్షలు

### –రాజమండ్రిలో సోమును కలిసి సత్కారం.



**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,ఏ.పీ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు పుట్టినరోజు పురస్కరించుకొని ఆయనకి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. ఈమేరకు బుధవారం రాజమండ్రిలో బిజెపి పార్టీ ఆఫీసులో ఎమ్మెల్సీ సోము వీర్రాజుని స్వయంగా నాగిరెడ్డి సతీష్ రావు కలిసి దుశాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆత్మనిర్భర్ భారత్ సం కల్ప అభి యాన్, జీఎస్టీ 2.0 సంస్కరణలు,పార్టీ కార్యకలాపాల గురించి ఆత్మనిర్భర్ భారత్ మం డల కన్వీ నర్ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావుతో ముచ్చటించినట్లు సతీష్ రావు ఈసందర్భంగా పేర్కొన్నారు.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి

**ప్రజా భూమి ప్రతినిధి– అమలాపురం**

ఢిల్లీ పార్లమెంట్ లోని ఏ బ్లాక్ లో జరిగిన 2025-26 సంవత్సరానికి సంబంధించి కార్మిక, వస్త్రాలు మరియు నైపుణ్య అభివృద్ధి పై జరిగిన సమావేశంలో అమలాపురం పార్ల మెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై కమిటీ చర్చించడంతో పాటుగా పలు సూచనలు చేయడం జరిగిందని ఎంపీ హరీష్ తెలిపారు.

## పంట కాలువలోకి దూసుకు వెళ్లిన వ్యాన్ తృటిలో తప్పిన ప్రమాదం



**ప్రజా భూమి ప్రతినిధి–యు.కొత్తపల్లి**

వ్యాను అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకెళ్లింది వ్యాన్ లో ఉన్న వారికి ప్రమాదం తృటిలో తప్పింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లం గ్రామానికి చెందిన కొంతమంది బుధవారం శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా యు కొత్తపల్లి మండలం ఎండపల్లి,నాగులపల్లి గ్రామాల సమీపం వద్ద ఉన్న గొల్ల మారమ్మ గుడి సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బులోరా వ్యాన్ పంట కాలువలోకి దూసుకెళ్లినట్లు తెలిపారు వ్యాన్ లో ఉన్న 30 మంది సురక్షితంగా బయట పడినట్లు తెలిపారు.

## రైతులకు ఈ పంట నమోదు ప్రక్రియ తప్పనిసరి

### జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్



**ప్రజా భూమి ప్రతినిధి–గండేపల్లి.**

గండేపల్లి మండలం గండేపల్లి మండలం వ్యవసాయ అధికారిని వారి కార్యాలయంలో గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గండేపల్లి మండలం లో ఉన్న అన్ని గ్రామాల అధికారులకు ప్రతీ ల్యాండ్ పార్సిల్ ను ఈ పంట నమోదు లోకి తీసుకురావాలని,ఇప్పటి వరకూ ప్రధాన పంటలైన వరి, పామాయిల్ పూర్తి పంట నమోదు అయినప్పటికీ మిగిలిన పంటలు పూర్తిగా పంట నమోదు చెయ్యాలని సూచించారు ఇప్పటి వరకు 80 శాతం లో ఉన్న మండలం 100 శాతంగా గ్రామ కంఠం, వ్యవసాయేతర భూములు కూడా ఈ పంటలోకి తీసుకురావాలని దానికి ఈ నెల 25 తారీకు చివరి తేదీ కావున అంతకు ముందునే పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ జి .శ్రీనివాస్ గారు, ఎంఏవో జే. లక్ష్మీ గారు, ఏఈఓ పి. చంద్ర మౌళి గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పాల్గొనడం జరిగింది

## నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

దేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ లెవల్ -1 పరీక్షల్లో రావులపాలెం శ్రీ చైతన్య విద్యార్థులు 55 మంది లెవెల్ - 2కి ఎంపిక




**ప్రజాభూమిప్రతినిధి–కొత్తపేట**

రావులపాలెం – దేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ లెవల్ -1 పరీక్షల్లో రావులపాలెం శ్రీ చైతన్య విద్యార్థులు విజయ భేరి మ్రోగించారు. ఈ పరీక్షల్లో ఎంఎటి– 28, పిఎటి– 8, సిహెచ్ఎటి– 19 మొత్తం 55 మంది విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ లెవెల్ – 2 కు ఎంపికైనారు. ఇంతటి ప్రతిభ కనబరచడం అభినందనీయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ తెలిపారు. చిన్న తనం నుండే పోటీతత్వం పెంపొందే సామర్థ్యాన్ని పిల్లలకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఏజీయమ్ యమ్.వి సురేష్ , ఆర్ ఐ యన్ వి.యల్. నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యయులు జగదీష్ , సి ఇంఛార్జ్ వై.ఎస్.యన్ మూర్తి, అకాడమిక్ డీన్ జి. నాగేంద్ర కుమార్, టెన్త్ ఇంఛార్జ్ యన్. భాను, ప్రైమరీ ఇంచార్జీ కుమారి, ఒలింపియాడ్ ఇంఛార్జి వై.వి.రమణ పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## విద్యా బాల మందిర్ లో ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు

**ప్రజాభూమిప్రతినిధి–కొత్తపేట**



కొత్తపేట – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం కొత్తపేట విద్యాబాల మందిర్ హై స్కూల్లో భారత మాజీ 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 94వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ రామోజీ అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం అని ప్రముఖంగా పిలవబడే డాక్టర్ అవుల్ ఫకీర్ జైనులబ్దిన్ అబ్దుల్ కలాం అక్టోబర్ 15 1931న తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించారని, ఆయన భారత దేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త, 11వ భారత రాష్ట్రపతిగా ఎన్నో సేవలందించి జూలై 27, 2017 న మరణించారని తెలిపారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలవబడే అబ్దుల్ కలాం విద్యార్థులకు స్ఫూర్తిదాయకునిగా నిలిచారని, ఆయన విద్యారంగంలో ప్రశంసనీయమైన కృషి చేశారని కావున ఆ మహనీయుని గౌరవార్థం ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీ ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూక పెయి శివరత్నం, సుధాకర్, హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తపేట నియోజకవర్గ బీజేపీ నేతలు

**ప్రజాభూమిప్రతినిధి–కొత్తపేట**



రావులపాలెం – భారతీయ జనతా పార్టీ కోసం నిరంతరం శ్రమించే కమలనాధుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ప్రస్తుత ఎమ్మెల్సీ సోము వీర్రాజును కొత్తపేట నియోజకవర్గం బీజేపీ నేతలు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం రాజమహేంద్రవరం లోని ఆఫీస్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గంకు చెందిన బీజేపీ మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి, కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంట్రోతు వీరగోవిందరావు, జిల్లా సీనియర్ నాయకులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి గోనెమడతల కనకరాజు, శ్రీకాకోలాపు పవన్, పలువురు నాయకులు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాన్య కుటుంబలో జన్మించిన ఆయన నలభై సంవత్సరాలు పైగా రాజకీయాల్లో సామాన్య కార్యకర్తగా పార్టీ బలోపేతం కోసం అనునిత్యం పాటుపడిన నాయకుడన్నారు. దేశ సేవలో ముందుకు సాగుతున్న వీర్రాజు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**ప్రజాభూమిప్రతినిధి–జగ్గంపేట**



మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం వీధిలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠ శాలలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అం డ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై అబ్ధుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. పేపర్‌బాయ్ నుంచి దేశానికి రాష్ట్రపతికి ఎదిగిన ఆయన జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఆయన జన్మదినాన్ని యుఎన్‌వో అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన దేశ రక్షణ శాఖకు శాస్త్రవేత్తగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యురాలు కే ఝాన్సీ లక్ష్మి, టీచర్స్ వై విజయలక్ష్మి, కే అనిత, ఆర్ సి హెచ్ వెంకటేశ్వర్లు, కే సతీష్ బాబు, కే ఎస్ హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తున్న మందుబాబులు

**ప్రజాభూమిప్రతినిధి–గండేపల్లి.**



మండల కేంద్రమైన గండేపల్లి లో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న బస్ స్టాప్ వద్ద గ్రామానికి చెందిన కొంతమంది మందుబాబులు బహిరంగంగా మద్యపానం సేవిస్తున్నారు. అయితే బస్టా పుల వద్ద ఏర్పాటుచేసిన బెంచీలపై కూర్చుని మందు సేవిస్తుంటే ప్రయాణికులు పలు ఇబ్బం దులు పడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మద్యపానం మాత్రం నీరులా ఏరులా పారు తుందని అరికట్టే నాథుడే లేడని గ్రామానికి చెందిన కొంతమంది వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఊరికి దూరంగా మద్యపానాన్ని అమ్మేవారు ఇప్పుడైతే ప్రతి చోటా విచ్చలవిడిగా మద్యపానం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు మాత్రం చూసి చూడనట్లు పోతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
గురువారం 16, అక్టోబర్ 2025

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

- ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేయాలి : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం : అనంత ఎంపి అంబికా

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ రకాల వ్యాధులతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. ఆరోగ్య సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యం అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఉదయం అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కమిటీ కో- చైర్మన్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కో - చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నెంబర్ కన్వీనర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ కంటెంట్ డా. కే.ఎల్.సుబ్రహ్మణ్యం, సభ్యులు డా.రఘునాథన్, విశాలా ఫెరర్, రవికాంత్ వెంకటరమణ, గంగారాం, నరసింహులు, రత్నమయ్య, డా.విజయశ్రీ, డి ఎం హెచ్ ఓ డా. ఇ. బి.దేవి హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జ్వరాల సీజన్ ఉన్నందున నిత్యం ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలోఆరోగ్య సిబ్బంది కూడా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. తొలుత జిల్లా కలెక్టర్.. గతంలో జరిగిన సమావేశం లో తీసుకున్న నిర్ణయాలపై, ఆయా విభాగాల వైద్య అధికారుల ద్వారా పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం సర్జరీ కేసులకు సంబంధించి నిధుల మంజూరును ప్రస్తావించారు. చాలావరకు రోగుల చెల్లింపుల విషయంలో ఆలస్యమైనట్లు తెలుసుకొని పెండింగ్ లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ప్రక్రియ వేగవంతం అవుతున్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆలస్యం అవడానికి కారణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ వివరాల నమోదులో అలసత్వం వద్దని ఆన్ లైన్ విధానం ద్వారా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్టెండెంట్, అలాగే ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ లు సమన్వయం చేసుకొని ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కేసులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలోని ఎ.సి.లు, అగ్నిమాపక పరికరాలు, తదితర వాటికై గతంలో సుమారు రూ.1.4 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని సంబంధిత శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోడ్ల నిర్మాణాల పనులకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ పథకం గతంలో నిర్వీర్యంగా అయిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పథకం పటిష్టంగా అమలవుతున్నదని తెలిపారు. అందువల్ల పథకం అమల్లో భాగంగా చిన్న చిన్న సమస్యలను అధిగమించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలి అన్నారు. ఈ విభాగంలో ఉన్న ఉద్యోగులను తరచూ మార్చడం వల్ల ఆటంకాలు ఎదురవుతున్నందున అవసరమైతే ఉద్యోగ సిబ్బంది ఏర్పాటు ఏజెన్సీని మార్పునకు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా సమస్యలు ఏవైనా ఉంటే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి నిధుల మంజూరుకు తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కార్పొరేట్కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నందున వైద్యులు కూడా మానవతా దృక్పథముతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రవికాంత్ రమణ తన ట్రస్టు ద్వారా 50 వీల్ చైర్ లను రోగుల సౌకర్యార్థం విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తదితరులు ఆయనను అభినందించారు. ఈ సమావేశంలో డిసి ఎస్ ఆర్ఎంవో డా.హేమలత, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కిరణ్, సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ బెనా డిక్ట, ఎం ఎస్ ఐ డి సి డి ఇ నవీన్ కుమార్ డా.ఆత్మారామ్, డా. సతీష్, వివిధ వైద్య విభాగాలకు చెందిన అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని మహిళలు వినతి

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మెయిన్ రోడ్డు లో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనుల వలన మురికినీరు ఇళ్ల ముందు నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ ప్రాంతం నుంచి డ్రైనేజీ ద్వారా వస్తున్న మురికినీరు ఆంధ్ర బ్యాంక్ వద్ద ఉన్న కల్వర్ట్ వరకు చేరి అక్కడే నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోందన్నారు. ఈ కారణంగా పరిసర ప్రాంతాల్లో వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నుండి సినిమా థియేటర్ వరకు మధ్యలో ఉన్న గృహాలకు చెందిన మహిళలతో పాటు తెలుగు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి పి.రాధమ్మ సమస్య పరిష్కారమయ్యే వరకు డ్రైనేజీ కాలువ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ప్రజల ఆవేదనపై స్పందించిన ఆయన సంబంధిత శాఖాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి త్వరలో పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## వరుస దొంగతనాలతో భయాందోళన

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలో వరుస దొంగతనాలు ప్రజల్లో భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇళ్లతో పాటు దేవాలయాలు, దుకాణాలు, వాహనాలపై దొంగల కన్ను పడుతోంది. బంగారు వెండి ధరలు పెరగడంతో వాటిపైనే ప్రధానంగా దొంగల దృష్టి పడ్డట్టుంది. బుధవారం మర్తాడు గ్రామంలో నేలకోటమ్మ తల్లి దేవాలయంలో తాళాలు పగలగొట్టి హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు. ఇదే తరహా చోరీలు ఇటీవల భూదనంపల్లి లోని బోధనమ్మ దేవాలయంలోనూ ఉండి పగలగొట్టి నగదును దోచుకెళ్లారు. గత నెలలో ముదిగుబ్బ సాయినగర్, నాయి బ్రాహ్మణ కాలనీ ప్రాంతాల్లోనూ ఆరు తులాలు ఎనిమిది తులాలు చొప్పున బంగారము దోచుకెళ్లిన సంఘటనలు జరిగాయి. ఇటీవల ముదిగుబ్బ మెయిన్ రోడ్డులో గల ఒక వస్త్ర దుకాణం, మరొకటి కోడుగుడ్ల దుకాణం లో సుమారు రూ.70 వేలకు పైగా దోచుకెళ్లడం జరిగింది. అదేవిధంగా వాసవి నగర్లో ఒక ద్విచక్ర వాహనం సైతం దొంగతనానికి గురయ్యాయి. ఈ ఘటనలతో పోలీసులకు పెద్ద సవాల్ గా మారింది. రాత్రిపూట గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. వీధుల్లో పంచాయతీ అధికారులు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం ప్రధాన కేంద్రం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల్లో తిరుగుతూ, అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. తొలుత అవుట్ పేషంట్ ఇన్ పేషంట్ విభాగాలను తనిఖీ చేసి నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్యాజువాలిటీ వార్డులో వైద్య సేవలు, రోగులకు పడకల కేటాయింపు, ఇతరత్రా అంశాలపై సం బంధిత వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆర్థో, అత్యవసర వైద్య చికిత్సల విభాగం వార్డులలో రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జ్వరాల సీజన్ కనుక వైద్యులు, ఇతర సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అన్ని పని వేళల్లో విధులు నిర్వర్తిం చాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన ధ్యేయమన్నారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. ప్రధానంగా తాగునీటి వసతి, నిరంతర విద్యుత్ సౌకర్యం వాహనాల పార్కింగ్, రోగులకు మందుల పంపిణీ, అవసరమైన వైద్య పరీక్షలు చికిత్సల విషయంలో ఆయా విభాగాల వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిటెండెంట్ డా.కేఎల్ సుబ్రహ్మణ్యం, డి సి ఎస్ ఆర్ ఎం ఓ డా.హేమలత, డా.ఆత్మా రామ్, డా.సతీష్ , డా.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కష్టపడ్డ వారికి సముచితస్థానం

### - హిందూపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపిక

ప్రజా భూమి,లేపాక్షి



హిందూపురం నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త దీపిక పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండూరు గ్రామంలో మండల వైకాపా కన్వీనర్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో వైకాపా ఆత్మీయ సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ దీపికా మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుంది అన్నారు. పార్టీ పదవుల్లోనే కాక నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామకమిటీలను అందరి సహకారంతో ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికలకు ప్రతి నాయకుడు, కార్యకర్త సంసిద్ధం కావాలన్నారు. 2029 ఎన్నికల్లో జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని నాయకులు, కార్యకర్తలకు దీపిక పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండూరులో వైకాపా ఇన్చార్జ్ దీపికను అడ్డుకున్న వైకాపా నేతలు

ప్రజా భూమి, లేపాక్షి





మండల పరిధిలోని కొండూరు గ్రామంలో కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన హిందూపురం నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ దీపికను వైకాపా నేతలు నారాయణస్వామి, జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి అనుచరులు బుధవారం అడ్డుకున్నారు. తాము కూడా వైకాపా నాయకులు, కార్యకర్తల మేనని తమకు విషయం తెలుపకుండా కార్యక్రమాలు ఎలా చేస్తున్నారని దీపికను నిలదీశారు. సందర్భంగా ఇరువర్గాల మధ్యన ఘర్షణ వాతావరణం నెలకొంది. పరస్పరం దీపిక, నారాయణస్వామి, జెడ్పిటిసిలు తీవ్రస్థాయిలో వాదించుకున్నారు. మీరు ఇన్చార్జి అయిన తర్వాత పార్టీని రెండు ముక్కలు చేశారని దీపికపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము ఎన్నికల ముందు నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు దీపిక పేర్కొన్నారు. తాము పార్టీ ఆవిర్భావం నుండి ప్రతిపక్షంలో ఉండగా అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేశామని నారాయణస్వామి తదితరులు పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి జరిగిన తర్వాతే మీరు పార్టీలోకి వచ్చారని దీపికను నిలదీశారు. మిమ్మల్ని ఏ కార్యక్రమానికి రావద్దని చెప్పలేదని ఎందుకు ఈ విధంగా అనవసర రాద్ధాంతం చేస్తున్నారని దీపిక వారిని ప్రశ్నించారు. కొద్దిసేపటికి నారాయణస్వామి, జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి తదితరులు నిరసన తెలుపుతూ అక్కడనుండి వెళ్ళిపోయారు. దీంతో సమస్య సద్దుమణిగింది.

**అసంతృప్తి వాదులపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా : దీపిక**

కొండూరులో జరిగిన కార్యకర్తల సమావేశానికి వెళుతున్న వైకాపా నాయకులను అడ్డుకొన్న వారిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని నియోజకవర్గ సమన్వయకర్త దీపిక పేర్కొన్నారు. సమస్య ఏదైనా ఉంటే కార్యాలయానికి వచ్చి చర్చించాలన్నారు. బహిరంగ విమర్శలకు వచ్చి పార్టీ పై బురద చల్లడం మంచి పద్ధతి కాదన్నారు. తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానానికి కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకున్న వారిపై ఫిర్యాదు చేస్తానని దీపికా పేర్కొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### -ఘనంగా జయంతి వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేయాలని ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎక్సైజ్ సిఐతో పాటు మాజీ విద్యార్థి సంఘం నాయకుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఎన లైట్ ఐకాన్ కరస్పాండెడ్ డాక్టర్ సురేష్ ఐకాన్ ప్రిన్సిపల్ బైరిశెట్టి మాట్లాడుతూ, విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. భగత్ సింగ్ త్యాగం, దేశభక్తి ప్రతి యువకుడికి ప్రేరణగా ఉండాలన్నారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని, సమస్యలను ధైర్యంగా పరిష్కరించుకునే స్థాయికి విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. సహ అని సూచించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహ మూర్తి మాట్లాడుతూ, భగత్ సింగ్ చూపిన మార్గం మన దేశానికి శాశ్వత ప్రేరణ అని, యువత ఆయన ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి సాధించిన గౌతమి, రెండవ బహుమతి వర్ష, మూడో బహుమతి షేక్ హాలియా అంజుమ్, చిత్రలేఖన పోటీలో మొదటి బహుమతి పొందిన సానియా సదాఫ్, రెండవ బహుమతి శరణ్య, మూడవ బహుమతి పొందిన ప్రవీణ్ కుమార్ లకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, తేజ, గౌరీ శంకర్, కిరణ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆలోచనలు ఆచరణలో పెట్టాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

నేటితరం విద్యార్థులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆలోచనలను ఆచరణలో పెట్టాలని బిట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.రమేష్ సూచించారు. బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, భారత దేశం గర్వించే శాస్త్రవేత్త, ప్రజల రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం, సేవలు, ఆలోచనలు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. విద్యార్థులు డాక్టర్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కలాం పేర్కొన్నట్లు 'కలలు కనడం కాదు, ఆ కలలను నిజం చేసుకునే శక్తి కలిగి ఉండాలి అని విద్యార్థులకు తెలియ చేశారు. డా. అబ్దుల్ కలాం గారి కృషి, నిరాడంబర జీవనం, దేశభక్తి, విజ్ఞానానికి అంకితమైన సేవలను యువత అనుసరించాలని తెలిపారు. అనంతరం పలువురు అధ్యాపకులు అబ్దుల్ కలాం పాటించిన విలువలు, దేశభక్తి, శ్రమ, పట్టుదల వంటి గుణాలను విద్యార్థులు ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఏపీఐఐసీ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



ప్రభుత్వ కార్యక్రమాలను ఆయా శాఖల ద్వారా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్నర్షిప్ డ్రైవ్ లో భాగంగా రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా జరగాలని సూచించారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మంచి వాతావరణంతో పారిశ్రామిక వాడల ఏర్పాటు పెట్టుబడిదారుల కు ప్రభుత్వ నిబంధనల మేరకు సహకారాలు అందించుట తదితర అంశాలలో ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మరి ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో పరిశ్రమల అభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. నేటి నుండి నవంబర్ 15 వరకు ఒక నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్నర్ షిప్ డ్రైవ్ ను విజయంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించి మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు మరియు పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత పారిశుద్ధ్య చర్యలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారితో పాటు ఏపీఐఐసీ అనంతపురం శాఖకు సంబంధించి ఎస్.వి.ఎస్.ఎస్. నాగ కుమార్. జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ. మల్లికార్జున మేనేజర్, జి. శివ మోహన్ కృష్ణ, జూనియర్ మేనేజర్. ఎం.వి.సాయి సాగర్, సీనియర్ ఐటి అసోసియేట్, సోమశేఖర్ జూనియర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

### -గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వేడుకలో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ఒక ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ లో మునిసిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ఆర్.పి.లు, ఓ.బి.లతో జరిగిన ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అక్టోబరు 15న ప్రపంచ చేతుల పరిశుభ్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడంకోసం ప్రతిరోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్న విషయం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సంవత్సరం చేతుల పరిశుభ్రతతో పాటు ఇన్ఫెక్షన్ నివారణ, నియంత్రణపై వినూత్నమైన, ప్రభావవంతమైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్య ద్వారా ఆరోగ్యం సంరక్షణ, కార్మికుల జ్ఞానం అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ప్రపంచ ప్రచారం వ్యాధి నివారణకు కీలకమైన అంశంగా సబ్బుతో చేతులు కడుక్కోవడంపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. సక్రమంగా చేతుల శుభ్రం చేసుకోవడం వల్ల శ్వాసకోశ, ప్రేగు సంబంధిత వ్యాధులను 25-50% తగ్గే అవకాశం ఉందని తెలియజేశారు. దీని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమంతు, వాసు, మెప్మా అధికారులు ఎల్.గంగులయ్య, సి.ఓ. గంగరత్నమ్మ, శ్రీ సత్య సాయి జిల్లా పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, సమాఖ్య ఓ.బి.లు, అన్ని సమాఖ్యల ఆర్.పి.లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టియు సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేద్దాం రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల ప్రాంతంలోని ఉపాధ్యాయులు,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేస్తున్న ఎస్టియు సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 26వ తేదీన జరపనున్నామని,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,మేధావులు,శ్రేయోభిలాషులు మరియు ఎస్టీయూ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని రీజనల్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి కోరారు. పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు కలసపాడు,కాశినాయన, బీ.కోడూరు,పోరుమామిళ్ల మండల శాఖల ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 78 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రభుత్వ విద్యారంగ అభి వృద్దే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పలు పోరాటాలు,ఉద్యమాలు చేసిందన్నారు. అదే స్ఫూర్తితో పోరుమామిళ్ల ప్రాంతంలో కూడా ఎస్టియు పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా సామాజిక సేవలో సైతం ఎస్టియు తన వంతు సేవ చేస్తుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు,పాలకులు ఎవరైనా వెనకడుగు వేయకుండా ఎస్టీయూ ముందుండి నడిపిన ఉద్యమాలు పోరాటాల ఫలితంగానే నేడు ఉపాధ్యాయ లోకం పొందుతున్న పలు ప్రయోజనాలు సాధించుకోగలిగామన్నారు.కానీ ఆనాటి ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రయోజనాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తూ, ఉపాధ్యాయ,విద్యారంగాన్ని తిరోగమన బాట పట్టించడం బాధాకరమన్నారు.సకాలంలో రావాల్సిన డిఏ లు,పిఆర్సి, మధ్యంతర భృతి,సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు, డిఎ,పిఆర్సి బకాయిలచెల్లింపుల విషయంలో నెలలు,సంవత్సరాల తరబడి చెల్లింపులు జరపకుండా సాచివేత ధోరణి అవలంబించడం అన్యాయంఅన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ



ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రదర్శించి సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం,రాష్ట్ర కౌన్సిలర్ ఓ.చంద్రహాసరెడ్డి,సీనియర్ నాయకులు బాలరాజు,వాకా చంద్రశేఖర్,బి.సుబ్బారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి,గురయ్య, రాజగోపాల్ రెడ్డి, అబ్దుల్ హుస్సేన్, నారాయణరెడ్డి,మూల రామకృష్ణారెడ్డి,మండల శాఖల ప్రధాన బాధ్యులు రవీంద్రబాబు, పుల్లయ్య,వెంకటరెడ్డి,నారాయణ, జయరామిరెడ్డి,బి. శ్రీనివాసులు, ప్రదీప్,భాష,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో భూ సమస్యలను పరిష్కరిస్తాం రిలే నిరాహార దీక్షలను విరమింపజేసిన తాసిల్దార్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

భూమిలేని పేదల అర్జీలను విచారించి అర్హుల జాబితా సిద్ధం చేస్తాం రిలే నిరాహార దీక్షలను తహసీల్దార్ విరమింపజేశారు. కాశి నాయన మండల పరిధిలోని నాయన పల్లె ఆకుల నారాయణపల్లె అక్కింగుండ్ల రెవెన్యూ గ్రామాల పరిధిలోని పేద ప్రజలు భూమికోసం దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారి జాబితా సిద్ధం చేస్తామని తెలిపారు. బుధవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు పాల్గొన్న గ్రామాలు సావిశెట్టిపల్లె కొట్టాల ఆకుల నారాయణ పల్లె నాయన పల్లె వరికుంట్ల తదితర గ్రామాల భూమిలేని పేద ప్రజలు మూడు రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది అదే విధంగా అక్కింగుల్లా రెవెన్యూ పొలం ప్రత్యేక తాసిల్దారుచే



విచారణ తొందర్లో ఆర్డీవో విచారణ నిర్వహిస్తున్నారని తెలిపారు ఆకుల నారాయణపల్లె పేదలు సర్వేనెంబర్ 2227 కొండపోరంబోకు భూమిగా ఆర్ఎస్ఆర్ లో ఉన్నది కాబట్టి ఆర్డీవో ట్రాన్సాక్షన్ చేయాల్సింది ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి భూ పంపిణీ ప్రకటించిన వెంటనే అర్హులైన పేదలకు భూమి ఎకరా నర చొప్పున పంపిణీ చేస్తామని తెలిపారు ప్రభుత్వ భూమి బినామీ పేర్లతో 30 ఎకరాలు 50 ఎకరాలు చొప్పు ఆక్రమించుకొని చేస్తున్న వారి పైన తాసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన వెంటనే అటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో పేదలు సాగు చేస్తున్నభూములకు అడంగల్ లో నమోదు చేయాలని అన్నారు. అదేవిధంగా సాగు పారాలు ఇవ్వాలన్నారు తాత్కాలికంగా పట్టాలు అనుభదారుల పట్టాలు మంజూరు చేయాలన్నారు. భూ కబ్జా దారుల పైన ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేయలేదని అన్నారు వెంటనే రాజకీయ పలుకుబడి కలిగిన వారు ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగు చేస్తున్న వారందరి పైన కేసులు నమోదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి అన్వేషు, జిల్లా కమిటీ సభ్యులు వెంబడి పోలయ్య, వీరయ్య, మండల అధ్యక్షులు వరికుంట్ల బాబు, రాజశేఖర్, దాస్, కిరణ్, బాలుడు వీరితోపాటు రిలే దీక్షలో వరికుంట్ల ఆకుల నారాయణపల్లె సావిశెట్టి పల్లె కేవన్ కొట్టాలా ఇటు కలపాడు మిద్దెల నాయన పల్లె గ్రామాలనుంచి వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు

# కర్నూలు న్యాయ రాజధానిగా కొనసాగించాలి

## - వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి డిమాండ్

– ప్రజాభూమి గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



న్యాయ రాజధానిగా కర్నూలును కొనసాగించాలని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుత్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టు ఏర్పాటు చేయాలి..బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ నీ అమలు చెయ్యాలి.. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో ఎన్నికల ముందు బీజేపీ ప్రకటించిన కర్నూలు రాజధానిని అమలుచేయాలన్నారు.దేశ ప్రధానమంత్రి కర్నూలుకు వస్తున్నారు కావున రాయలసీమకు న్యాయం చేయాలని కోరారు.ఇప్పటికే న్యాయ రాజధానిగా కర్నూలు ను వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రకటించింది కనుక హైకోర్టు న్యాయ కళాశాల అన్ని న్యాయ సంస్థల ప్రధాన కార్యాలయాలు కర్నూలులో ఏర్పాటు చేశారు.వాటన్నింటినీ యధావిధిగా కొనసాగించాలి.రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రాయలసీమకు 400 టీఎంసీల జలాలు తరలించి తాగు సాగునీటి అవసరాలు తీర్చాలన్నారు. గుంతకల్లు డివిజన్ ను రైల్వేజోన్ చేసి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, జ్ఞానేశ్వర్, వెంకీ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అలవాటు – పెద్ద రక్షణ! ఇనగలూరులో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందేశం

ప్రజా భూమి తొండూరు



తొండూరు మండలం, ఇనగలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు నుండి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చేతుల శుభ్రత ద్వారా 90 శాతం వ్యాధులను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో ఈ అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. మలవిసర్జన తర్వాత, భోజనానికి ముందు, వంట చేసే ముందు, వడ్డించే ముందు, ఆటల తర్వాత వంటి సమయాల్లో 2 నిమిషాలపాటు 6 స్టెప్స్ ప్రకారం చేతులు కడుక్కోవడం చాలా అవసరమని వివరించారు. మల్లయ్య గారు తెలిపారు, ఈ సరళమైన చర్యతో అతిసారం, ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు, వైరల్ మరియు బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు, ప్రోటోజోవాల ద్వారా వచ్చే వ్యాధులు దూరమవుతాయని అన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుండే చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలని, ఇతరులకు కూడా ఈ అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ విద్యానికేతన్ లో ఘనంగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవం : కరెస్పాండెంట్ నిర్మలాదేవి

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ నందు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని జరిగే ప్రపంచ విద్యార్థుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి పద్మ, శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఏపీజే అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931వ సంవత్సరం తమిళనాడులోని రామేశ్వరంలో సాధారణ కుటుంబంలో జన్మించి, తన కృషి పట్టుదలతో భారతదేశంలో గొప్ప శాస్త్రవేత్తగా రచయితగా, రాజకీయవేత్తగా ఎదిగి 2002 నుండి 2007 వరకు భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా పనిచేయడం జరిగిందన్నారు. వీరి సేవలు దేశానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఆయనను మిసైల్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు అని తెలిపారు. ఎందుకంటే అతను భారత క్షిపని , అణు కార్యక్రమాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నతో సహా అనేక అవార్డులు పొందిన ఆయన తన సరళమైన జీవితం, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాల ద్వారాదేశవ్యాప్తంగా ముఖ్యంగా యువతలో విద్యార్థుల్లో ఎంతో ప్రజాదరణ పొందడం జరిగిందన్నారు. పట్టణంలోని కాలేజ్ సర్కిల్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి కాకతీయ విద్యానికేతన్ విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గ్లోబల్ హ్యాండ్ వాష్ ను పాటిద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల



గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను పాటించిన పోరుమామిళ్ల మేజర్ పంచాయితీ అధికారులు మరియు సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు. గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా స్థానిక పంచాయితీ కార్యాలయంలో ని అంగన్వాడీ కేంద్రంలో చేతులు శుభ్రపరచుకొను విషయమై పిల్లలకు అవగాహనా కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ మాట్లాడుతూ చేతులు శుభ్రపరచడం ద్వారా అన్ని వ్యాధులకు దూరంగా ఉంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.సి.ఓబులేసు, సచివాలయ ఏఎన్ఎం, పోరుమామిళ్ల సచివాలయం-3 సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం :మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్వకాటిపల్లి సచివాలయంలో బుధవారం నాడు కీటక జనిత





వ్యాధుల నివారణపై గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ, "దోమలు పుట్టకూడదు, పుట్టిన దోమలు మనుషుల్ని కరకూడదు" అనే నినాదంతో ప్రతి కుటుంబం తన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని వివరించారు సి హెచ్ ఓ టి విలా సి ఆర్ ఆర్ (కమ్యూనిటీ రెస్పాన్స్ రేట్) గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం, సూపర్వైజర్ జి. భాస్కర్ రెడ్డి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త జి. జి. వనిత, ఉపాధ్యాయుల బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రజలలో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం సఫలమైంది.

# రైతులకు సబ్సిడీ బుడ్డశనగలు సకాలంలో అందించాలి

ప్రజాభూమి, పులివెందుల



రైతులకు సబ్సిడీ శనగలు సకాలంలో అందించాలి అని టిడిపి సీనియర్ నాయకులు మద్దూరు వెంకటరామి రెడ్డి మంగళగిరిలో వ్యవసాయ కమి షనర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ కమిషనర్ డా. మనాజిర్ జీలానీ సమూన్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని 7 మండలాల రైతులకు శనగ విత్తనాల సరఫరా గురించి, రైతుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా మండలాల్లోని రైతులకు శనగ విత్తనాలను సకాలంలో, నాణ్యతతో కూడిన వాటిని సరఫరా చేయాలని, సీజన్ ప్రారంభానికి ముందే విత్తనాల పంపిణీ పూర్తి చేయాలని, సరఫ రాలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.అలాగే బుడ్డశనగ సాగును ప్రోత్సహించడం ద్వారా ఈ ప్రాంత రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని, అందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించాలని కోరారు.ఇందుకు కమిషనర్ స్పందిస్తూ నియోజక వర్గంలోని రైతుల సమస్యను పరిశీలించి, బుడ్డ శనగ విత్తనాలను సరఫరా చేయడానికి తగిన చర్యల తో పాటు,రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేలా చూస్తామని అయన హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా హ్యాండ్ వాష్ బట్టలు పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా పోరుమామిళ్లలోని మదర్ థెరెసా ఫౌండేషన్ మరియు బ్లెస్డ్ బ్రియాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ స్కూల్, ఉర్దూ పాఠశాల, ఓ ఎల్ ఎఫ్ బాలికోన్నత పాఠశాల యందు ఒక్కో పాఠశాలకు 40 బాటిల్స్ హ్యాండ్ వాష్ అందజేయడం జరిగింది మరియు పోరుమామిళ్ల సెంటర్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి బాటసారులకు బాటిల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ థెరెసా ఫౌండేషన్ నిర్వాహకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, గిరి ప్రణీత్ రెడ్డి, డాక్టర్ అమితారెడ్డి, ప్రజ్వల రెడ్డి, మండల ఎంపీపీ సి భాష, తులసి సురేష్ బాబు, పోరుమామిళ్ల వార్డ్ మెంబర్ మణీ, కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి, ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ఆరోగ్య రాణి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్టాఫ్ పాల్గొన్నారు.

# నాయన పల్లిలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం

ప్రజా భూమి,లేపాక్షి:



మండల పరిధిలోని నాయన పల్లి లో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సర్పంచ్ రత్నమ్మ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి వీధిని కార్యదర్శి రమేష్ నేతృత్వంలో పరిశీలించారు. అనంతరం మురుగునీటి కాలువలను శుభ్రం చేయించారు. డ్రైనేజీల్లో క్లోరినేషన్ బాల్స్ వేశారు. దోమల నివారణకు అవసరమైన సూచనలు సలహాలను ప్రజలకు అందజేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను శుభ్రపరచారు. ట్యాంకుల చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు.నీరు నిలబడకుండా డ్రైనేజీల్లో కి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. గ్రామంలో అక్కడక్కడ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికితరలించారు. చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రంలో చెత్తలో ఎరువులు తయారు చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని సర్పంచ్ రత్నమ్మకు సూచించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి,ఎం పి హెచ్ ఈఓ సుదర్శన్, ఆర్డబ్ల్యూఎస్ ఎంసిఓ విజయ్, పి ఆర్ ఏఈ మాధవి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల వ్యక్తిగత, సామాజిక భద్రతకు శక్తి యాప్ వరము లాంటిది

## -- సీఐ.సీతారామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా, ప్రధానమంత్రి ఉచ్చతర శిక్ష అభియాన్ పథకం క్రింద స్థానిక పట్టణంలోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల చైతన్యం కొరకై శక్తి యావ్ యొక్క విషయాలను విద్యార్థినీలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పులివెందుల సీఐ.సీతారామిరెడ్డి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో కలిగే విభిన్న రకాల సాంకేతిక మార్పుల వలన కలిగే దుష్ప్రభావాలను ఏ విధంగా ఎదుర్కోవాలో విద్యార్థినీలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. శక్తి యాప్ అనునది మహిళల వ్యక్తిగత సామాజిక భద్రతకు వరము లాంటిదని, దానిమీద అవగాహన కలిగి సమాజ హితము కొరకు ఉపయోగపడాలని తెలియజేశారు. అనంతరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సంక్లిష్ట సమస్యలకు శక్తి యాప్ ఒక రక్షక భటుడు మీ వెంట ఉన్నట్టేనని ఈ యాప్ ను ప్రతి ఒక్కరు తమ ఆండ్రాయిడ్ మొబైల్ లలో ఇన్స్టాల్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉషా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, అధ్యాపకులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నాగలక్ష్మి దేవి, అరవింద, షఫీవుద్దీన్, కిరణ్ మై, డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కేశమ్మ, వినోద్, పీ.డీ తేజేంద్ర మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 16, అక్టోబర్ 2025

# ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను అలవరచు కోవాలి

### చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:
వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరు అలవరచు కోవాలనీ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. బుదవారం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరము నందు విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, ఐ సి డి ఎస్ పి.డి వసంత బాయి, విజయవాహిని చారిటబుల్ వారితో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చేతులు శుభ్రంగా లేక పోతే దానికి ఉండే క్రిములు, బాక్టీరియా, వైరస్ లు మనం తీసుకొనే ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్ళడం జరుగుతుందనీ, తద్వారా తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, ఎ ఎన్ లు విద్యార్థులకు భోజనానికి ముందు, ప్రతి సారి ఎలా చేతులు శుభ్రం చేసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించాలని, రోజు దినచర్య గా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. చేతుల శుభ్రత ప్రాముఖ్యత తెలపడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 వ తేదీని గ్లోబల్ హేండ్ వాషింగ్‌డేగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతులు ఎలా శుభ్రం చేసుకోవడం పై డెమో నిర్వహించడం జరిగింది. అనంతరం హ్యాండ్ వాషింగ్ డే పోస్టర్ లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం:ఎం ఈ ఓ ఎస్. లలిత కుమారి ..!



ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:
సామాన్య కుటుంబం నుంచి జీవితాన్ని ప్రారంభించి, భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంఅని ఎంఈఓ లలిత కుమారి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని, చంద్రగిరి బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో వే ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహానికి ఎంఈఓ లలిత కుమారి, ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ రెడ్డి, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పైడి అంకయ్య, ఇంపాక్ట్ రీజినల్ క్లబ్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. పైడి అంకయ్య మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా ఈ ప్రాంగణంలోనే ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకం పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ రీజినల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం,ఇంపాక్ట్ ట్రైనర్ మాధవి, నల్లం నరేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళా సభ్యులకు పశువుల పెంపకం పై శిక్షణ కార్యక్రమం: పాకాల ఏ.పి.ఎం రామ్మోహన్..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
చంద్రగిరి నియోజకవర్గంపరిధిలోని, పాకాల మండలం ,ఆదెనపల్లి పంచాయతీలో డ్వాక్రా మహిళా సభ్యులకు పశువుల పెంపకం పై శిక్షణ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర పశువిద్యాలయం ఆధ్వర్యంలో పాకాల మండల ఏపిఎం రామ్మోహన్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల పెంపకం,వాటికి వచ్చే వ్యాధులు,పాల దిగుబడి పెంచుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు,పశువులకు ఇచ్చే మేత రకాలు వాటి గురించి తెలియజేశారు.పశువులకు బ్యాంకుల ద్వారా ఇచ్చే వివిధ రకాల రుణాల గురించి, నేంద్రగుంట బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు.పాల ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చి,బ్యాంకు ద్వారా రుణం ఇస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సమైక్యల స్వయం సహాయక సభ్యులు, వి ఏలు,సీ సీలు,శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా బాణసంచా విక్రయించే వారిపై కఠినచర్యలు తప్పవు: ఎస్ ఐ భక్తవత్సలం



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం
రామచంద్రాపురం మండలంలోని బాణాసంచా విక్రయ కేంద్రాల్లో అనుమతులు లేకుండా ఎవరైనా బాణసంచా విక్రయాలు చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ భక్తవత్సలం అన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పాత్రికేయులతో మాట్లాడుతూ తప్పనిసరిగా లైసెన్స్ దారులు బాణసంచా విక్రయించాలని అన్నారు తల్లిదండ్రుల పర్యవేక్షణలోని తమ పిల్లలు టపాకాయలు పేల్చాలని ఆయన సూచించారు ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు ఖచ్చితంగా అగ్నిమాపక సిబ్బందిని కలిసి ఖచ్చితంగా సిలెండర్ లను ఏర్పాటు చేసుకోవాలి దుకాణం దారులు దుకాణానికి నాలుగు వైపులా దారులను ఏర్పరచుకోవాలి సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు

## వర్మీ కంపోస్ట్ ఎరువులను సద్వినియోగం చేసుకోండి




ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు
వానపాములతో కూడిన వర్మీ కంపోస్ట్ ఎరువును అవసరమైన రైతులు, గృహస్తులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమందూరు పంచాయతీ కార్యదర్శి బి.కిషోర్ కుమార్ రాజు తెలిపారు. ఆమందూరు బృందావనంలో వానపాముల ఎరువు అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. రైతులు పంటలలో వినియోగించేందుకు మహిళలు, గృహిణులు పెరటి తోటల పెంపకానికి కుండీ మొక్కలకు వానపాముల ఎరువు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. 20 కిలోల వానపాములతో కూడిన ఎరువు 600 రూపాయలు చెప్పున విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ బొడుగు బాల గురునాధం యాదవ్ అధ్యక్షతన బృందావనం వద్ద 2,500 కిలోలు ఎరువు అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. కావలసిన రైతులు బృందావనం వద్ద కొనుగోలు చేయవచ్చునని పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ రాజు పేర్కొన్నారు...

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

- వ్యర్థమే వనరు -సర్క్యులర్ ఎకానమీ
- సర్క్యులర్ ఎకానమీ పై విస్తృత ప్రచారం చేయాలి : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య
- తిరుపతి జిల్లాలో సర్క్యులర్ ఎకానమీ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభం: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
సర్క్యులర్ ఎకానమీ పై విస్తృత ప్రచారం చేయాలి అని, వ్యర్థమే వనరు-సర్క్యులర్ ఎకానమీ ద్వారా పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య తెలిపారు. బుదవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ మరియు వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30 పై బ్రెయిన్ స్టార్మింగ్ సెషన్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ మౌర్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ రాజశేఖర్ తో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ మాట్లాడుతూ.. ఇంత అందమైన జిల్లా కలెక్టరేట్, తిరుపతి నగర అభివృద్ధి, సర్క్యులర్ ఎకానమీ దిశగా తీసుకుంటున్న అడుగులు చూసి సంతోషంగా ఉందన్నారు. మనం ప్రతి వస్తువుని వ్యర్థం అని కాకుండా వనరుగా చూడాలి," అని పేర్కొన్నారు. పట్టణాల వ్యర్థ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని వాటిని సరైన విధంగా రీసైకిల్ చేయడం అవసరమని తెలిపారు. ఇటుకలు, ఇసుక, కంకర వంటి పదార్థాలుగా మళ్లీ వాడుకోవచ్చు. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేసి రీసైక్లింగ్ పాలసీని రూపొందించింది. ఇది దేశంలోనే మొదటి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని అన్నారు. చికెన్, ఫిష్ షాప్స్ లో వచ్చే వ్యర్థాలను ఫిష్ మీల్ లేదా ప్రోటీన్ ఫీడ్ గా మరియు రొయ్యల వ్యర్థాల నుంచి కైటిన్ అనే విలువైన పదార్థం తీసి ఆరోగ్య ఉత్పత్తుల్లో వాడుతున్నారు. "సర్క్యులర్ ఎకానమీ అంటే వ్యర్థం అనేదే ఉండకూడదని ప్రతి వస్తువును తిరిగి వాడటం, పునర్నియమించడం మన బాధ్యత అని దీని వల్ల ఆర్థికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు, పర్యావరణ పరిరక్షణ ఈ మూడు లక్ష్యాలు సాధ్యమవుతాయన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ, అగ్రికల్చరల్ యూనివర్సిటీలు పౌల్ట్రీ వేస్ట్ లేదా వ్యవసాయ వ్యర్థాలపై పరిశోధన చేసి, రైతులకు ఉపయోగపడే మోడల్స్ సృష్టించాలి," అని సూచించారు. "ప్రతి మనిషి తన ఇంటి ముందు చెత్త వేయకూడదని, 'స్వచ్ఛతే స్వస్థతకు మార్గం' అనే భావనను మనమందరం మనసులో నిలుపుకోవాలని, పాఠశాల స్థాయినుంచే ఈ చైతన్యం పెంచాలి అని ఆయన పిలుపునిచ్చారు. సర్క్యులర్ ఎకానమీని సమగ్రంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బృందంలో పరిశ్రమలు, వ్యవసాయం, మున్సిపల్ శాఖలు, విద్యా సంస్థలు కలిసి పని చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సృష్టి దిశగా ఇది మొదటి అడుగని గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ఎల్లప్పుడూ పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఈ దిశగా జిల్లాలో సుస్థిర పర్యావరణం, పరిశ్రమలకు అనుకూలమైన ఎకో సిస్టమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాము" అని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమల శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ద్వారా ఇప్పటికే పలు మార్గదర్శకాలు, ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో పెద్ద మొత్తంలో భూమిని గుర్తించి, సర్క్యులర్ ఎకానమీ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే పెద్ద మొత్తంలో భూభాగాన్ని గుర్తించి ఒక సుస్థిరమైన సర్క్యులర్ ఎకానమీ పార్కును ఏర్పాటు చేసే చర్యలు చేపట్టాము. ఆగస్ట నెలలో గౌరవనీయ ముఖ్యమంత్రి గారు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ నగర్ కార్యక్రమం కోసం తిరుపతి నగరాన్ని సందర్శించినప్పుడు తూకివాకం వద్ద సమగ్ర వ్యర్థ నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారని ఆ సందర్భంగా వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, జీవ వాయు ఉత్పత్తి కేంద్రం, పదార్థ పునరుద్ధరణ కేంద్రం మరియు నిర్మాణ వ్యర్థ ప్రాసెసింగ్ కేంద్రం వంటి సదుపాయాలను చూపించామన్నారు. ఆ సందర్శనలో గౌరవనీయ ముఖ్యమంత్రి గారు తూకివాకాన్ని దీర్ఘకాలిక సమగ్ర "వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం" మరియు "సర్క్యులర్ ఎకానమీ పార్క్''గా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఆ దిశగా చర్యలు ప్రారంభించబడినవని, రామాపురం ప్రాంతంలో వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఇప్పటికే ఏర్పాటు చేయబడిందని అన్నారు. మరొక సర్క్యులర్ ఎకానమీ పార్క్ శ్రీకాళహస్తి-నాయుడుపేట రహదారి సమీపంలోని పోలి గ్రామం వద్ద విశాఖపట్నం,చెన్నై పరిశ్రమల కారిడార్ మార్గంలో ఏర్పాటు చేయాలనే ప్రణాళిక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్లు, నాగేశ్వర రాజు, డి పి ఓ సుశీలాదేవి, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్ , సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను కాపాడుకుందాం-భేటీ బచావో - భేటీ పడావో






ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ
భారత ప్రభుత్వము అక్టోబర్ 11వ తారీకు నుండి 18వ తారీకు వరకు అన్ని సచివాలయాలలో గ్రామాలలో ప్రజలకు ఆడ పిల్లలను కాపాడుకోవాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది. బుచ్చినాయుడు కండ్రిగ మండలం కనమనం బేడు గ్రామంలో గల ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు సూపర్వైజర్ జ్యోతి మరియు ఆరోగ్య సిబ్బంది పిల్లలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. సమాజంలో మూఢనమ్మకాలు, ఆడ పిల్లల భవిష్యత్తు పై భయము, మగ పిల్లలు కచ్చితంగా ఉండాలి అనేటటువంటి మూఢనమ్మకము, మగ పిల్లవాడే వారసుడు అని కొంత మంది గర్భస్థ సమయంలోనే స్కానింగ్ ద్వారా గుర్తించి ఆడ పిల్లలైతే వెంటనే గర్భస్రావం చేసుకోవడం, ఒకవేళ ఆడపిల్ల జన్మించినా కుప్ప తొట్టిలో పడవేయడం లేకుంటే చెరువులో వేయడం, జరుపుతున్నారు. ఇక ఆరు నెలల పసి కందు మొదలుకొని ముసలి వారి వరకు ఆడవారిపై అఘాయిత్యానికి పాల్పడుతున్నారు. పెళ్లి, ప్రేమ పేరుతో అమ్మాయిలను మోసం చేస్తున్నారు. ప్రేమ పేరుతో వలలో వేసుకుని వారిని వ్యభిచార గృహాలకు అమ్మేస్తున్నారు. పెళ్లయిన తర్వాత కూడా వరకట్న వేధింపులు గృహహింసలు పెట్టి హింసిస్తున్నారు. వీటన్నిటి కారణాల వల్ల ఆడవారి సంఖ్య తగ్గి మగవారి సంఖ్య పెరుగుతూ ఉంది. దీనివల్ల భవిష్యత్తులో ఆడపిల్లలు కరువై అఘాయిత్యాలు ఆకృత్యాలు వావి వరసలు లేని అక్రమ బంధాలు పెరిగిపోవడానికి అవకాశం ఉంది. ఆడ పిల్లలు రేపటి సమాజానికి మూలస్తంభాలు. ఆడ పిల్లలు లేకపోతే మానవాళి ఉండదు. కాబట్టి ఆడపిల్ల అయినా మగ పిల్లవాడైనా సమానంగా భావించి వారిని భూమి మీద పడేటట్టు చేసి వారిని ప్రేమగా పెంచి పెద్ద చేసి చదువు సంధ్యలు నేర్పించి ఒక ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత వివాహము జరిపించి మంచి భవిష్యత్తు ఉండేటటువంటి సమాజాన్ని ఏర్పాటు చేయవలసిన బాధ్యత అందరి పైన ఉంది. అమ్మాయిలను శారీరకంగా ఎదిగిన తర్వాత మానసికముగా వికసించిన తర్వాత ఆర్థికముగా నిలదొక్కుకున్న తర్వాత అంటే 21 సంవత్సరములు పూర్తయిన తర్వాత మాత్రమే అమ్మాయిలకు వివాహము జరిపించాలి. బాల్య వివాహాలు జరిపించకూడదు చట్టాన్ని అతిక్రమించినట్లయితే శిక్ష అర్హులు. ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని అమ్మాయిలు చదువు పైన దృష్టి పెట్టి మంచి భవిష్యత్తుని ఏర్పాటు చేసుకోవాలని మీరందరూ భావి భారత సమాజానికి ఉపయోగపడేటట్టు మీ జీవితాలను దిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందము ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపిఐసిసి ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్

### - పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
ఏ పి ఐ సి సి ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ :జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఏపిఐసిసి ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి మరియు శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపిఐసిసి ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ లో భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలని అన్నారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి మరియు శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపిఐసిసి ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ ను అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమలలో మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు, పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత -పారిశుధ్య డ్రైవ్, మొక్కల నాటే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, శుభ్రమైన పారిశ్రామిక వాడలు స్థాపన, పెట్టుబడిదారుల సహకారం ద్వారా పరిశ్రమల వృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ చరణ్ రుద్రరాజు, నాగమల్లయ్య , రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

గురువారం 16, అక్టోబర్ 2025

# రుయా ఆసుపత్రిలో అభివృద్ధి పనులు

- ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం
- రుయా ఆసుపత్రి అభివృద్ధికి సుమారు రెండు కోట్ల రూపాయల ఆమోదం
- సమావేశంలో శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్
- 23.57 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ యూనిట్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి వైద్యం: శ్రీ వెంకటేశ్వర రామ్ నారాయణ రుయా జనరల్ ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం ఈరోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి గౌరవ శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. వీరితోపాటు మండలి సభ్యులైన లక్ష్మీపతి, కాజా మొహిద్దీన్, కరణం సందీప్ లతో పాటు సూపరిండెంట్ డాక్టర్ రాధ, ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు హాజరయ్యారు. ఈ సమావేశంలో సుమారు రెండు కోట్ల రూపాయల పైబిలుకు వ్యయంతో రుయా ఆసుపత్రి అభివృద్ధికి పలు కార్యక్రమాలకు కమిటీలో ఆమోదించడం జరిగింది. వీటిలో ప్రధానంగా పోస్ట్ ఆపరేటివ్ వార్డులో లీకేజీలు అరికట్టడానికి సుమారు 16.60 లక్షల రూపాయలు, టీబి %౯% సిడి మరియు అత.డి. హెచ్ వార్డుల్లో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన రిపేర్లు మరో 10 లక్షల రూపాయల వ్యయంతో కొత్త బ్లాకులో తగిన రిపేర్లు మెయిన్ ఆపరేషన్ థియేటర్లో 2 లక్షల రూపాయల వ్యయంతో ఫ్లోరింగ్ కి అక్వాక్రి ట్రీట్మెంట్ చేయడం, అత్యవసర విభాగంలో సెంట్రల్ ఎయిర్ కండిషన్ వ్యవస్థ ఆధునీకరణకు 11.5 లక్షల వ్యయంతో పనులు చేపట్టేందుకు ఆమోదించారు. వీటికి తోడుగా మరో 45 లక్షల రూపాయల వ్యయంతో మూడు అనస్థీసియా వర్క్ స్టేషన్లు 75 లక్షల రూపాయల వ్యయంతో ఐదు వెంటిలేటర్లు మరియు 15 లక్షల రూపాయల వ్యయంతో ఐదు మల్టీ చానల్ మానిటర్లు చిన్నపిల్లల వార్డుల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ఇబ్బందిని అధిగమించేందుకు చిన్నపిల్లల అత్యవసర చికిత్స కు అంతరాయం కలగకుండా 24.50 లక్షల రూపాయల వ్యయంతో యుపిఎస్ ల కొనుగోలుకు కమిటీలో ఆమోదించడమైనది.



వీటికి అవసరమైన నిధులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఫండ్స్ మరియు కాలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఫండ్స్ ల నుండి వినియోగించుటకు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కమిటీలో ఆమోదించారు తదుపరి 23.57 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ బిల్డింగును 31.12.2025 తేదీలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ ఎం. ఎస్ ఐ.డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తర్వాత తదుపరి 30 రోజుల లోపు అంటే జనవరి నెల 2026 లోపు ఈ క్రిటికల్ కేర్ బిల్డింగ్ ను పూర్తిస్థాయిలో పేషంట్ల వినియోగం లోనికి తీసుకురావడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని సూపరిండెంట్ మరియు ప్రిన్సిపాల్ తదితర సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ గారు ఆదేశాలిచ్చారు. సదరం క్యాంపులకు ఆర్తో విభాగానికి వస్తున్న పేషంట్ల వసతి కొరకు ప్రత్యేకమైన ఓపి సౌకర్యం, వసతి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రత్యేకించి డయాలసిస్ పేషెంట్లకు పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరాను అందించేందుకు ప్రస్తుతం నగరపాలక సంస్థ వారు సరఫరా చేస్తున్న 40,000 లీటర్ల నీటి పరిమాణాన్ని ఒక లక్ష లీటర్ల వరకు పెంచి అందించే విధంగా తక్షణం చర్యలు తీసుకోవా ల్సిందిగా సమావేశానికి హాజరైన మునిసిపల్



ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తగిన సూచనలు ఇచ్చారు. యూరాలజీ, నెఫ్రాలజీ విభాగంలో పేషంట్ల సౌలభ్యం కొరకు అందించవలసిన సేవల విషయంలో ప్రైవేట్ ఏజెన్సీలైన సెక్యూరిటీ పోలీస్ మరియు సైనిక తదితర ఏజెన్సీల పనితీరును సమీక్షించి వారికి పలు సూచనలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పలు సూచనలు చేశారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న డైట్ కిచెన్ బిల్డింగ్ ని ఆధునీకరించేందుకు ఏపీ ఎం ఎస్ ఐ డి సి అధికారులు 11.50 లక్షల రూపాయల వ్యయంతో ప్రతిపాదించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సమావేశంలో కుణ్ణంగా చర్చించి ప్రతిపాదిత అంశాలను పునః సమీక్షించి ప్రతిపాదించిన వ్యయం మరింత ఎక్కువైనప్పటికీ డైట్ కిచెన్ బిల్డింగ్ యొక్క ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదనలో తగిన మార్పులు చేసి అత్యంత ఆధునీకరణ చేయవలెనని ఆదేశించారు. రోగులకు ల్యాబ్ టెస్టుల్లో ఇస్తున్న రిపోర్టులు, వసతులు రియల్ టైం లో అందించే విధంగా కల్పించవలసిన వసతులు, సెంట్రల్ డయాగ్నొస్టిక్ బిల్డింగ్ లో అనేక వసతుల కల్పనకు తగిన ప్రతిపాదనలను ఇవ్వడానికి ని ఎస్ ఆర్ ఎం ఓ కం, సూపరిండెంటెంట్, ప్రిన్సిపాల్ లతో ఒక కమిటీ ఏర్పడి తక్షణం నివేదికను జిల్లా కలెక్టర్ వారికి సమర్పించవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా ఆసుపత్రి లో నిరుపయోగంగా ఉన్న అనేక వస్తువులను అమలులో ఉన్న నిబంధనల మేరకు డిస్పోజ్ చేయుటకు సూపరిండెంట్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సూచించారు. ఈరోజు జరిగిన శ్రీ వెంకటేశ్వర రామనారాయణ రుయా జనరల్ ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశంలో కమిటీ అధ్యక్షులైన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేషంట్ల ఆరోగ్య వసతి కొరకు అనేక విధాలుగా సూచనలు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొనిన తిరుపతి శాసనసభ్యులు శ్రీ ఆరణి శ్రీనివాసులు ప్రసంగిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ముందస్తుగా ఆసుపత్రి అధికారులు సిద్ధం చేసి శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకెళ్లిన ఎడల వారి వంతుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుటకు తగిన కృషి చేయగలనని సూచించారు. ఈ సమావేశంలో పలువురు హెచ్ ఓ డి లు విద్యార్థి సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది. చివరగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తాను స్వయంగా వైద్యుడు అయినందున ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం తప్పకుండా జరిగితే దాని ఫలితాలు పేషంట్ల మెరుగుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్క విభాగపు హెచ్ ఓడి, అధికారులు ఈ సమావేశానికి విధిగా హాజరవ్వాల్సిన ప్రాముఖ్యతను గట్టిగా సూచిస్తూ ఇకమీదట ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం నిర్ణీత సమయంలో విధిగా ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. సూపరింటెండెంట్ (ఎస్.వి.ఆర్.ఆర్. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, తిరుపతి), జాయింట్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేటర్) ఎస్.వి.ఆర్.ఆర్. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ తిరుపతి, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
### - తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు పిసిసి అధ్యక్షురాలు వైస్ షర్మిలారెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాల మేరకు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం ఏర్పేడు మండలం పల్లంపేట గ్రామం నందు నిర్వహించడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి రాను రాను ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమానికి ప్రజల్లో విశేషమైనటువంటి స్పందన లభిస్తుందని రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన రెడ్డి, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, చరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

## ఒక చిన్న ప్రయత్నం - పెద్ద ప్రయోజనం
### - గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే




ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు మండలం కేంద్రంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల చియ్యవరం ఆవాస ప్రాంతం నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి మాట్లాడుతూ.. సురక్షితమైన జీవితానికి ఏడు సూత్రాలు కచ్చితంగా పాటించాలని ముఖ్యమైన ఏడు సందర్భాలలో చేతులను సబ్బుతో కడుక్కోవడం అలవాటుగా చేసుకోవాలని గ్రామస్తులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్లకార్డులతో ఒక చిన్న ప్రయత్నం – పెద్ద ప్రయోజనం మన ఆరోగ్యం మన చేతుల్లో వంటి నినాదాలు చేస్తూ గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సుహాసిని, గంగారావు, రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## గుడిమల్లం పరశురామేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన డాక్టర్ జె ఉషారాణి



ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ రోజు డాక్టర్ జె.ఉషారాణి సీనియర్ మెడికల్ ఆఫీసర్ విజయవాడకు చెందిన వారు స్వామి వారి దర్శనార్థం విచ్చేశారు. వారికి ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి రామచంద్ర స్వాగత ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు...

# కార్మిక హక్కుల కోసం పోరాడుదాం - రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు - మురళి పిలుపు

- విద్యుత్ పోరాటానికి సిఐటియు మద్దతు
- ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి
- విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి – తిరుచానూరు




కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి తెలిపారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల పుత్తూరులో జరిగిన సిఐటియు జిల్లా 8 మహాసభలో పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. అందులో కార్మిక వర్గాన్ని జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని తీర్మానించినట్లు వెల్లడించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 13గంటలకు పెంచడం అన్యాయమని తెలిపారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేసే వరకు కార్మిక వర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి పేరుతో కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ మాత్రం అభివృద్ధి జరగడం లేదని అంత గ్రాఫిక్స్ మయం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడంతో గత నాలుగు నెలల నుంచి ఉద్యమాలు చేస్తున్నారని రాష్ట్రానికి ప్రధాన మంత్రి వస్తున్నారని సమ్మె చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి చేయడంతో కార్మికులు సమ్మెను వాయిదా వేశారన్నారు. 17వ తేదీ విద్యుత్ రంగ కార్మిక సమస్యలు వారు చేసే పోరాటానికి సిఐటియు మద్దతు ఇస్తుందన్నారు. తెలంగాణ తరహాలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని గుర్తు చేశారు...

# కార్మిక సమస్యల పై రాజీ లేని పోరాటాలు చేయాలి

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల పై సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టండి
### అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి రేణిగుంటలో సమితి సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట




శ్రీకాళహస్తి ఏఐటియుసి నియోజకవర్గ సమితి సమావేశం రేణిగుంట ఆఫీసు నందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, కేతరి రాధాకృష్ణ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు వైయస్ మణి పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కేతరి రాధాకృష్ణ మాట్లాడుతూ..రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీల్లో గత రెండు సంవత్సరాలుగా మరణించిన రిటైర్డ్ అయినటువంటి కార్మికులకుస్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసుకోవాలి 12వ పి.ఆర్సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలి 2011నుంచి జనగణ జరగనందున అలాగే ప్రాంతాల విస్తీర్ణ పెరిగినందున ఆయా మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీలో పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్య ను పెంచాలి డైలీ వేజ్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ గా తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూనే 'పర్మినెంట్ కార్మికులపెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి ప్రస్తుతం మున్సిపల్ కార్మికులకు సంబంధించినన్న బ్యాంకు ఖాతాలను బలవంతంగా యాక్సిస్ బ్యాంకులోకి మార్చాని అలాగే కార్మికుల పై ఒత్తిడి తెస్తున్న మున్సిపల్ కమిషనర్ల పై చర్యలు చేపట్టాలని ఏడో తేదీ 12వ నెల 2023న వాటి ప్రభుత్వాలలో జరిగిన మున్సిపల్ సమ్మె వివరణ ఒప్పందాలలో భాగంగా వర్క్స్ ఆఫ్ నేచర్ వంటి ప్రస్తుత పని చేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది స్కూల్ స్వీపర్స్ వారికి వేతనాలు పెంచాలి చెల్లింపులు చేపట్టాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టాలని 44 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను 44 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్, కార్యదర్శి తొండు మల్లికార్జున్, సమితి సభ్యులు తొన్నటి రమేష్, రేణిగుంట పంచాయతీ సభ్యులు రమణ భవన నిర్మాణ కార్మికులు సెల్వ ఆటో యూనియన్ నాయకులు పాండు సివిల్ సప్లై యూనియన్ నాయకులు బాలాజీ స్ట్రీట్ వెండర్స్ నాయకులు జనార్దన్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శశికళ తదితరులు పాల్గొన్నారు...

# మురుగునీటి నిల్వతో ప్రజల అవస్థలు

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం



నాగలాపురం మేజర్ పంచాయతీలోని వినోబా నగర్ గ్రామంలో మూడవ వీధి ఆనుకొని ప్రభుత్వ ఖాళీ మైదానం ఉంది. ఇందులో పంచాయతీ తాగునీటి బోరు, పశువుల తాగునీటి తొట్టి, సమీపంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనం నిర్మించి ఉన్నారు. తాగునీటి బోరు పశువుల తొట్టి చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. ఇటీవల సిమెంటు రోడ్డు వేశారు కానీ తాగునీటి బోరు వద్ద నిలిచే వర్షపు నీరు వెళ్లడానికి పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పంచాయతీలో పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. మురుగు నీటిలో పేడ దిబ్బలు ఉండడంవల్ల దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి బోరు చుట్టు నిల్వ ఉన్న మురుగు నీరు వెలుపలికి వెళ్లేందుకు తగు చర్యలు తీసుకుని, ప్రజలు సీజనల్ వ్యాధుల భారీ నుండి రక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కల్తీ మద్యంపై రోడ్డెక్కిన వైఎస్ఆర్సీపీ నేతలు

- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- మద్యం కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు చేయాలి
- పెద్దిరెడ్డి, భూమనలతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



కల్తీ మద్యంపై వైఎస్ఆర్సీపీ నేతలు రోడ్డెక్కారు.. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. మద్యం కుంభ కోణం పై సీబీఐ దర్యాప్తు చేయాలి.. మాజీ మంత్రి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమనలతో పాటు జిల్లా వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు హాజరయ్యారు. " కల్తీని ప్రశ్నిస్తే ఉలుకు.. నిలదీసే వైసీపీ అంటే బాబుకు వణుకు.. ప్రభుత్వమే మద్యం దొంగ.. కూటమి పాలనలో సత్యానికి ముసుగు.. సమాజానికి చేటు.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తిరుపతి జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యనేతలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు తరలి రావడంతో వారి వెంట వచ్చిన జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు తరలివచ్చారు.

# చంద్రగిరి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి...

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం నరసింగాపురం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని, ఇతను తెలుపు రంగు షర్టు ధరించి,షర్ట్ పై బ్లూ మరియు రెడ్ కలర్లు గీతలు ఉన్నాయి.రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓజిలి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**-ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ**

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి :-

తిరుపతి జిల్లా ఓజిలి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మండల అభివృద్ధి అధికారి ఎం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన సులూరుపేట శాసనసభ్యులు నెలవల విజయ్ శ్రీకి తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు గజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కంకణాల వరప్రసాద్ నాయుడు కురుగొండ పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య తిరుపతి బీసీ సెల్ పార్లమెంట్ ఆర్గనైజర్ పాడి వెంకటసుబ్బయ్య పాదర్తి ప్రకాష్ నాయుడు శాసనసభ్యులకు శాలువాలు కప్పి స్వాగతం పలికారు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక గురించి శాసనసభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం పేద ప్రజల కోసం ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్న తరుణంలో సతమతం అవుతున్న ప్రజలకు బాసటగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా అన్ని శాఖల అధికారులు నుంచి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు అర్జీ ఇచ్చిన అర్జీ దారులని కి మీ సమస్య వెంటనే పరిష్కారం అవుతుందని శాసనసభ్యులు విజయశ్రీ భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బి రవీందర్ రెడ్డి,సుబ్బారెడ్డి తాసిల్దార్ నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ కాటూరి కోటి యాదవ్ జిల్లా మైనార్టీ సెల్



ఎస్కే ఖలీల్ పవిత్ర రెడ్డి సుబ్రహ్మణ్యం రాజు ఈఓఆర్డి రేణుక అన్ని పంచాయతీల కార్యదర్శులు రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారి కుర్ర శ్రీకాంత్ ప్రభుత్వ ఆయా శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ పై వాహన అవగాహన కార్యక్రమాలు

**-రవాణా శాఖ ఆధ్వర్యంలో 16వ తేదీ వాహన ర్యాలీలు, వాహనాల ప్రదర్శనలు**
**-జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాల మేరకు, జిల్లా యాజమాన్య సూచనల ప్రకారం సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కార్యాచరణ పథకాన్ని తిరుపతి జిల్లాలోని రవాణా శాఖ 16వ తేదీ నిర్వహించు ఈ కార్యక్రమంలో వాహన ర్యాలీలు మరియు వాహనాల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోమొబైల్ డీలర్లు, రవాణా సంస్థలు, వాహన కొనుగోదారులు పాల్గొనాలని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని రవాణా శాఖ అధికారులు నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశించారు. తిరుపతిలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో పలు రకాల వాహనాలతో తగ్గిన ధరల ప్రదర్శనతో వాహన ప్రదర్శన, స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా రవాణా శాఖ అధికారులకి ఆదేశాలు ఇచ్చామన్నారు. జీఎస్టీ తగ్గిన తర్వాత సవరించబడిన ధరలను ఆటో మొబైల్ డీలర్లు అందరూ ప్రదర్శించాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ గూడూరులో ప్రోస్థాహిత్ 2025

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్




తిరుపతి జిల్లా గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ రోజు విద్యార్థులలో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, మరియు పరిశోధనాత్మక దృక్పథాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మినీ ప్రాజెక్ట్ ఎక్స్పో పోటీ నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్పో లో వివిధ కళాశాల నుంచి నారాయణ ఇంజనీరింగ్ కళాశాల నుంచి 1800 మంది విద్యార్థులు పాల్గొని 480 ప్రాజెక్ట్స్ పెట్టారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్పో కి ముఖ్య అతిధిగా పి.కె.కృష్ణ ప్రసాద్ జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ డి.ఎస్.ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కృష్ణ ప్రసాద్ విద్యార్థులుతో మాట్లాడుతూ..పలు ప్రాజెక్ట్స్ గురించి తెలియజేస్తూ వారిని ఇంకా కొత్త ప్రాజెక్ట్స్ చేసేట్లు ప్రోత్సహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రవి ప్రసాద్ విద్యార్థులతో ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. డీన్ డా.విశ్వక్సేన రెడ్డి ఈ కార్యక్రమం విద్యార్థులకు పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకునే అవకాశం కల్పించడమే కాకుండా కొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తుందని తెలియజేసారు. డైరెక్టర్ డా.దత్తాత్రేయ శర్మ, కృష్ణ ప్రసాద్ ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ ప్రోగ్రాంలో విద్యార్థులకు అవసరమైనటువంటి ఏర్పాట్లు మరియు సౌకర్యాలు నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ప్రాజెక్ట్ ఎక్స్పో కన్వీనర్ శివకుమార్, ఏవో.కొండారెడ్డి మరియు కళాశాల సిబ్బంది ఏర్పాటు చేశారు...

# ఆడశిశువునుకాపాడుకుందాం-సృష్టిని రక్షించుకుందాం...!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ ఆదేశాల మేరకు డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ చంద్రగిరి మండలం, నరసింగా పురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆడ శిశు వు ను కాపాడుకుందాం సృష్టి ని రక్షించు కుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని ఈ చట్టాన్ని స్కానింగ్ కేంద్రాలన్ని అమలు చేయాలని అన్నారు. లింగ వివక్షత కూడదని సృష్టి కి స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమని తెలిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలిరెడ్డిపాలెం సచివాలయం ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.సాయి ప్రసాద్ బుధవారం నాడు బాలిరెడ్డిపాలెం సచివాలయాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సిబ్బంది తప్పనిసరిగా హాజరు పట్టిక నందు నమోదు చేయాలని తెలిపారు.ఏమైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సంబంధిత పంచాయతీ కార్యదర్శి వారికి తెలియజేసి మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేసి వెళ్ళవలసిందిగా తెలిపారు. సచివాలయానికి సంబంధించిన పలు రిజిస్టర్లు,రికార్డులు వెరిఫై చేశారు.సచివాలయానికి వస్తున్నటువంటి ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని ఎటువంటి అవినీతి,అలక్ష్యం వహించకుండా పనిచేయాలని పని పట్ల శ్రద్ధ వహించాలని మండలాన్ని జిల్లా పరిధిలో ప్రధమ స్థానానికి తీసుకురావాలని సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి రమేష్ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# నాగలాపురం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చోరీయత్నం

## గోడకు కన్నం వేసి బ్యాంకులో ప్రవేశించిన దొంగలు





నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం

తిరుపతి జిల్లా నాగలాపురం టౌన్‌లోని పుత్తూరు–నాగలాపురం మెయిన్ రోడ్డుకు సమీపంలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మంగళవారం రాత్రి పదిన్నర గంటలకు దొంగతనం ప్రయత్నం జరిగింది. దొంగలు బ్యాంక్ వెనుక సిమెంట్ గోడాన్ షట్టర్ తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి, గోడకు కన్నం వేసి బ్యాంక్ లోపలికి చొరబడ్డారు. అక్కడ మేనేజర్ రూమ్‌లోని అలారం స్విచ్‌లను పగలగొట్టి, లాకర్ రూమ్ ఇనుప తలుపు పగలగొట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఆ తరువాత బ్యాంకు సీసీటీవీ డి.వి.ఆర్ బాక్స్‌లు మరియు హార్డ్‌డిస్క్‌లను తమ వెంట తీసుకుని పారిపోయారు. ఈ దొంగతనానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌లో ఇద్దరు గుర్తు తెలియని దొంగలు స్పష్టంగా కనిపిస్తున్నారు. సదరు దొంగలను ఎవరైనా గుర్తించినా లేదా వారికి సంబంధించిన ఏవైనా విశ్వసనీయ సమాచారం ఉన్నా, దయచేసి వెంటనే నాగలాపురం పోలీసు స్టేషన్ లేదా సమీపంలోని పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని సత్యవేడు సిఐ మురళి కోరారు. సమాచారం అందజేసే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

**చోరీ విషయం తెలిసిందిలా....:** యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగ మునీంద్ర నాయక్ ప్రతిరోజు లాగే యధావిధిగా బ్యాంకు సమయానికి తమ సిబ్బందితోపాటు బుధవారం ఉదయం బ్యాంకు తాళాలు తీశారు. లోనికి ప్రవేశించిన తర్వాత దొంగలు చోరీకి పాల్పడ్డారన్న విషయం గుర్తించారు. వెంటనే పోలీసులకు, బ్యాంకు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు.

బ్యాంకు ఉన్నతాధికారులు, పుత్తూరు డిఎస్పి, సత్యవేడు ఎస్సై రామస్వామి, స్థానిక ఏఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం తిరుపతి నుండి క్లూస్ టీం బృందం, డాగ్ స్క్వాడ్ వచ్చి తనిఖీలు చేశారు. చోరీ విషయం నాగలాపురం పట్టణంలో దావానలంలా వ్యాపించింది. బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకులో నగలు తాకట్టు పెట్టిన వారు బ్యాంకు వద్ద బ్యాంకు అధికారులను, పోలీసులను చోరీ విషయమై అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు మేనేజర్ బ్యాంకు లో ఎలాంటి ఆస్తి నష్టంగాని, చోరీ గాని జరగలేదని చెప్పడంతో ఖాతాదారులు ఊపిరి పీల్చుకున్నారు. చోరీకి సంబంధించిన వారి వివరాలు తెలిస్తే... సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సెల్ నంబర్ 9440796766, నాగలాపురం ఎస్ఐ సెల్ నంబర్ 9440900726 కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# వదలమంటే పాముకి కోపం కరవమంటే కప్పది శాపం లా

**- ఓజిలి పంచాయతీ కార్యదర్శి పరిస్థితి దయనీయం**
**- టిడిపి వైఎస్ఆర్సిపి నాయకుల మధ్య సతమతం అవుతున్న పంచాయతీ కార్యదర్శి**

ప్రజా భూమి ప్రతినిధి – ఓజిలి :



మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కూడలిలో అనేకమంది చిరు వ్యాపారులు రోడ్డుపై ఆక్రమణలు చేసి దుకాణాలు వేసుకున్నారు. రహదారి ఇరువైపులా అక్రమంగా కొనసాగుతున్న ఈ వ్యాపారాల వల్ల వాహనాలకు ప్రయాణం కష్టసాధ్యమై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి..ఈ సమస్యపై ప్రజా భూమి పత్రిక అక్టోబర్ 9న వార్త ప్రచురించగా అధికారులు



వెంటనే స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి ద్వారా సంబంధిత దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోపే ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే, ఈ చర్యతో రాజకీయ రంగు ఎక్కింది. అధికార తెలుగు తమ్ముళ్లు, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల మధ్య మాటల యుద్ధం చెలరేగింది. ఇరువర్గాల ఒత్తిళ్లతో పంచాయతీ కార్యదర్శి రెండు వైపులా ఇరుక్కుపోయి సతమతమవుతున్నారు..స్థానిక ప్రజల మాటల్లో వదలమంటే పాముకి కోపం, కరవమంటే కప్పది శాపం లా పంచాయతీ కార్యదర్శి పరిస్థితి మారింది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీసిటీ-డానియెలి పరిశ్రమకు పలు అవార్డులు





ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ నిర్వహించిన "చాప్టర్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్స్ పోటీలలో అత్యున్నత నాణ్యత పనితీరుకు గాను శ్రీసిటీ లోని డానియెలి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నాలుగు గోల్డ్ అవార్డులు, ఒక సిల్వర్ అవార్డును గెలుచుకుంది. దీంతో పాటు విశిష్ట నాయకత్వ ప్రతిభకు గాను డానియెలి కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావుకు "ట్రాన్స్‌ఫార్మేషనల్ లీడర్‌షిప్ అవార్డు" ప్రదానం చేశారు. ఆయన సామర్థ్యం, దార్శనికత, పటిష్ట నాయకత్వ లక్షణాలకు గాను అవార్డు దక్కింది. ఇది శ్రీసిటీకి గర్వకారణం అని వ్యాఖ్యానించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, డానియలి యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంచి ఆవిష్కరణలు, నాయకత్వాన్ని పెంపొందిస్తున్న శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు ఇది అద్దం పడుతోంది అన్నారు. ఇటలీకి చెందిన ప్రపంచ ప్రఖ్యాత డానియెలి గ్రూప్ కు చెందిన శ్రీసిటీ లోని డానియెలి ఇండియా కంపెనీ అధిక నాణ్యతతో కూడిన స్టీల్ ప్లాంట్ మెషినరీ, రోలింగ్ మిల్స్ వంటి పరికరాలను తయారు చేస్తోంది. భారతదేశ పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విజయంతో శ్రీసిటీ ప్రాంతం వినూత్న పారిశ్రామిక ఆవిష్కరణ, నాయకత్వ కేంద్రంగా ఎదుగుతోందని స్పష్టం చేస్తోంది.

# అంతరించిపోతున్న జీడి చెట్లు

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలో ప్రకృతిహౌసమతుల్యతను కాపాడే జీడి మామిడి తోటలు కనుమరుగు అవుతున్నాయి. గూడూరు డివిజన్ పరిధిలోని కోట, వాకాడు, చిల్లకూరు, ముత్తుకూరు, మండలాల్లో వేలాది ఎకరాల్లో విస్తారంగా జీడి మామిడి తోటలు ఉండేవి. ప్రస్తుతం కోట మండల పరిధిలో జీడి మామిడి తోటలు కనుమరుగు అవుతున్నాయి . అత్యధిక ప్రోటీన్స్ కలిగిన జీడి మామిడి గింజలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి నెలకొంది. కోట మండల పరిధిలోని సముద్ర తీర గ్రామాలైన గ్రామాలలో సహజ సిద్ధంగా ఏర్పడి ఉన్న సొనకాలవలు ద్వారా లభించే నీటితో జీడి మామిడి పంట సులభంగా పండేది. ప్రకృతిలో మార్పులు ప్రజల జీవనశైలిలో ఏర్పడిన మార్పులు కారణంగా జీడి మామిడి పంట సాగు చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో జీడి మామిడి తోటలు కనుమరుగు అవుతున్నాయి. జీడి మామిడి పండ్లు మరియు గింజలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. మానవాళికి ఎంతో ప్రయోజనకరమైన జీడి మామిడి పంటహౌసాగు పై రైతులకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వ శాఖలు వైఫల్యం చెందాయి .హౌ అదేవిధంగా జీడి మామిడి గింజలు ప్రాసెసింగ్ చేసే అవకాశం స్థానికంగా లేకపోవడం మరియు సరైన మార్కెటింగ్ పిధివిధానాలు లేకపోవడంతోహౌరైతులు జీడి మామిడి పంట సాగు పై మక్కువ చూపటం లేదు. జీడి మామిడి అనుబంధ పరిశ్రమలు లేకపోవడంతో జీడి మామిడి పంట గిట్టుబాటు కావడం లేదని గతంలో మా జీడి మామిడి పంట సాగు చేస్తున్న వారు కూడా ప్రస్తుతం జీడి మామిడి పంట బదులు వేరుశనగ సాగుకు మక్కువ చూపుతున్నారు.హౌ దీంతో నూతనంగా జీడి మామిడి చెట్లు పెంపకం జరక్క పోవడంతో గతంలో ఉండిన జీడి మామిడి చెట్లు అంతరించిపోతూ ఉండడంతో ఈ ప్రాంతంలో పర్యావరణహౌసమతుల్యత పై కూడా ప్రభావం ఏర్పడుతుందని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో జీడి మామిడి తోటల పెంపకం చేపట్టాలి అనికోట మండల పరిధిలోనిహౌ సముద్రతీరా ప్రాంతాల్లో ఉన్న అటవీ భూముల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో జీడి మామిడి తోటల పెంపకం చేపట్టి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని చుట్టూ పక్కల గ్రామస్తులు, పకృతి ప్రేమికులు కోరుకుంటున్నారు...

# భూ సమస్యలను తాసిల్దార్ పరిష్కరించడం లేదు : బాధితురాలు వజ్జ రమణమ్మ

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:-


సర్వే చేయమంటే చేయరు, భూములకు హద్దులు చూపించరు, పాసు పుస్తకం కావాలన్నా! మ్యూటషన్ చేయాలన్న నెలలుకాలంగా కార్యాలయం చుట్టూ తిరగాల్సి ఉంది. భూ రికార్డులను తారుమారు చేస్తున్నారు నిరుపేదలకు తాసిల్దార్ కార్యాలయంలో ఏ మాత్రం న్యాయం జరగటం లేదని ఎందరో నిరుపేదలు ఎమ్మెల్యే ఎదుట వారి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రజల సమస్యల కోసం" పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని ఓజిలి మండల కేంద్రంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వారి సమస్యలను ఎమ్మెల్యే కు సమర్పించారు. ప్రధానంగా సమర్పించిన ఫిర్యాదులలో భూ సంబంధ సమస్యలే అత్యధికంగా ఉన్నాయి. త్రాగునీటి సమస్య, గృహ నిర్మాణం వంటి అవసరాలు తీర్చాలని ఫిర్యాదులు చేశారు. ప్రతి ఒక్కరి విన్నపాన్ని ఎమ్మెల్యే క్షునంగా పరిశీలించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అర్జీకి సంతృప్తికరమైన న్యాయం చేయాలని ప్రతి అధికారికి సూచించారు. స్వీకరించిన అర్జీలను సత్వర పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. రాజుపాలెం గ్రామానికి చెందిన వజ్జా. రమణమ్మ నాకున్న ప్రభుత్వ భూమి సర్వే చేసి హద్దులు చూపించమని మూడేళ్లుగా తిరుగుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 50 సెంట్లు భూమిని కొలవడానికి వీఆర్వో, తాసిల్దార్ 50వేల రూపాయలు లంచంగా అడిగారని, ఇవ్వని కారణంతో నా భూమి రికార్డు తారుమారు చేసి బండ్ల బాటగా వన్ బి లో మార్చేశారని ఎమ్మెల్యేకి వివరించారు. ఎస్సీ కులస్తులంటే ఫిర్యాదు స్వీకరించడానికి లోనికి కూడా రానివ్వకుండా వివక్ష చూపుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా కురుగొండ గ్రామంలో ఎస్టి కులస్తులు



భూ సమస్యపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాభివృద్ధి, కుటుంబ సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ విజయ నాయుడు, కురుగొండ పిఎసిఎస్ చైర్మన్ దారా అంకయ్య, ఎంపీడీవో నారాయణరెడ్డి, తాసిల్దార్, కార్యదర్శి, వీఆర్వో లు, వెలుగు, ఎన్ఆర్ఇజేసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# 'ప్రజాభూమి' కథనాలకు అటవీశాఖ అలర్ట్

- ఎఫ్ఆర్వో జగదీష్ చంద్రప్రసాద్‌పై వేగవంతమైన విచారణ
- రంగంలోకి ఫ్లైయింగ్ స్క్వాడ్ కమిటీ
- విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామన్న క్యురేటర్ సెల్వం




ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి – తిరుపతి

'ప్రజాభూమి ఎఫెక్ట్'తో తిరుపతి అటవీశాఖలో ప్రకంపనలు సృష్టమయ్యాయి. "జూ పార్కులో మూగజీవుల ఆహారంలో అవకతవకలు" "సస్పెన్స్ లతో సాగిన అటవీ అధికారి కెరియర్" వంటి వరుస కథనాలతో స్పందించిన అటవీశాఖ ఉన్నతాధికారులు ఎఫ్ఆర్వో జగదీష్ చంద్రప్రసాద్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ వేగవంతం చేశారు. అటవీశాఖ ఫ్లైయింగ్ స్క్వాడ్ డిఎఫ్వో రామకొండారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ కమిటీని నియమించారు. కమిటీ ఇప్పటికే పలుకోనాల్లో విచారణ వేగవంతం చేసినట్లు సమాచారం. విచారణ అధికారులు కొంతమంది జూ అధికారులు, సిబ్బంది, తదితర విభాగాల నుంచి వివరణలను కూడా కమిటీ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. క్యురేటర్ సెల్వం ను వివరణ కోరగా.. విచారణ సమగ్రంగా కొనసాగుతోంది. పూర్తి వివరాలు దర్యాప్తు పూర్తయ్యాక అధికారికంగా వెల్లడిస్తాం. ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు.'ప్రజాభూమి' కథనాల ప్రభావంతో ఇప్పుడు జూ పార్క్‌లోని అధికార వర్గాల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటివరకు మౌనం వహించిన అధికారులు ఇప్పుడు రికార్డులు సవరించుకునే ప్రయత్నం చేస్తున్నారనే చర్చలు గాలిలో వినిపిస్తున్నాయి. తిరుపతి ప్రజలు మూగజీవుల ఆహారంలో అవకతవకలు జరగడం ఘోరమైన చర్య అని, ఈ విచారణ పూర్తి అయ్యేంతవరకు ఎఫ్ఆర్ఓ జగదీష్ చంద్ర ప్రసాద్ విధుల నుంచి దూరంగా ఉంచాలని, ఆయన విధుల్లో నే కొనసాగితే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని ఆయనను విధులనుంచి దూరంగా ఉంచి నిజాలను వెలికి తీయాలని అటు అటవీ శాఖ సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

# 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హోమ మహోత్సవాలు

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి(తిరుమల)



పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోక కల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వర స్వామివారి ఆలయంలో అక్టోబరు 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హోమ మహోత్సవాలు జరుగనున్నాయి. అక్టోబరు 22వ తేదీన హోమ మహోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. అక్టోబరు 22 నుంచి 23వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హోమం, అక్టోబరు 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామి వారి హోమం, అక్టోబరు 27న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హోమం, అక్టోబరు 28న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. అదేవిధంగా అక్టోబరు 29న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, అక్టోబరు 30 నుంచి నవంబరు 7వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారి హోమం(చండీహోమం), నవంబరు 8 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం), నవంబరు 19న ధర్మశాస్త్ర హోమం, నవంబరు 20న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హోమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హోమాల్లో భాగంగా అక్టోబరు 27న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 18న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక్కో కల్యాణంలో పాల్గొనవచ్చు.

**హోమ మహోత్సవాలకు విశేష ఆదరణ**

శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హోమ మహోత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హోమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హోమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హోమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హోమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

# నేదురుమల్లి హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి – కోట

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో నిరసనగా వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాభిప్రాయ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా కోట మండలం నెల్లూరుపల్లె కొత్తపాలెం గ్రామంలో వైసీపీ యువనాయకుడు నేదురుమల్లి హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ విచ్చేశారు. విచ్చేసిన ఎమ్మెల్సీకి బాణా సంచా పూలమాలలు శాలువాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ..వైసిపి ప్రభుత్వంలో పేద విద్యార్థులు విద్యను అభ్యసించే అవకాశం కల్పించి పేద ప్రజలు ఉచితంగా వైద్యం అందిస్తున్న మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో పేద విద్యార్థులకు చదువులు దూరం చేయాలనే దుర్బుద్ధి కలిగి ప్రైవేటీకరణ చేస్తుందని ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించి నిరసన తెలియజేస్తూ సంతకాల రూపంలో రాష్ట్ర గవర్నర్ కు తెలియజేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రయత్నంలో మొదటి సంవత్సరం తల్లికి వందనం అమలు చేయడంలో విఫలమయిందని ప్రజలు తిరగబడతారని విధిలేని పరిస్థితుల్లో రెండవ సంవత్సరంలో అమలు చేసిందని అన్నారు. ఆ పథకంలో రెండు వేల రూపాయలు కోత విధించారని ఆ డబ్బు కలెక్టర్ నిధుల్లో ఉంచి పాఠశాలల అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ నిధులు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని అన్నారు. ప్రజలను నమ్మించడం మభ్యపెట్టడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పరిపాటిగా మారిందని ప్రజలు తప్పక తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా కోట మాజీ జడ్పీటీసీ సభ్యులు ఉప్పల



ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులకు యూరియా అందించలేని కూటమి ప్రభుత్వం పంటలకు యూరియా వాడితే ప్రజలు రోగాల భారినపడే ప్రమాదం ఉందని అందుకే తక్కువ మోతాదులో యూరియా వాడాలని ప్రజలను రైతులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను చేస్తున్నా మోసాలను గ్రహించి బుద్ధి చెప్పాలని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పలగాటి.సంపత్ రెడ్డి, సర్పంచ్ బందిల.ప్రసన్న, చెంచు రాఘవరెడ్డి, దేవారెడ్డి నాగర్ రెడ్డి, నరమాల రమణయ్య, పామల.సురేంద్ర, కనుపూరు జగదీష్, కందల.రాధా కృష్ణారెడ్డి, గాలి.రాజగోపాల్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు...

# 205 జాతీయ రహదారులు భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి
తిరుపతి కలెక్టరేట్ :



205 జాతీయ రహదారులకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో



కాన్ఫరెన్స్ హాలు నందు జాతీయ రహదారులకు పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై తిరుపతి, చెన్నై నేషనల్ హైవే పి డి లు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 205 జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్న మల్లవరం, పుత్తూరు తిరుచానూరు, తూకివాకం, గాజుల మాండ్యం, వడమాలపేట మండలాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ రహదారులు పి డి లు, రెవెన్యూ అధికారులతో కలిసి జాతీయ రహదారుల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పిడి చెన్నై రవీంద్రరావు, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్, తాసిల్దార్ లు, వీఆర్వోలు, జాతీయ రహదారుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనాథ క్లినిక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## 150 మందికి పైగా రక్తదానం డీఎస్పీ గీతా కుమారి ప్రత్యేక ఆకర్షణ

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్




తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని శ్రీనాథ క్లినిక్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15వ తేదీన నిర్వహించిన రక్తదాన శిబిరం ఘనవిజయం సాధించింది. ఈ శిబిరంలో 150 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రత్యేకంగా శిబిరండా.నాగిశెట్టి.ధర్మతేజ తల్లి నాగిశెట్టి.విద్యలత 91వ పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహించబడింది. ఈ శిబిరానికి గూడూరు డీఎస్పీ గీతా కుమారి ముఖ్య అతిథిగా హాజరై రక్తదానానికిప్రోత్సాహం కలిగిస్తూ ప్రజలకు ఉద్బోధన ప్రసంగం ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ.. రక్తదానం చేయడం మనిషి చేయగలిగే గొప్ప సేవలలో ఒకటి. మనం రక్తం ఇచ్చిన వారిని ఎప్పటికీ చూడకపోయినావారి జీవితాల్లో వెలుగు నింపగలగటం ఓ ఆశ్చర్యకరమైన విషయం అన్నారు.

**ఆరోగ్యంపై అవగాహన ధూమపానం, మద్యం దూరం.**

ఈ సందర్భంగా పలువురు వైద్యులు ప్రజలకు ఆరోగ్యం పై సూచనలు చేశారు. ధూమపానం, మద్యం వంటి వ్యసనాల వల్ల అనేక రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే మంచి ఆరోగ్యాన్ని కోరే ప్రతి ఒక్కరూ ఈ అలవాట్లను దూరం పెట్టాలి. రక్తదానం చేయడం వల్ల శరీరానికి మేలు కూడా జరుగుతుంది అని వారు పేర్కొన్నారు. క్లినిక్ సిబ్బంది సమిష్టి కృషి – శిబిరం విజయవంతం. డా.ధర్మతేజ మాట్లాడుతూ..ఈ శిబిరం విజయవంతం కావడానికి మా సిబ్బంది పుష్కర్, మనోజ్, అభినవ్, హినా, సురేష్, వంశీ, సాంకేతిక నిపుణులు అందరి కృషి విలువైనది. వారి సహకారం లేకుండా ఈ కార్యం సాధ్యం కాదని తెలిపారు...

# శ్రీవారిని దర్శించుకున్న శ్రీకనియూరు మఠాధిపతి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

ఉడిపిలోని శ్రీకనియూరు మఠాధిపతి శ్రీ విద్యా విద్యావల్లభ తీర్థ స్వామీజీ బుధవారం తన శిష్యులతో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆయనకు ఆలయ ప్రధాన ద్వారం వద్ద టిటిడి కార్యనిర్వాహక అధికారి అనిల్ కుమార్ సింఘాల్ ఆలయ పూజారులు ఆలయ స్వాగతం పలికారు.వారి వెంట పేష్కార్ శ్రీరామకృష్ణ, బొక్కసం ఇంచార్జ్ గురురాజారావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసును సీబీఐకి అప్పగించాలి -వైఎస్ఆర్సీపీ

ప్రజా భూమి ప్రతినిధి – తిరుపతి



నకిలీ మద్యం కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని తిరుపతిలో ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహనారెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి సమక్షంలో పలువురు. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సమన్వయ కర్తలు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం తో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నది అని సిట్ దర్యాప్తు కూటమి ప్రభుత్వం కు సానుకూలంగా ఉన్నది. వైఎస్ఆర్సీపీ పార్టీ తరుపున తమ డిమాండ్ ఈ కేసును సీబీఐకి అప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

# గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం ఎంపీడీవో ఆధ్వర్యంలో జరుగుమల్లి గ్రామ పంచాయతీ ఎంపీపీ స్కూల్ నందు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే అక్టోబర్ 15 కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జరుగుమల్లి పంచాయతీ కార్యదర్శి, స్కూల్ పిల్లలు, టీచర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...



# మట్టిలో మాణిక్యం

## మెగా డీఎస్సీలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నరసింహ



ప్రజాభూమి ప్రతినిధి–రాపూరు:ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ విభాగం లో ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్షల్లో పట్టణం లోనే కొత్త హరిజనవాడకు చెందిన దమాయి రమణయ్య,రత్నమ్మ దంపతుల కుమారుడు దమాయి నరసింహ ఉత్తమ ప్రతిభ కనపరిచి ఉపాధ్యాయునిగా కొలువుదిరినారు.ఆయన చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి చదివి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయుని కొలువు సాధించడం తో సాధించాడు. తల్లిదండ్రులు,స్నేహితులు,పట్టణ ప్రజలందరూ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.అయన భవిష్యత్ లో నరసింహ మరెన్నో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

# నన్నయలో ఘనంగా ఆహార్ మహెూత్సవ్

## గోదావరి రుచులు అభిరుచులకు నన్నయ వేదిక

## వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార్ మహెూత్సవ్ 2025 కార్యక్రమాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ప్రారంభించారు. బుధవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఆహార్ మహెూత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరయ్యారు. ఎన్.సి.సి. విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి కన్వెన్షన్ సెంటర్ పై నుండి మెగా బ్యానర్ ను వీసీ ఆవిష్కరించారు. కన్వెన్షన్ సెంటర్ లో నన్నయ విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమై చక్కని అనుబంధాలు, అభిరుచులకు వేదికైన గోదావరి జిల్లాల ప్రాశస్త్యాన్ని తెలియజెప్పేలా, ఈ ప్రాంత ప్రజల వంటకాల గొప్పతనాన్ని ఇనుమడింప చేయడానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల ఆహార్ మహెూత్సవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా 14వ తేదీన క్విజ్, డిబేట్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ వంటి అకడమిక్ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. అక్టోబర్ 16 ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆహార్ మహెూత్సవ్ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించామని, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుండి సిబ్బంది, విద్యార్థులు కుటుంబ సభ్యులు, స్నేహితులు అందరూ దీనిలో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. 15వ తేదీన తూర్పుగోదావరి జిల్లా ఆహార పదార్థాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసారని సాంప్రదాయ వంటకాలతో, విభిన్న రుచులతో సాల్స్ కనువిందు చేసాయని చెప్పారు. ఆధునిక జీవితంలో ప్రపంచీకరణ ప్రభావంతో ఆత్మీయతలు, అనుబంధాలు మాయమై సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని తరాల మధ్య సంబంధాన్ని చాటి చెప్పేందుకు చక్కని కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పిజ్జాలకు, బర్గర్లకు అలవాటుపడిన నోటికి అచ్చమైన ఆవకాయ వంటి సంప్రదాయ రుచులు తెలియడం లేదన్నారు. తూర్పుగోదావరి జిల్లా వాసులు వివిధ రకాల ఆహార పదార్థాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారని, నేడు(16వ తేదీ) పశ్చిమ గోదావరి జిల్లాల వాసులు ఆహార్ మహెూత్సవ్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా జిల్లా రోగనిరోధకత అధికారి కోమలి, కెమిస్ట్రీ లెక్చరర్ బి.బి.నలినీ, గైనకాలజిస్ట్ డాక్టర్ చందన పర్వత వర్ధిని, సత్యదేవ నర్సరీ యజమాని శ్రీలక్ష్మీ సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్. పుష్పలత హాజరై వివిధ కేటగిరిలలో ఆహార పదార్థాలను పరిశీలించారు. విజేతలకు గురువారం ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందిస్తారు. ఆహార్ మహెూత్సవ్ లో భాగస్వామ్యం అయిన అందరికీ యూనివర్సిటీ తరపున సర్టిఫికెట్లు అందిస్తారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, ప్రిన్సిపాల్ డా.పి. విజయనిర్మల, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య డి కళ్యాణి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.ఆర్.కె.రామచంద్ర, హైకోర్టు అడ్వకేట్ ఎ రాజేశ్వరరావు, పుల్లా చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశాలు నిర్వహణ పై అవగాహన సదస్సు.

## తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ గంధం సునీత

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా జడ్జి గారి ఛాంబరులో, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్పర్సన్ శ్రీమతి గంధం సునీత ఆధ్వర్యంలో అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశం మరియు ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో అండర్ ట్రయల్ ఖైదీలకు సంబంధించిన కేసుల దర్యాప్తు, చార్జీషీట్ల దాఖలు అంశాలపై పోలీసు అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సమీక్షా చర్చలు నిర్వహించారు. ఖైదీలకు బెయిల్, ష్యూరిటీలు సంబంధించి ఎదురవుతున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. సంబంధిత అధికారులకు తగిన సిఫార్సులు చేయడం జరిగింది. తదుపరి ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చేపడుతున్న కార్యక్రమాలు, బాధితుల పరిహార (విక్టిమ్ కాంపిన్సేషన్ ) కేసులపై కూడా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కె. జానీ బాషా, ఇన్ఛార్జ్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. పద్మ, తూర్పు గోదావరి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎం.బి.ఎన్. మురళీ కృష్ణ, కాకినాడ సీఐ ఆర్. రవికుమార్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా అదనపు ఎస్పీ ఎ.వి.ఆర్.పీ.బి. ప్రసాద్, గవర్నమెంట్ ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, తూర్పు గోదావరి జిల్లా డీఆర్ఓ టి . సీతారామమూర్తి, రాజమహేంద్రవరం సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ ఎస్. రాహుల్, స్పెషల్ మహిళా జైలు అధికారులు, జిల్లా సబ్ జైలు అధికారి, సంయుక్త తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి

## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



**ఉదయ్ పూర్ :** గ్లోబల్ డెస్టినేషన్ సెంటర్ లుగా తిరుపతి, విశాఖల అభివృద్ధితో పాటు త్వరలోనే ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశముందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండవ రోజు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రధానంగా తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థించారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండిపోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు కురిపించారు. కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య సహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# బురదజల్లడం ఈవీఎం ఎమ్మెల్యేకి అలవాటే

## ఎన్నికల్లోనూ ఇలాంటి ఆరోపణలు చేయడం తెల్సిందే

## నాపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం శోచనీయం

## నగరంలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు మితిమీరిపోతున్నాయి

## రాజమండ్రిని కళావిహీనంగా తయారుచేసారు

## మీడియా సమావేశంలో మాజీ ఎంపీ భరత్ వ్యాఖ్యలు




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆధారాల్లేని ఆరోపణలతో బురదజల్లడం ఈవీఎం ఎమ్మెల్యేకి అలవాటేనని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. ఎన్నికల ముందు కూడా 25శాతం కమీషన్ తీసుకున్నట్లు, ముడుపులు తీసుకున్నట్లు బురదజల్లుతూ కరపత్రాలు వేశారని ఆయన గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఎందుకు నిరూపించడం లేదని ఆయన ప్రశించారు బుధవారం భరత్ మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు పేపర్ మిల్లు వ్యవహారంలో కూడా తనకేదో సూటుకేసులు అందించారని అనడం శోచనీయమన్నారు. దమ్ముంటే అధరాలు బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేసారు. ఐదేళ్ల క్రితం ఆయన రూ 9వేలు వేతనం పెంచి అగ్రిమెంట్ చేసారని, మరి ఈవీఎం ఎమ్మెల్యే ఎన్నో ప్రగల్భాలు పలికి రూ 5800 అగ్రిమెంట్ చేసారని భరత్ వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి అయినా ఎక్కువ అగ్రిమెంట్ చేయాలి కదా అని ఆయన నిలదీసారు. ఎవరు మగాడని ఆయన అన్నారు. తొమ్మిదివేలకు అదనంగా ఒక్కరూపాయి అయినా ఒప్పందం చేస్తే శభాష్ అంటారు కదా, మరి 5800చేసి ఏవేవో కబుర్లు చెప్తే ఎలా అని భరత్ నిలదీశారు. ఇక ఆదిరెడ్డి అప్పారావు కూడా ఏదేదో మాట్లాడి, 50శాతం డిస్కౌంట్ అన్నారని, మరి ఇపుడు చేసిన అగ్రిమెంట్ ద్వారా మేనేజ్మెంట్ కి కోట్ల రూపాయలు మిగిల్చి సూటుకేసులు పట్టుకెళ్లినట్టు కాదా అని ఆయన వ్యాఖ్యానించారు. మోసం చేశానని తనపై అభాండాలు వేస్తున్నారని, నిజానికి రూ 6500అగ్రిమెంట్ చేస్తానంటే, అడ్డుకుని, అంతకంటే తక్కువకు అగ్రిమెంట్ చేయడం మోసం కాదా అని భరత్ నిలదీసారు. నేను ఆస్తులు ఏమీ కొనలేదని, ఉన్నవి అమ్ముకున్నాని భరత్ అన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయడానికి నాకు, ప్రభుత్వానికి, రాజకీయాలకు సంబంధం ఏమిటని భరత్ ప్రశ్నించారు. అది మేనేజ్మెంట్ పని అన్నారు. మరి మేనేజ్మెంట్ సూటుకేసులు వచ్చి నాకు ఇచ్చారా అన్నారు. అలాగే పరంపర మిల్లు యాజమాన్యం చేస్తే నాకు సంబంధం ఏమిటన్నారు. పరంపర వన్, పరంపర 2, కొర్ , నాన్ కోరు, టెంపరరీ పోస్టుల పర్మినెంట్ వంటివన్నీ కల్పి 324పోస్టులు 2014నుంచి 2024దాకా జరిగాయని, 2023దాకా ప్రవీణ్ చౌదరి టీఎన్టీయూసీ లీడర్ గానే తెలుగుదేశంలో ఉన్నాడని అయన గుర్తుచేసారు. 2023వరకు 324పోస్టుల్లో 270పోస్టులు ప్రవీణ్ చౌదరి టీడీపీలో ఉండగానే జరిగాయి కదా, అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అని భరత్ నిలదీశారు. అప్పుడు వాషింగ్ మెషిన్ లో కడిగి ఉన్నాడా అన్నారు. ప్రవీణ్ చౌదరి కి కొమ్ముకాయాల్సిన అవసరం నాకులేదన్నారు. టీఎన్టీయూసీ నుంచి 300,400మంది కార్మికులు వచ్చి కలిస్తే , కార్మికుల బలం వైసిపికి చేరుతుందని పార్టీలోకి తీసుకున్నానని ఆయన స్పష్టంచేసారు. అంతేకాని నేను సూటు కేసులు తీసుకున్నానని, నేను డబ్బులు తీసుకున్నానని మాట్లాడ్డం శోచనీయం. ఇలా మాట్లాడేముందు ఆధారాలు చూపించాలని భరత్ సవాల్ చేసారు. ఆచితూచి మాట్లాడ్డం నేర్చుకోవాలని అన్నారు. రాజమండ్రిలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు మితిమీరిపోతున్నాయని భరత్ ఆరోపించారు. సుబ్రహ్మణ్య మైదానంలో నిద్రపోతున్న వృద్ధునిపై దాడిచేసి బ్లేడ్లతో చెక్కేసారని ఆయన అన్నారు. ఇంతదారుణంగా రాజమండ్రిలో వ్యవస్థ పాడుచేసారని ఆయన మండిపడ్డారు. తన హయాంలో రాజమండ్రి ఎలా తయారుచేసాను, ఇప్పుడు ఎలా తయారవుతోంది అని ఆయన ప్రశ్నించారు. ఒక పక్క చెత్త శుభ్రం చేయరని, ఎక్కడ బడితే చెత్త కనిపిస్తోందని, వీధి దీపాలు వెలగవని, కళావిహీనంగా తయారుచేశారని భరత్ విమర్శించారు.

# మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## మాజీ ఎంపీ భరత్



ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైస్సార్ సిపి ఇచ్చిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ బుధవారం ఆవిష్కరించారు. మార్గాని ఎస్టేట్స్ లోని వైసిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కల్సి ఆయన బ్రోచర్ ఆవిష్కరిస్తూ, మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తి అని , అందుకే ప్రజలే కాపాడుకోవాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల తరపున పోరాడుతున్నారని అయితే ప్రజలు కూడా సంఘీభావం తెలుపుతూ సంతకాలు చేయాలని భరత్ కోరారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలని నినదించారు.

# దీపావళి రిటైజ్ షాపులపై దృష్టి సారించిన అధికార యంత్రాంగం...

## షాపు యజమానులకు సూచనలు సలహాలు ఇచ్చిన అధికారులు.



ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం లో దీపావళి రిటైల్ షాప్స్ పెట్టే స్థలం ను పరిశీలించిన కిర్లంపూడి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తాసిల్దార్ చిరంజీవి మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి హరికృష్ణ జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ కిర్లంపూడి ఎస్సై జి సతీష్ , ట్రైనీ ఎసై ఎం రాజు మరియు ఫైర్ ఆఫీసర్ శ్రీరాముడు ,రిటైల్ టెంపరరీ లైసెన్స్ హెూల్డర్స్ కు తగిన సూచనలు సలహాలు, తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి, షాపుకు షాపుకు మూడు మీటర్ల దూరం ఉంచాలని, ఫైర్ నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని వాటర్ డ్రమ్స్ , ఇసుక, ఫైర్ సేఫ్టీ గన్నులను పెట్టుకోవాలని సూచించారు. కొనుగోలు దారుల వాహనాల పార్కింగ్ గురించి ఇతర ప్రమాద నివారణ జాగ్రత్తలు ,సూచనలు, సలహాలు చేయడం జరిగింది.

# చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రస్తావించిన కేసు ఎన్టీఆర్ జిల్లాలో నమోదయింది

## జిల్లా ప్రాబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సి. హెచ్ లావణ్య



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

వార్తాపత్రికలో ప్రచురితమైన ఆరోపణల నేపథ్యంలో, చేల్లిభోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ప్రస్తావించిన కేసు ఎన్టీఆర్ జిల్లాలో నమోదైనదని గమనించగలరు. మద్యం సంబంధిత కేసులపై సమగ్ర విచారణ జరిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను ఇప్పటికే ఏర్పాటు చేసిన విషయం కూడా తెలియజేస్తున్నాము. అదనంగా, జిల్లాలోని అన్ని తెరిచి ఉన్న గోడౌన్లు, నిల్వ కేంద్రాలు మరియు అనుమానాస్పద ప్రాంగణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం జరుగుతోంది. నకిలీ మద్యం సరఫరా లేదా పంపిణీ జరగకుండా నిరోధించేందుకు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేశాము. అలాగే పార్శిల్ కార్యాలయాలు, ప్రైవేట్ రవాణా నిర్వాహకులు, ఏ ఎన్ ఎల్ పార్శిల్ సేవలు, రైల్వే పార్శిల్ కార్యాలయాలు బస్ డిపోలు వారానికోసారి తనిఖీ చేయ బడుతున్నాయి. ఈ నిరంతర నిఘా చర్యల ద్వారా తూర్పు గోదావరి జిల్లాలో అక్రమ మద్యం తరలింపులు ముందస్తుగా గుర్తించి, వాటిని వెంటనే అడ్డుకునేలా చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లాలో నిజమైన మరియు నాణ్యమైన మద్యం మాత్రమే అమ్మకానికి అందుబాటులో ఉండేలా కఠినమైన అమలు, పారదర్శక పర్యవేక్షణ మరియు నిరంతర నిఘాను కొనసాగించడంలో నిషేధ అండ్ ఎక్సైజ్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.

# నగరపాలక సంస్థ కమిషనర్ గా రాహుల్ మీనా బాధ్యతలు స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎంసి) కమిషనర్ గా రాహుల్ మీనా బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేస్తున్న రాహుల్ మీనాను రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కు కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆర్ఎంసి కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ అభయ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. పురవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సమస్యలుంటే తనను సంప్రదించాలని కోరారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. సాంకేతికత సాయంతో గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. అలాగే మునిసిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. అనంతరం పలువురు అధికారులు కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలియ చేసిన వారిలో అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వి. వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, ఈఈ మదర్సా అలీ, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, ఇతర ఆర్ ఎమ్ సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ని జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకం గా కలిసిన నూతన కమిషనర్ రాహుల్ మీనా

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్ రాహుల్ మీనా బుధవారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. నూతన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగరపాలక సంస్థ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సౌకర్యాల మెరుగుదల, శానిటేషన్ మరియు మౌలిక సదుపాయాల బలోపేతం వంటి అంశాలపై ఇరువురూ చర్చించారు. అలాగే జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ని కూడా రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మేన మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకి మొక్కను అందజేశారు



# మెప్మా ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఆదేశాల మేరకు, తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. కనకరాజు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైటీసీ ప్రాంగణంలో "గ్లోబల్ హ్యాండ్ వాష్ డే" కార్యక్రమం (ప్రమోట్ ది థీమ్ – "బి ఏ హ్యాండవాషింగ్ హీరో) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బందికి చేతుల పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. కనకరాజు మాట్లాడుతూ, వివిధ రకాల అంటువ్యాధుల నుండి మనం, మన కుటుంబ సభ్యులు రక్షించుకోవాలంటే రోజువారీ జీవితంలో చేతులు శుభ్రంగా కడుక్కోవడం అత్యంత అవసరమని తెలిపారు. కరోనా సమయంలో చేతుల పరిశుభ్రత పాటించడం వలన చాలా వరకు కరోనా వ్యాప్తిని నివారించగలిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హ్యాండ్‌వాష్ యొక్క 8 విధానాలను ప్రదర్శిస్తూ, సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం పై సిబ్బందికి ప్రాక్టికల్ ప్రదర్శనలో మహిళా స్వయం సహాయక సంఘాల ఇవ్వబడింది. ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. కనకరాజు మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యం మన చేతుల పరిశుభ్రత వలన కుటుంబమంతా, మన సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా టెక్నికల్ ఎక్స్పర్ట్స్ ఫణికుమార్, శ్రీదేవి, రాజమహేంద్రవరం సిటీ మిషన్ మేనేజర్ రామలక్ష్మి, సాయి కుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, పట్టణ సమాఖ్య పదాధికారులు మరియు రిసోర్స్ పర్సన్ ల పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ని జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకం గా కలిసిన నూతన కమిషనర్‌రాహుల్ మీనా



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్ రాహుల్ మీనా బుధవారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగరపాలక సంస్థ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సౌకర్యాల మెరుగుదల, శానిటేషన్ మరియు మౌలిక సదుపాయాల బలోపేతం వంటి అంశాలపై ఇరువురూ చర్చించారు. అలాగే జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ని కూడా రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మేన మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకి మొక్కను అందజేశారు

# ప్రత్తిపాడు లోని బాణాసంచా దుకాణాల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై లక్ష్మికాంతం

## పాల్గొన్న ఎమ్మార్వో సూర్యప్రభ,అగ్ని మాపక అధికారి శ్రీరాముడు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

వచ్చే దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసే ప్రదేశాలను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు, రాచపల్లి, ధర్మవరం గ్రామాల్లో ఎస్ ఐ ఎస్. లక్ష్మికాంతం,అగ్నిమాపక అధికారి శ్రీరాముడు, ప్రత్తిపాడు ఎమ్మార్వో సూర్యప్రభ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మికాంతం మాట్లాడుతూ బాణా సంచా రిటైల్ అమ్మకాలు జరిపే ప్రదేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని బాణాసంచా దుకాణదారులకు సూచించారు. అమ్మకం జరిపే దుకాణదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత మనం చేసేది ఏమీ లేదని,ప్రమాదం జరగకుండానే ముందుగానే జాగ్రత్తగా మనం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని తెలిపారు. దుకాణానికి ,దుకాణానికి మధ్య పది అడుగుల దూరం ఉండేలా షెడ్లు రూపొందించు కోవాలని,ప్రతి దుకాణం దగ్గర నీళ్లు, కార్బన్డయాక్సైడ్ సిలిండర్లు,ఇసుక తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, బాణాసంచా దుకాణదారుల యజమానులు పాల్గొన్నారు.

# శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

## పౌష్టిక ఆహారం బాలికలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరం....

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి శంఖవరం

శంఖవరం మండలం కత్తిపూడి వర్తక సంఘం వారి కళ్యాణమండపంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు మరియు అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యప్రభ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పౌష్టికాహారం బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరమని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది అన్నారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతను పురుషులూ అర్థం చేసుకోవాలని, వారు కుటుంబ ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. ఊబకాయం మరియు రక్తహీనత వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో సరైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. సాంకేతిక యుగంలో ఫాస్ట్‌ఫుడ్ కల్చర్ పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, సంప్రదాయ బలవర్ధక ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నియోజక వర్గ స్థాయిలో జరిగిన వ్యాస రచన , ఆటలపోటీలలో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రధానం చేశారు . ఆటలు , వ్యాస రచన వంటి పోటీల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆమె అన్నారు. ప్రతీ బాలిక ఉన్నత విద్య అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఉద్యోగులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..




# నవంబరు నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు

## ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం

## పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తాం

## ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి

ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సీఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సీఎం సూచించారు.

వన్ గవర్నమెంట్ – వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలు

వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సీఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సీఎం సూచించారు.

**సాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలు**

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానికం

# సీఎం చంద్రబాబు,మంత్రి లోకేశ్ కృషి, శ్రమతో విశాఖ నగరం డేటా సెంటర్ హబ్ గా ఎదుగుతోంది

## 16 నెలల్లోనే విశాఖకు రూ. 6.50 లక్షల కోట్ల పెట్టుబడులు

## విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

కూటమి పాలనలో భారీ పెట్టుబడులు, దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖ నగరానికి క్యూ కడుతున్నాయని విశాఖ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ......విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానికం. ఈ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయి. సీఎం చంద్రబాబు,మంత్రి లోకేశ్ కృషి, శ్రమతో విశాఖ నగరం డేటా సెంటర్ హబ్ గా ఎదుగుతోంది. 16 నెలల్లోనే విశాఖకు రూ. 6.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఒప్పందాలు, భూ కేటాయింపులు పూర్తయిన సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయి. రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు పరిశ్రమ, క్యాప్టివ్ పోర్టులను అభివృద్ధి చేయనుంది. ఎన్టీపీసీ రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేయనుంది. రాంబిల్లిలో న్యూక్లియర్ సబ్ మెరైన్ బేస్, భోగాపురం విమానాశ్రయం, మూలపేట పోర్టు, జీఎంఆర్ యూనివర్సిటీ, ఫార్మా పార్కు, స్టార్ హోటల్స్, మాస్టర్న్ రోడ్లు, ఫ్లైఓవర్లు, కోస్టల్ కారిడార్, రైల్వే జోన్, మెట్రో.. ఇలా వైవిధ్యమైన ప్రాజెక్టులతో విశాఖ ప్రగతి బహుముఖా లుగా విస్తరిస్తోంది. వైసీపీ హయాంలో ఐటీ కంపెనీలకు ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహాలు ఎగ్గొట్టారు. ఐబీఎం, హెచ్.ఎస్ బీసీ ఉంటే పెద్ద కంపెనీలను విశాఖ నుంచి జగన్ తరిమేశారు. ఐదేళ్లలో విశాఖ కేంద్రంగా యువతకు భారీగా ఐటి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ శ్రమిస్తున్నారని మంత్రి వీరాంజనేయస్వామి అన్నారు.

# అనపర్తి రాయవరం బిక్కవోలు మండలాల్లో అధునాతన శస్త్రచికిత్సల పై అవగాహన

## రోబోటిక్ సర్జన్ డాక్టర్ నితిన్‌రిమ్మలపూడి



ప్రజా భూమి ప్రతినిధి అనపర్తి

గ్రామాల్లో ప్రాథమికంగా ప్రథమ చికిత్సలందించే పీఎంపీలు అధునాతన శస్త్రచికిత్సలయిన రోబోటిక్ సర్జరీలపై అవగాహన అవసరమని రాజమండ్రి కి చెందిన డెల్టా హాస్పిటల్స్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ నితిన్ రిమ్మలపూడి అన్నారు. ది. పి. యం. పి. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్, అనపర్తి, రాయవరం మరియు, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ నితిన్ రిమ్మలపూడి మాట్లాడుతూ అడ్వాన్స్ రోబోటిక్ సర్జరీ విధానం ద్వారా హెర్నియా,గర్భాశయ, బేరియాట్రిక్,గాల్ బ్లేడర్లకు అతి తక్కువ నొప్పితో,తక్కువ ఖర్చుతో మేలైన చికిత్స అందించవచ్చని తెలిపారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ మండవ మాట్లాడుతూ క్యాన్సర్ పై నేడు సమాజంలో ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, గత కొంత కాలంగా క్షేత్ర స్థాయిలో ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పీఎంపీ అసోసియేషన్ ను అభినందించారు. పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటి రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ఎంపీ,పీఎంపీ జేఏసి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన నిర్వహించే రాష్ట్ర మహాసభకు ప్రతీ గ్రామీణ వైద్యుడు తప్పనిసరి గా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరావు, మండల కార్యదర్శి ద్వారంపూడి సాయిరాం రెడ్డి,మండల కోశాధికారి నెలంశెట్టి శ్రీనివాస్,డెల్టా హాస్పిటల్ క్రాంతి కుమార్, జి.ఎమ్ మార్కెటింగ్ అండ్ ఆపరేషన్స్ పాటు హాస్పటల్ సిబ్బంది మరియు పి. ఎం. పి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధిగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:




ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుల జాబితాను బుధవారం సాయంత్రం ఆ పార్టీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 19 మంది నాయకులకు ఈ జాబితాలో చోటు దక్కింది. ప్రకాశం జిల్లా నుంచి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ జాబితాలో స్థానం పొందడం విశేషం.. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ ఏలూరి "ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తాను. బీజేపీ సిద్ధాంతాలు, ప్రజా ప్రయోజనాలు ప్రతీ వేదికలో గళమెత్తి వినిపిస్తాను" అని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం, గొబ్బూరు గ్రామానికి చెందిన ఏలూరి రామచంద్రారెడ్డి.. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, అలాగే పశ్చిమ రాయలసీమ శాసన మండలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. గతంలో కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల్లో కూడా కీలక భూమిక పోషించారు, అయితే జాతీయవాద భావజాలంతో మెలిగే ఆయన.. ఆ పార్టీల వ్యవహారశైలి నచ్చక దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలన్న సంకల్పంతో 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు.. విద్యార్థి దశనుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు.. విద్యార్థి సమయంలో ఏబీవీపిలో పనిచేశారు.. స్పష్టమైన వాగ్ధాటి, విశ్లేషణా సామర్థ్యం కలిగిన నేతగా ప్రసిద్ధి చెందిన ఏలూరి, వివిధ టీవీ చర్చల్లో బీజేపీ వాయిస్‌ను బలంగా వినిపిస్తారన్న నమ్మకంతో పార్టీ అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే రాజకీయంగా, మేధోపరంగా బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, పార్టీ భవిష్యత్తు వ్యూహాత్మక ఆలోచనల్లో కూడా కీలక పాత్ర పోషించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇక ఆయనకు ఈ పదవి దక్కడంతో అనుచరగణం సంబరాల్లో మునిగితేలుతున్నారు.

# సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

## బెల్టు దుకాణాల ద్వారా విక్రయిస్తే బెల్టు తీయండి

## ఆర్టీజీఎస్ లో జరిగిన సమీక్షలో ఎక్సైజ్ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వినియోగదారులు మద్యం బాటిళ్లపై బార్ కోడ్ ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారని అన్నారు. యాచకుడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని సీఎం ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్ కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారని అన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అవసరమైతే దీని కోసం చట్టాన్ని కూడా సవరించడానికి సిద్ధం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెల్టు దుకాణాల నిర్వహణలో ఏ పార్టీ వారున్నా వదిలిపెట్టేది లేదని సీఎం హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బార్ కోడ్ స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేసేలా అవగాహన పెంచాలని సీఎం సూచించారు. స్కాన్ చేసిన వెంటనే వివరాలు తెలిసేలా డిజిటల్ బోర్డును కూడా మద్యం దుకాణంలో వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. బాటిల్ ధర, నాణ్యత, తయారీ వివరాలు తెలిసేలా ఈ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి**

రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌తో స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నెల 13 తేదీ నుంచి సురక్షాయాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ను ఇప్పటి వరకూ 27 వేల మందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా 53,430 మంది మద్యం బాటిల్లను స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో 50,394 బాటిళ్లకు సంబంధించిన వివరాలు అక్కడికక్కడే కొనుగోలుదారులకు తెలిశాయని వివరించారు. 1348 మంది సరైన సమాచారాన్ని ఎంటర్ చేయకపోవటంతో ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని 1248 మంది స్కాన్ చేసినట్టు అధికారులు వివరించారు. లొకేషన్ ఆధారంగా వీటిని గుర్తించామని సీఎంకు తెలిపారు. యాప్ స్కాన్ ద్వారా చేస్తున్న విక్రయాల్లో ఒక్క నకిలీ మద్యం బాటిల్ కూడా వెలుగు చూడలేదని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం మరింత పకడ్బందీగా వ్యవస్థను తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే బీర్ బాటిళ్లకు కూడా బార్ కోడ్ ను పెట్టాలని సూచించారు. ఈ అంశంలో ప్రజల్లో విశ్వాసం పెంచేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహ నమూనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తులో నిర్మించనున్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహ నమూనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ నమూనాలను సీఎం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో 6.8 ఎకరాల్లో ప్రభుత్వం పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి నాటికి ఈ స్మృతివనంలో 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైస్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

గురువారం , 16 అక్టోబర్, 2025


## తన భర్త బోదిరెడ్డి వెంకటేశ్వర్లను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి:భార్య సత్యవతి...

**మా నాన్నని చంపిన వారిలోనే కుట్ర కోణం దాగివుంది కుమారుడు ఆంజనేయులు ఎలియాస్ అంజి ఆరోపణ కుటుంబ సభ్యుల ఆరోపణ వెంకటేశ్వర్లు బలవంతుడు హత్యలో ఒక్కరి వల్ల సాధ్యం కాదు ఈ హత్య లో మరి కొంతమంది ఉండొచ్చు అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు.....**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరంలో నివాసముంటున్న బోదిరెడ్డి వెంకటేశ్వర్లును హత్య చేసినట్లు వల్లూరి రాజా రమేష్ పోలీసుల సమక్షంలో అంగీకరించడం లో కుట్ర దాగి ఉందని బుధవారం విలేకరుల సమావేశంలో కుటుంబ సభ్యుల ఆరోపణ చేశారు. ఈ మేరకు పోలీసులు వల్లూరి రాజా రమేష్ పై కేసు పెట్టి మంగళవారం రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే మృతుడు బోదిరెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు తమ నివాసంలో విలేకరుల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. బోదిరెడ్డి వెంకటేశ్వర్లు మరణం పట్ల కుటుంబ సభ్యులు రోధిస్తూ పలు సందేహాలు అనుమానాలను వ్యక్తం చేశారు.వెంకటేశ్వర్లను చంపిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించి, న్యాయం చేయాలని వారు ఆవేదన చెందారు. మృతుని భార్య బోదిరెడ్డి సత్యవతి మాట్లాడుతూ తన భర్త



బలవంతుడని, రాజా రమేష్ ఒక్కడే చంపి ఉండడని, అతనితో పాటు మరి కొంతమంది పాల్గొని ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. తన భర్త సౌమ్యుడని, ఎప్పుడు ఎవరితోనూ గొడవ పెట్టుకోలేదని కన్నీటి పర్యంతం అయ్యారు. నా భర్త పై ఆధారపడి తన కొడుకు కుమార్తె వారి పిల్లలు ముగ్గురు బ్రతుకుతున్నారు. మేమంతా మా పెద్ద దిక్కును కోల్పోయామని ఆందోళన వ్యక్తం చేశారు. హతుడు బోదిరెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు బోదిరెడ్డి ఆంజనేయులు( అంజి) కుమార్తె కరణం వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ మా కుటుంబాలను నాన్నే చూసేవారిని, తాతయ్య లేక మనవళ్లు బెంగ పెట్టుకున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రైతులకు సేద్యానికి ముందుగా పెట్టుబడి పెట్టి, వారికి పంటలు చేతికి అందిన తర్వాత రైతుల తిరిగి చెల్లించేవారన్నారు. అపరాల వ్యాపారంతో పాటు గిరిజన ప్రాంతాల్లో రేకుల ఇల్లు నిర్మించే పని చేసేవారు అన్నారు. ఈ వ్యవహారంలోనే వల్లూరి రాజా రమేష్, వెంకటేశ్వర్లు మధ్య స్నేహం పెరిగిందని గత రెండు మూడు సంవత్సరాలుగా దుశ్శర్తి, కొత్తూరు, వీరంపాలెం తదితర ప్రాంతాల్లో రేకుల ఇల్లు నిర్మించారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మా నాన్న వెంకటేశ్వర్లు ను రాజా రమేష్ హత్య చేయాల్సిన అగత్యం ఏమిటని ప్రశ్నించారు? అక్టోబర్ రెండో తేదీన రాజా రమేష్ ఫోన్ చేసి మా నాన్నను కారులో తీసుకువెళ్లాడన్నారు. ఆ సమయంలో తన దగ్గర కొంత సొమ్ము ఉన్నప్పటికీ, రైతులకు ఇవ్వాలని ఇంట్లో నుండి 50 వేల రూపాయల సొమ్ము పట్టుకెళ్లారన్నారు. ఆ సమయంలో వెంకటేశ్వర్లు ఒంటిపై ఆరు కాసుల బంగారు ఆభరణాలు ధరించి ఉన్నారన్నారు. వాటి కోసమే రాజా రమేష్ ఒక్కడే మా నాన్నను చంపాడు అనడం అనుమానాలకు తావిస్తుందన్నారు. వెంకటేశ్వర్లు హత్యలో ఏదో కుట్ర కోణం దాగి ఉంటుందని, పోలీసులు ఈ విషయమై మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి హత్యా కుట్ర దారులను పట్టుకోవాలని, చట్టరీత్యా కఠినంగా శిక్షించి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని మీడియా ముఖంగా అన్నారు.

## పంచాయతీ పరిపాలన వ్యవస్థలో సంస్కరణలు చేపట్టిన ఉప ముఖ్యమంత్రివర్యులకు కృతజ్ఞతలు

**పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు అందించగలం**

**10వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తేజాన్నిచ్చారు**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ని కలిసి కృతజ్ఞతలు తెలియచేసిన ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:

ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది.బుధవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుంది. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం" అన్నారు.

పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రివర్యులు స్పందించి... వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

## బొమ్మూరులో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**బాలికల హక్కులు భద్రత ఆరోగ్యం పై అవగాహన సదస్సు**





ప్రజా భూమి రాజమహేంద్రవరం

ఈస్ట్ రిడ్జ్ స్కూల్, బొమ్మూరు నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కే . వెంకటేశ్వర రావు సూచనల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ం బాలికల హక్కులు, భద్రత, ఆరోగ్యం మరియు సమాన అవకాశాల గురించి యువతలో లోతైన అవగాహన పెంపొందించడం. సమాజంలో బాలిక పుట్టుకపై ఉన్న వివక్షను తొలగించి, ప్రతి ఆడపిల్లకు గౌరవం, భద్రత మరియు ప్రేమ లభించేలా ప్రజల్లో చైతన్యం కల్పించడమే ప్రధాన సందేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు టీనేజ్ ప్రెగ్నెన్సీ (టీనేజ్ ప్రెగ్నన్సీ ) వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక ప్రభావాల గురించి వివరంగా తెలియజేశారు. చిన్న వయస్సులో గర్భధారణ వల్ల యువతీ జీవితం ఎలా ప్రభావితం అవుతుందో, విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై ఎలాంటి ప్రతికూల ప్రభావాలు పడతాయో వివరించారు. ఈ అంశంపై విద్యార్థులకు చట్టపరమైన సమాచారం కూడా అందించబడింది.

అదనంగా పి సి పి ఎన్ డి టి చట్టం (ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నతాల్ డైగ్నోస్టిక్ టెక్నిక్యూస్ యాక్ట్ 1994) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించబడింది. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టంగా వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు సమాజంలో లింగ అసమానతకు దారితీస్తాయని, ఆడపిల్లల పట్ల వివక్షను పెంచుతాయని తెలియజేసి, ఇటువంటి చర్యలను అరికట్టడంలో ప్రతి పౌరుడూ బాధ్యత వహించాలనే పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో సమాజంలో బాలికల ప్రాధాన్యత గురించి ఒక ఆడపిల్ల కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఎంతటి విలువైన ఆస్తో, ఆమె విద్య, ఆరోగ్యం మరియు భద్రత సమాజ ప్రగతికి ఎంత అవసరమో వివరిస్తూ ప్రేరణాత్మక ప్రసంగాలు చేయబడ్డాయి. బాలికలు చదువుకొని ఎదిగితే సమాజం బలపడుతుందని, దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులకు చైతన్యం కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఎన్ ఆర్ పి ఎస్ సత్య కుమార్ , శ్రీనివాస్ ప్రసాద్, జోషప్ (హెల్త్ సూపర్వైజర్లు) పాల్గొన్నారు.


## కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



ప్రజాభూమిప్రతినిధి - ఏర్పేడు

కోబాక గ్రామంకు చెందిన డి నాయుడు ఎస్ఆర్ పురం మండలం సచివాలయం దగ్గరకు యూరియా కోసం మోదుగులపాలెం దళితవాడకు చెందిన శ్రీరాములు ,మరి కొంతమందిని ఆటోలో ఏర్పేడు మండలం నుంచి తీసుకువెళ్లాడు. డి నాయుడుకు అక్కడ పొలాలు ఉండడంతో మోదుగులపాలెం దళితవాడ గ్రామస్తులను ఆటోలో తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం సమయం ఎస్ ఆర్ పురం సచివాలయం వద్ద కుళాయి వద్ద భోజనం తినేందుకు చేతులు కడుక్కునే నిమిత్తం కుళాయి వద్దకు వెళ్లిన కురం శ్రీరాములు విద్యుత్ షాక్కు గురై పడిపోయాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ వచ్చి కురం శ్రీరాములు మృతి చెందినట్లు 108 సిబ్బంది ధృవీకరించి వెళ్లిపోయారు. కోబాక గ్రామం నుంచి తన పని కోసం తీసుకువెళ్లిన దుర్వాస నాయుడు శ్రీరాములు మృతదేహాన్ని నేరుగా స్వగ్రామానికి తీసుకువచ్చి మృతుడి ఇంటి వద్ద వదిలి వెళ్లాడు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నాగలాపురం బ్యాంకులో అన్నీ సేఫ్..!




ప్రజాభూమిప్రతినిధి - నాగలాపురం

నాగలాపురంలోని యూనియన్ బ్యాంకులో దొంగతనానికి కొందరు ప్రయత్నించిన విషయం తెలిసిందే. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగులు బుధవారం రాత్రి 10:46 గంటలకు ప్రవేశించినట్లు గుర్తించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టింది. యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులు, పుత్తూరు డీఎస్పీ రవికుమార్ వివరాలు సేకరించారు. స్థానిక బ్యాంకులో అన్ని సేఫ్ గా ఉన్నాయని.. దొంగలు ఏమీ ఎత్తకెళ్లలేదని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.

## పాలన చేతకాక సాక్షిపై అక్రమ కేసులు

**- అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరు**

**- ప్రభుత్వానికి వైయస్సార్సీపీ నాయకుల హెచ్చరిక**

**: పోలీసుల తీరుపై వైయస్సార్సీపీ నాయకులు ఫైర్**

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక, నకిలీ మద్యం కేసులతో పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన కూటమి ప్రభుత్వం దానిపై ప్రశ్నిస్తున్న సాక్షి మీడియాపై అక్రమ కేసులు నమోదు చేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని వైయస్సార్సీపీ నాయకులు ధ్వజమెత్తారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని ప్రజల్లోకి వెళ్లకుండా చేయొచ్చన్న కుట్రతో సాక్షిపై అక్రమ కేసులు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ లిక్కర్, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాల్లో కూటమి ప్రభుత్వం అడ్డంగా దొరికిపోయిందని, దానిపై ప్రజలకు సమాధానం చెప్పుకోలేక వార్తలు రాసిన జర్నలిస్టులపైనే నకిలీ లిక్కర్ తయారు చేశారని అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. సాక్షి ఎడిటర్ ధనంజయ్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసే కుట్ర జరుగుతోందని వారు ఆరోపించారు. అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతులను ఎంతోకాలం నొక్కలేరని స్పష్టం చేశారు.

### ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం

సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక, ప్రజా సమస్యలను పరిష్కరించలేక పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. ఒకపక్క సోషల్ మీడియాను టార్గెట్ చేసి వందల మందిని అరెస్ట్ చేసి అక్రమ కేసులతో నెలలపాటు జైళ్లలో నిర్బంధించారు. ఇంకోపక్క ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సాక్షి మీడియా మీద దాడులకు పాల్పడుతున్నారు. సాక్షి పత్రికల్లో పనిచేస్తున్న ఎడిటర్ల నుంచి కింది స్థాయి కంట్రిబ్యూటర్ల వరకు ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోంది. గతంలోనూ జనసేన, టీడీపీ కలిసి సాక్షి కార్యాలయాలపై దాడులు చేశారు. ఏలూరు లాంటి ప్రాంతాల్లో టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సాక్షి కార్యాలయానికి నిప్పు పెట్టాడు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపితే ఈ ప్రభుత్వం ఓర్వలేకపోతుంది. లిక్కర్ కేసులో సెర్చ్ వారంట్ లేకుండా గతంలోనే ఒకసారి సాక్షి ఎడిటర్ ధనంజయ్ రెడ్డి ఇంట్లో సోదాలు నిర్వహించి ఇబ్బందికి గురిచేశారు. తాజాగా నెల్లూరులో కల్తీ మద్యం తాగి ఒక వ్యక్తి చనిపోయాడని రాస్తే నెల్లూరు బ్యూరో ఇన్చార్జి తో పాటు ఒక కంట్రిబ్యూటర్ ఇంటి మీద దాడి చేసి వేధించారు. కల్తీ మద్యం గురించి వార్త రాసిన జర్నలిస్టుపైనే ఆ కల్తీ మద్యం తయారు చేస్తున్నాడని అక్రమ కేసు పెట్టారు. సోషల్ మీడియా కార్యకర్తల మీద కూడా గతంలో ఇలాగే గంజాయి కేసులు పెడితే హైకోర్టు చీవాట్లు పెట్టడంతోపాటు సీబీఐ విచారణకు ఆదేశించింది. కూటమి నాయకుల దగ్గర స్వామి భక్తి చాటుకునేందుకు పోలీసులు ఖాకీ డ్రెస్సు పక్కనపెట్టి పచ్చ చొక్కాలు తొడుక్కున్న టీడీపీ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తున్నారు. గడిచిన ఐదేళ్ల వైయస్సార్సీపీ పాలనలో మీడియా స్వేచ్ఛ పేరుతో ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, ఈటీవీ, ఏబీఎన్ ఛానెళ్లు పత్రికలు ఇష్టారాజ్యంగా ప్రభుత్వంపై బురదజల్లడానికి అసత్య కథనాలను ప్రసారం చేశాయి. వైయస్సార్సీపీ హయాంలో 30వేల మంది అమ్మాయిలు అపహరణకు గురయ్యారని విష ప్రచారం చేశారు. వైయస్ జగన్ ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా పచ్చి అబద్ధాలను ప్రచారం చేశారు. అయినా ఆ సంస్థల కార్యాలయాలపై ఏనాడూ నాటి వైయస్ జగన్ ప్రభుత్వం సోదాల పేరుతో దాడులు చేయలేదు. కేసులు పెట్టి వేధించలేదు. కానీ కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ప్రశ్నించే గొంతులను అణచివేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నది. తాము చెప్పిందే నిజమని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అది తప్పని చెప్పిన వారి మీద అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారు.

### కఠిన చర్యలు తీసుకోవద్దని కోర్టు చెప్పినా..

విజయవాడ వరదల సందర్భంగా కొవ్వొత్తులు అగ్గిపెట్టలకు రూ.25 కోట్లు ఖర్చు చేశారని ప్రభుత్వం చెప్పిన విషయాలనే ప్రచురిస్తే సాక్షి మీద కేసులు పెట్టారు. విలేకరుల మీద దాడులు చేసి అక్రమ కేసులు పెట్టారు. ఇప్పుడు ప్రభుత్వ పెద్దలే దగ్గరుండి తయారు చేయిస్తున్న నకిలీ మద్యం కుంభకోణాన్ని వెలికితీసినందుకు సాక్షి మీడియాపై, పత్రికా విలేకరులపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఇప్పటి వరకు కేవలం సాక్షి విలేకరులపైనే 17 అక్రమ కేసులు నమోదు చేశారు. ఆ కేసుల్లో సాక్షిపై కఠిన చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టంగా చెప్పినా దానికి వీరు కొత్త భాష్యం చెబుతున్నారు. ఒక్క కేసులో రెండు రోజుల వ్యవధిలో విచారణ పేరుతో ఏడు సార్లు పిలిపించి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సాక్షిని బెదిరించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను వేధించడం ద్వారా ప్రశ్నించే గొంతు నొక్కాలని చూస్తున్నారు. పోలీసులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని పదే పదే కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా, డీజీపీని కోర్టుకి పిలిపిస్తామని హెచ్చరించినా వారిలో మార్పు రావడం లేదు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు మూసేస్తే బాగుంటుందని రాష్ట్ర హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందంటే పోలీసులు ఏ విధంగా చట్టాలను ఉల్లంఘిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయినా ఈ ప్రభుత్వ తీరులో మార్పు రావడం లేదు. వరుసగా చీవాట్లు తింటున్నా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోవడం లేదు. ఇకనైనా పౌర హక్కులను ఎలా కాపాడాలి, ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయాలో ప్రభుత్వం ఆలోచించుకోవాలి.

**నియంతలా వ్యవహరిస్తే కాలగర్భంలో కలిసిపోతాడని చంద్రబాబుని హెచ్చరిస్తున్నా.**

### అక్రమ కేసులతో డైవర్షన్ పాలిటిక్స్


సాక్షి ఎడిటర్ ధనంజయ్ రెడ్డిని విచారణ పేరుతో అరెస్ట్ చేయాలన్న కుట్ర జరుగుతోంది. అందులో భాగంగానే విజయవాడ, నెల్లూరు నుంచి పోలీసులు హైదరాబాద్ చేరుకున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు వాటిపై విచారించి ప్రభుత్వం తన పనితీరు మెరుగుపర్చుకోవాల్సింది పోయి ఇలా మీడియా గొంతు నొక్కే విధంగా వ్యవహరించడం చాలా తప్పు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులైపారుతోందని వైయస్సార్సీపీ తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నా దానిపై విచారణ చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేయడం దుర్మార్గం. కుటీర పరిశ్రమలా ఎక్కడికక్కడ నకిలీ మద్యం తయారు చేసి బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తున్నారు. దానిపై ప్రశ్నిస్తున్న వైయస్సార్సీపీ నాయకులు, సాక్షి మీడియా మీద అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారు. దీనికి వైయస్సార్సీపీ ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి నాయకుల దౌర్జన్యాలు, దోపిడీలు, అవినీతి పెరిగిపోయింది. పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. డీజీపీ ఇప్పటికైనా కళ్లు తెరిచి చట్టబద్ధంగా వ్యవహరించాలి. లేదంటే న్యాయస్థానాల్లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నా.

### నకిలీ లిక్కర్‌పై సమాధానం చెప్పుకోలేక...

సోషల్ మీడియా ద్వారా వాస్తవాలు వెలుగులోకి తీసుకొస్తున్న సోషల్ మీడియా వారియర్స్ మీద అక్రమ కేసులు పెట్టి ఇష్టానుసారం కొడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 16 నెలలుగా రాష్ట్రం నలుమూలలా నిత్యం అకృత్యాలు జరుగుతూనే ఉన్నా అరికట్టే ప్రయత్నం చేయకుండా అక్రమ కేసులు పెట్టి వైయస్సార్సీపీ నాయకులను వేధించడమే పనిగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో భూములు అక్రమంగా అమ్మేసుకుంటున్నారు. లూలూకు భూముల కేటాయింపుపై వైయస్సార్సీపీ ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేదు. ఇప్పుడు ఇదే విషయాన్ని కేబినెట్ మీటింగ్‌లో పవన్ కళ్యాన్ అడిగారంటే మీరు చేసే పనులు మీ మంత్రి వర్గానికే నచ్చడం లేదని అర్థమవుతుందన్న విషయాన్ని చంద్రబాబు తెలుసుకుంటే మంచిది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, టీడీపీ నాయకులు తయారు చేస్తున్న నకిలీ లిక్కర్ పై ప్రజల్లో వ్యతిరేకత వస్తుంటే దాన్ని డైవర్ట్ చేసేందుకే ఇలా అక్రమ కేసులతో సాక్షి గొంతు నొక్కాలని చూస్తున్నారు. ఇలాగే నియంతలా వ్యవహరించిన ఎంతోమంది కాలగర్భంలో కలిసిపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుకు తెచ్చుకోవాలి. ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా బయటకు రావాలి.

## నకిలీ మద్యం గుర్తింపునకు. 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పై అవగాహన కల్పించిన పొదలకూరు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సీ.ఐ వెంకటేశ్వరరావు

ప్రజాభూమిప్రతినిధి - పొదలకూరు



నకిలీ మద్యాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను తీసుకొచ్చిందని, ఈ యాప్ లైసెన్స్ దారులు , కొనుగోలు దారులు డౌన్లోడ్ చేసుకోవాలని పొదలకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్.ఐ అంజయ్య,అయ్యప్ప తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ "ఏపీ ఎక్సైజ్ సురక్ష "యాప్ తో మద్యం సీసాపై ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు అని తెలిపారు. దాని హీల్‌కోడ్, బ్రాండ్ పేరు, సీసా పరిమాణం, బ్యాచ్ ఐడీ, ఎమ్మార్పీ, తయారు చేసిన సంస్థ పేరు, తయారీ తేదీ, ఏ డిపో నుంచి రవాణా అయ్యింది, ఏ దుకాణంలో అమ్మాలి? తదితర సమగ్ర వివరాలు క్షణాల్లో వస్తాయన్నారు. వినియోగదారు ఆ సమాచారాన్ని, సీసాపై ముద్రించి ఉన్న వివరాలతో సరిపోల్చుకుంటే అది అసలైన మద్యమో లేదా నకిలీదో సులువుగా గుర్తించొచ్చునన్నారు.ఈ యాప్‌లో బార్ కోడ్ స్కాన్ చేసినప్పుడు. 'ఎర్రర్, ఇన్‌వాలిడ్ బార్‌కోడ్' అని వస్తే అది నకిలీదని అనుమానించొచ్చునన్నారు. అనుమానం కలిగితే 14405 టోల్‌ఫ్రీ నంబర్‌కు , పొదలకూరు సీ.ఐ సెల్ నెం 9440902520 కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుదారు పేరు, వివరాలు, ఫోన్ నంబర్ అన్నీ రహస్యంగా ఉంచి విచారిస్తామన్నారు. మద్యం కొనుగోలుదారులు ఈ యాప్‌లో స్కాన్ చేసుకోవచ్చునన్నారు. ప్రతి మద్యం దుకాణంలో సీసా అమ్మేముందు ఈ యాప్‌లో స్కాన్ చేశాక అమ్మకం పూర్తయితే ఆ విషయం తెలిసిపోతుందన్నారు. దీనివల్ల బెల్ట్ దుకాణాల్లో అమ్మడానికి అవకాశం ఉండదన్నారు. సీసా అమ్మాల్సిన ప్రాంతంతో జియోట్యాగింగ్ అవుతుందన్నారు. అక్కడ కాకుండా మరోచోట అమ్మితే అది నేరమన్నారు. వారిని పట్టుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని లైసెన్స్ దారులు పాల్గొన్నారు.

## క్వారీ సెంటర్లో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

రాజమహేంద్రవరం సిటీ :ప్రజాభూమిప్రతినిధి

పేద మధ్య తరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు అన్నారు. జీఎస్టీ 2.ఓ ను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ నినాదంతో ముద్రించిన కరపత్రాలను జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ గారితో తదితర కూటమి నాయకులతో కలిసి స్థానిక క్వారీ సెంటర్లోని వ్యాపారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏవైతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ గారు తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. అందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
జనరల్ 15
గురువారం, అక్టోబరు 16, 2025

# సురక్ష యాప్ పై అవగాహన పెంచుకోవాలి

**-నకిలీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు**
**-ఎక్సైజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**
మద్యం వ్యాపారులు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సురక్ష యాప్ పై అవగాహన పెంచుకోవాలని ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య సూచించారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం వ్యాపారులు, బార్ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా "ఏపి ఎక్సైజ్ సురక్ష యాప్" అనే మొబైల్ యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా నకిలీ మద్యం అని అనుమానం వచ్చినప్పుడు, మద్యం బాటిల్స్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే అసలైనదా, నకిలీదా అని తెలుస్తుందని అన్నారు. ఎవ్వరికైనా అనుమానం వచ్చినా, తప్పుడు



మద్యం వ్యాపారులకు సూచనలు చేసిన ఎక్సైజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య

ప్రచారం చేసినవారికి అక్కడిక్కడే వారి మొబైల్ నందు యాప్ డౌన్ లోడ్ చేసి, మద్యం సీసా చెక్ చేసి అనుమానం నివృత్తి చేయాలని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేసిన వారిని గుర్తించి, నోటీసు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేయనున్నట్లు సీఐ తెలిపారు. అలాగే పట్టణంలో ఉన్న మద్యం దుకాణాలు, బార్ల లో శాంపిల్స్ సేకరించి కెమికల్ ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. ఎవ్వరైనా కల్తీ మద్యం అమ్మినా, తయారు చేసి నిల్వ ఉంచినా వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవ్వరైనా మద్యం తక్కువ ధరకే సరఫరా చేస్తామని చెబితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. సమాచారమిచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. కాగా చిలమత్తూరు మండలం కొడికొండ చెక్ పోస్ట్ లో రామకృష్ణప్ప అను వ్యక్తి నుండి 20 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం కలిగి ఉండగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుల్స్ అంజి, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు న్యాయ రాజధానిగా కొనసాగించాలి

**వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు**
**వై. రాజశేఖర్ రెడ్డి డిమాండ్**

**ప్రజాభూమి గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):**
న్యాయ రాజధానిగా కర్నూలును కొనసాగించాలని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుత్తిలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు.



శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టు ఏర్పాటు చేయాలి..బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ నీ అమలు చెయ్యాలి.. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో ఎన్నికల ముందు బీజేపీ ప్రకటించిన కర్నూలు రాజధానిని అమలుచేయాలన్నారు. దేశ ప్రధానమంత్రి కర్నూలు కు వస్తున్నారు కావున రాయలసీమ కు న్యాయం చేయాలని కోరారు.ఇప్పటికే న్యాయ రాజధానిగా కర్నూలు ను వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రకటించింది కనుక హైకోర్టు న్యాయ కళాశాల అన్ని న్యాయ సంస్థల ప్రధాన కార్యాలయాలు కర్నూలు లో ఏర్పాటు చేశారు.వాటన్నింటినీ యధావిధిగా కొనసాగించాలి. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రాయలసీమకు 400 టీఎంసీల జలాలు తరలించి తాగు సాగునీటి అవసరాలు తీర్చాలన్నారు. గుంతకల్లు డివిజన్ ను రైల్వేజోన్ చేసి డివిజన్ అభివృద్ధి కి నిధులు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, జ్ఞానేశ్వర్, వెంకీ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాయన పల్లిలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం

**ప్రజాభూమి,లేపాక్షి:**
మండల పరిధిలోని నాయన పల్లి లో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సర్పంచ్ రత్నమ్మ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి వీధిని కార్యదర్శి రమేష్ నేతృత్వంలో పరిశీలించారు. అనంతరం మురుగునీటి కాలువలను శుభ్రం చేయించారు. డ్రైనేజీల్లో క్లోరినేషన్ బాల్స్ వేశారు. దోమల నివారణకు అవసరమైన సూచనలు సలహాలను ప్రజలకు అందజేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను శుభ్రపరచారు. ట్యాంకుల చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు.నీరు నిలబడకుండా డ్రైనేజీల్లో కి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. గ్రామంలో అక్కడక్కడ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించారు. చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రంలో చెత్తలో ఎరువులు తయారు


క్లోరినేషన్ చేయిస్తున్న దృశ్యం

చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని సర్పంచ్ రత్నమ్మకు సూచించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి,ఎం పి హెచ్ ఈఓ సుదర్శన్, ఆర్డబ్ల్యూఎస్ ఎంసిఓ విజయ్, పి ఆర్ ఏఈ మాధవి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ విద్యానికేతన్ లో ఘనంగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

**కరెస్పాండెంట్ నిర్మలాదేవి**
**ప్రజాభూమి, ధర్మవరం**
ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ నందు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని జరిగే ప్రపంచ విద్యార్థుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి పద్మ, శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఏపీజే అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931 వ సంవత్సరం తమిళనాడులోని రామేశ్వరంలో సాధారణ కుటుంబంలో జన్మించి, తన కృషి పట్టుదలతో భారతదేశంలో గొప్ప శాస్త్రవేత్తగా రచయితగా, రాజకీయవేత్తగా ఎదిగి 2002 నుండి 2007 వరకు భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా పనిచేయడం జరిగిందన్నారు. వీరి సేవలు దేశానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఆయనను మిసైల్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు అని తెలిపారు. ఎందుకంటే అతను భారత క్షిపణి, అణు కార్యక్రమాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నతో సహా అనేక అవార్డులు పొందిన ఆయన తన సరళ మైన జీవితం, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాల ద్వారా దేశవ్యాప్తంగా ముఖ్యంగా యువతలో విద్యార్థుల్లో ఎంతో ప్రజాదరణ పొందడం జరిగిందన్నారు. పట్టణంలోని కాలేజ్ సర్కిల్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి కాకతీయ విద్యానికేతన్ విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం అడుగుజాడల్లో అందరూ నడవాలి

**డీన్ భాస్కర్ రెడ్డి**
**ప్రజాభమి,ధర్మవరం**
ధర్మవరం పట్టణంలోని రిషి పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం అడుగు జాడల్లో అందరూ నడవాలని రిషి విద్యాలయ డీన్ భాస్కర్ రెడ్డి, హెడ్మాస్టర్ స్వరూపాసింగ్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం దేశానికే ఆదర్శమని, పేద కుటుంబంలో జన్మించి, దేశానికి రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా, ఉన్నతమైన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడని వారు తెలిపారు. పాఠశాల సీఈఓ రవీంద్ర మాట్లాడుతూ.. కష్టాలు వచ్చినప్పుడే విజయాలను సాధించగలమని అబ్దుల్ కలాం జీవితం నుండి అందరూ గ్రహించాలని తెలిపారు. తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






## ముదిగుబ్బలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాభూమి, ముదిగుబ్బ**
అనంతపురానికి చెందిన త్రిబుల్ వన్ మల్టీ హాస్పిటల్ ఎండీ సోమసుందర్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ముదిగుబ్బలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పాల్గొని ప్రజలకు వివిధ రకాల వ్యాధులపై ఉచిత వైద్య సేవలు అందించారు. టిడిపి మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై, పేద ప్రజల కోసం ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ఆనందకరమని అన్నారు. ప్రజా సేవలలో ముందుండే సోమసుందర్ నాయక్‌ను ఆయన పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

### అనంత జిల్లా టిడిపి అధ్యక్షుడికి అర్బన్ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**ప్రజాభూమి, అనంతపురము**
అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



## క్రాకర్స్ షాపు యజమానులకు తహసిల్దార్ అవగాహన



అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ సౌజన్య లక్ష్మి

**ప్రజాభూమి,లేపాక్షి:**
మండల కేంద్రమైన లేపాక్షి రెవెన్యూ కార్యాలయం లో దీపావళికి క్రాకర్స్ అంగళ్లను ఏర్పాటు చేసే యజమానులకు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి బుధవారం పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. లేపాక్షిలో ఏడు మంది క్రాకర్స్ అంగళ్లకు దరఖాస్తు చేసుకున్నారని, అందులో నలుగురు మాత్రమే క్రాకర్ అంగళ్లను పెట్టుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. క్రాకర్ అంగళ్ళు పెట్టుకునేవారు అన్ని అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. అటువంటి వారు మాత్రమే అంగళ్లను నడుపుకునేందుకు అర్హులు అన్నారు. తాత్కాలిక షెడ్లను నిర్మించుకోవాలన్నారు. ఇసుక, నీటి ట్యాంకులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆ ప్రాంతం నో స్మోకింగ్ జోన్ గా ఉండాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో పోలీసులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీల, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాల పై అవగాహన

**ప్రజాభూమి, పుట్లూరు**
పోషణ మాసం ఉత్సవాలపైసందర్భంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా చేయవలసిన యాక్టివిటీ గురించి వివరించారు. థీమ్-(విషయం) ఐ వై సి ఎఫ్-ఇన్ఫాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్- యాక్టివిటీ 1- గర్భిణీ మరియు ప్రసూతి తల్లులకు ఐ వై సి ఎఫ్ కౌన్సిలింగ్ ఇవ్వడం యాక్టివిటీ-2 పోషకాహారంతో కూడిన ఆహార పదార్థాల వంటల పోటీలు నిర్వహించడం ఐ వై సి ఎఫ్ నాలుగు ప్రధాన భాగాలు గురించి తెలియజేయడం1. ప్రత్యేక మాతృపాలు పుట్టిన వెంటనే (ఒక గంటలోపు) తల్లి పాలు ఇవ్వాలి మొదటి ఆరు నెలలు శిశువుకి మాత్రమే తల్లిపాలు ఇవ్వాలి (నీరు/ పాలు/ పళ్ళ రసం ఏవీ ఇవ్వకూడదు తల్లిపాలు శిశువుకు రోగ నిరోధక శక్తి, పెరుగుదలకు పూర్తి ఆహారం 2. ప్రథమ పాలు -(కొలెస్ట్రామ్ ఫీడింగ్) పసుపు రంగులో వచ్చే పాలు ప్రథమ పాలు ఇవి శిశువుకు సహజ టీకా లాంటివి - రోగాల నుంచి రక్షణ ఇస్తాయి కొంతమంది వదిలేస్తారు ఇది తప్పు-తప్పనిసరిగా బిడ్డకు ఇవ్వాలి3. అనుబంధ పోషకాహారం -ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు ఇతర ఆహార పదార్థాలు మొదలు పెట్టాలి (అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం,అన్నం, పప్పు, పండ్లు చిన్న పరిమా ణంలో) వయ సు పెరిగే కొద్దీ ఆహారం మోతాదు తరచూ పెంచాలిరోజుకు మూడు నాలుగు సార్లు తినిపించాలి 4. సరైన సంరక్షణ & తల్లి పోషణ తల్లి ఆరోగ్యం బాగా ఉండాలి, పోషకాహారం తీసుకోవాలి శుభ్రత, హ్యాండ్ వాష్, సురక్షిత ఆహార తయారీ చాలా ముఖ్యం తండ్రి/ కుటుంబ సహకారం తప్పనిసరి పై విష యాలను గర్భవతులకు ,తల్లులకు అవగాహన కల్పించవలెను ఈ యాక్టివిటీ కి, కమ్యూనిటీ, లబ్ధిదారులు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు కూడా పాల్గొనేటట్టు చూడండి పై యాక్టివిటీ ప్రతి సెంటర్లో నిర్వహించిన తర్వాత పోషన్ అభియాన్-జనాందోళన డాష్ బోర్డు నందు ప్రతి సెంటర్ నుండి ఐదు యాక్టివిటీస్ డేటా /ఫోటోలు అప్లోడ్ చేయవలెను. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**
తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడికి ఆరోగ్యం దెబ్బతినిందన్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నారు. హిందూపురం రూరల్ మండలం కె.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 2002-2003 వ సంవత్సరంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన రాఘవేంద్ర వెన్నెముక నరంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు అస్లాం, శ్రీనాథ్, బాబాజాన్, నవీన్ తమ వంతు సహకారంగా రూ.40,500/- అందించారు. అనారోగ్యం బారిన పడి బుక్కరాయసముద్రంలో నివాసముంటున్న ఉపాధ్యాడి ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్య చికిత్సల నిమిత్తం ఈ మేరకు ఆర్థిక సహకారం అందజేశారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## గ్రామ, వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**-రాష్ట్ర అధ్యక్షుడు అశ్వర్థ**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**
గ్రామ, వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ డిమాండ్ చేశారు.
బుధవారం హిందూపురంలో ఆయన మాట్లాడుతూ, ప్రభు త్వం సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ప్రతినిధులతో జరిపే చర్చల్లో దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయా లని జేఏసీ నాయకులను కోరారు. సమా జంలో దివ్యాంగ ఉద్యోగుల స్థితిగతులను, వారి దీన పరిస్థితి అర్థం చేసుకొని వారి సమ స్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గ్రామ, వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగు లకు కోసం క్షేత్రస్థాయి విధులు, ఆధార్ సెంటర్స్, బిఎల్ఓ డ్యూటీస్, ఇన్చార్జి డ్యూటీ (అదనపు విధులు) నుండి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగ ఉద్యోగులకు, దివ్యాంగులకు అవసరమైన మౌలిక వసతులు ( గ్రౌండ్ ఫ్లోర్ టాయిలెట్స్, ర్యాప్స్) కల్పించాలని, సచివాలయ ఉద్యోగుల హేతుబద్దీకరణ ప్రక్రియలో దివ్యాంగ ఉద్యోగులను మిగులు ఉద్యోగులుగా చూపించి వారి మాతృ శాఖలో విలీనం చేసి ప్రభుత్వ కార్యాలయం లోనే అంగవైకల్యానికి తగ్గట్టు అనుకూలమైన సిట్టింగ్ పోస్టులు కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగేదివ్యాంగుల చట్టం 2016 అనుసరించి దివ్యాంగులకు దివ్యాంగ ఉద్యోగు లకు చట్టపరంగా సమాజంలో వివక్షకు తావు లేకుండా దివ్యాంగులకు సమాజంలో సమాన హోదా, సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం, న్యాయ స్థానాలు కల్పించిన హక్కులు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అమలు అయ్యే విధంగా చూడాలన్నారు.
ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన దివ్యాంగ ఉద్యోగులకు నాలుగు శాతం రిజర్వేషన్లతో సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
వివిధ రూపాలలో ఉన్నత అధికారులకు, ప్రజాప్రతినిధులకు దివ్యాంగ ఉద్యోగుల సమస్యలపై అనేకసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, వాటిని దృష్టిలో ఉంచుకుని దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని అశ్వర్థ తెలియజేశారు.


రాష్ట్ర అధ్యక్షుడు అశ్వర్థ

# ప్రపంచ అనస్థీషియా దినోత్సవం

## రోగుల సురక్షిత శస్త్రచికిత్సకు కృతజ్ఞతలు తెలిపే రోజు

ప్రజా భూమి తొండూరు : ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ అనస్థీషియా దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. ఈ రోజు అనస్థీషియా శాస్త్రానికి, శస్త్రచికిత్సలో రోగుల సురక్షితతను పూర్ణ స్థాయిలో కాపాడుతున్న అనస్థీషియాలజిస్టుల కృషికి గౌరవం అందించే రోజు.1846 అక్టోబర్ 16న, అమెరికాలో బోస్టన్‌లో డాక్టర్ విలియం మోర్తన్ ఒక రోగికి ఎథెర్ని ఉపయోగించి శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. ఈ ఘటనా దినం నుండి ప్రతి ఏడాది ఈ రోజు ప్రపంచ అనస్థీషియా దినోత్సవంగా గుర్తించబడింది. ఇది వైద్య శాస్త్రంలో ఒక ప్రధాన మైలురాయి గా నిలిచింది.ప్రధాన లక్ష్యంఈ ప్రత్యేక దినం ద్వారా అనస్థీషియాలజీ రంగంలోని వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు మరియు ఇతర ఆరోగ్య ఉద్యోగుల కృషిని సమర్థిస్తారు. రోగుల శస్త్రచికిత్సలో పీడన రహిత అనుభవంని అందించడం, సురక్షిత వైద్య పద్ధతులపై అవగాహన పెంచడం, అనస్థీషియా పద్ధతులలో నూతన సాంకేతిక త ల ను ప్రోత్సహించడం ఈ దినోత్సవం ముఖ్య ఉ ద్దేశ్యాలు. ప్రప ంచ వ్యాప్తంగా కార్యక్రమాలుప్రపంచ అనస్థీషియా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సులు, ఆన్‌లైన్ సదస్సులు, రోగుల అవగాహన కార్యక్రమాలు, అనస్థీషియా రంగంలో ఉన్న నూతన పరిశో



ధనలను ప్రదర్శించే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అనస్థీషియాలజిస్టుల పాత్ర, రోగుల రక్షణలో వారి కీలక భూమికను గుర్తిస్తూ, వారిని ప్రశంసించడమే ముఖ్య ఉద్దేశ్యం.భారతదేశంలో పరిస్థితిభారతదేశంలో అనస్థీషియాలజీ విభాగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్‌లో రోగుల సురక్షిత శస్త్రచికిత్స కోసం అనస్థీషియాలజిస్టులు కృషి చేస్తున్నారు. ఈ రోజును పురస్కరించుకుని రాష్ట్రాల్లో, జిల్లా కేంద్రాల్లో రోగుల అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాపులు, సదస్సులు నిర ్వహించ బ డ తాయి. ప్రప ంచ అనస్థీషియా దినోత్సవం అనేది రోగుల కోసం నిస్వార్థంగా పనిచేసే వైద్యుల కృషిని గుర్తిస్తూ, రోగుల ఆరోగ్య భద్రతకు ముఖ్యతను తెలియజేస్తున్న రోజు. వైద్య సాంకేతికతల్లో నూతన మార్పులు, రోగుల విశ్వాసం, శస్త్రచికిత్సలో భయం రహిత అనుభవాన్ని కల్పించడం ఈ దినోత్సవానికి ప్రాముఖ్యతను ఇస్తుంది




## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

**ప్రజాభూమి, వేంపల్లె**

స్థానిక పట్టణంలో జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో మంగళవారం ఆయన కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15 వ తేదీన జన్మించారని తెలిపారు. భారత దేశ 11వ రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టారని అన్నారు. 2002 నుంచి 2007 వరకు రాష్ట్రపతిగా పనిచేసి భారత దేశక్షిపణి, అన్వాయుధాన్ని అభివృద్ధిలో నడిపించేందుకు ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. దేశ శాస్త్ర వేత్త, రాజకీయ వేత్తగా ఉన్న అబ్దుల్ కలాం 2015 జులై 27 న షిల్లాంగ్ లో మరణించాడని తెలియజేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న ఆయన పేరుతో ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, గోవర్ధన్, రామ లక్ష్మమ్మ, ఆంజనేయులు నాయక్, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

## జాఫర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని జెండామాను వీధి చెందిన వైకాపా నాయకుడు జాఫర్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు.

ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవి నా ష్ రెడ్డి జాఫర్ నివాసానికి వెళ్లి జాఫర్ భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుం బ సభ్యులను పరామర్శించారు.

ఈ సంద ర్భంగా అధైర్య పడవద్దని వైకాపా పార్టీ అండ గా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ చైర్మన్ రసూల్, కౌన్సిలర్ ఖాదర్, ముస్లిం నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

## అందుకే గూగుల్‌పై జగన్ అండ్ కోకి కోపం

### -సోమిరెడ్డి



ప్రజా భూమినెల్లూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్పా అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(బుధవారం) నెల్లూరు వేదికగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సెటైర్లు గుప్పించారు సోమిరెడ్డి.గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగుల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకనే గూగుల్ అంటేనే కడుపుమంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితోపాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్టాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూడా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సి వచ్చినందుకు ఏపీ ప్రజలు చాలా బాధపడుతున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఏపీకి సీఎం అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆక్షేపించారు.

## రాష్ట్రంలో అన్నదాతల ఆర్తనాదాలు

# సబ్సిడీ కింద బుడ్డ శనగ విత్తనాలు ఎక్కడ?



**ప్రభుత్వం సబ్సిడీ కింద రైతులకు బుడ్డ శనగ అందజేయాలి**

**హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం**

**ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం**

**ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**

రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యా యని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, సబ్సిడీ కింద రైతులకు బుడ్డశనగ విత్తనాలు ఎక్కడ అని, వెంటనే రైతులకు సబ్సిడీ కింద బుడ్డ శనగ విత్తనాలను అందించాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నిలబెట్టడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి మొదలైన రైతులకు సబ్సిడీ కింద బుడ్డ శనగ విత్తనాలు ప్రభుత్వం ఇంతవరకు అందజేయలేదని, వెంటనే బుడ్డ శనగ విత్తనాలు సబ్సిడీ కింద రైతులకు అందజేయాలని, రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యా యని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు, చిని, టమోటా రైతులు పెట్టిన పెట్టు బడులు కూడా రావడం లేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నా రు.

అంతకు ముందుగా పులివెందుల నియోజ కవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు.మరి కొంత మంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు

# వెలుగులు మసకబారినా ఉపాధ్యాయుల కాంతి మాత్రం నిలిచే ఉంటుంది!



ప్రజా భూమి తొండూరు: తొండూరు బిసి బాలుర వసతి గృహంలో రాత్రి పఠన పర్యవేక్షణ – విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శక కాంతితొండూరు గ్రామంలోని బిసి బాలుర వసతి గృహం కేవలం వసతి స్థలం కాదు — అది విద్యార్థుల కలలు సాకారం చేసే విద్యామందిరం. పగటిపూట పాఠశాలలో పాఠాలు నేర్చుకున్న ఈ చిన్నారులు, రాత్రివేళల్లో కూడా పుస్తకాలను చేతుల్లో పెట్టుకొని తమ భవిష్యత్తు వైపు పయనిస్తున్నారు.ఆ వెలుగుల మధ్య కూర్చుని చదువుతున్న విద్యార్థులను పర్యవేక్షిస్తూ, ప్రోత్సహిస్తూ నడుస్తున్న వారు —జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. సుబ్బారెడ్డి , గణిత ఉపాధ్యాయుడు మచ్చా వెంకట రమణ , వసతి గృహ సంక్షేమ అధికారి ఉమర్ ఫరూక్, ఉపాధ్యాయులు సతీష్ , సూరి శంకర్.వారు విద్యార్థులతో మమేకమై మాట్లాడుతారు, వారి పుస్తకాలు పరిశీలిస్తారు, సందేహాలను నివృత్తి చేస్తారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికి తీయాలనే ఆరాటం వారిని రాత్రిపూట కూడా తరగతుల వద్దకు తీసుకువస్తోంది.ఇది కేవలం పర్యవేక్షణ కాదు — ఇది నిజమైన “విద్యా సేవ”.ఈ కార్యక్రమం గ్రామీణ విద్యా వ్యవస్థలో కొత్త ఉత్సాహం నింపుతోంది.

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు మరింత ఆసక్తిగా చదువుతున్నారు.ఈ దృశ్యం మనకు చెబుతోంది — సౌకర్యాలకంటే స్ఫూర్తి గొప్పది. కరుణతో కూడిన మార్గదర్శకులు ఉంటే, ప్రతి బాలుడు భవిష్యత్తులో వెలుగుగా మారగలడు.ఇలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులే మన సమాజానికి నిజమైన మార్గదర్శులు.

## పదేళ్లలో ఏపీ రూపురేఖలు మారిపోతాయ్

### -విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు




సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్ అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ కు విశాఖపట్నం వేదిక కావడం గొప్ప విషయమని.. అమెరికా తర్వాత ఏపీకే ఈ డేటా సెంటర్ రాబోతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ విషయంపై బుధవారం టిడిపి నాయకులు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అద్యక్షులు అంజినప్ప, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, నాగరాజు లు మాట్లాడుతూ, సముద్ర గర్భం ద్వారా కేబుల్ వేసి, ప్రపంచం మొత్తం లింక్ చేయబోతున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్ల తెలుగు వాడి ప్రతిష్ట విశ్వ వ్యాప్తం అవుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఐటీ విప్లవం తీసుకు వచ్చినప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారని గుర్తుచేశారు.

ఇరవై ఏళ్లల్లో హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో అందరూ చూశారన్నారు. ఇప్పుడు పదేళ్లల్లో ఏపీ స్వరూపం మొత్తం మారిపోతుందని తెలిపారు. రాయలసీమలోని అనేక ప్రాంతాలలో పరిశ్ర మలు ఏర్పాటుకు అనేక మంది ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబు సారధ్యంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తుంటే... ఏపీకి పెట్టుబడులు పెట్టడం జగన్ కు నచ్చడం లేదని విమర్శించారు. అందుకే వారి పార్టీల నాయకులతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నవంబర్ 15న ఇన్వెస్ట్మెంట్ మీట్ విశాఖలో జరగబోతోందని, ఆర్థిక రాజధానిగా విశాఖ అదర్శంగా నిలవబోతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి సీఎం పెద్ద పీట వేశారన్నారు. ఇవన్ని చూడలేక రాష్ట్రంలో అస్థిరిత పరిస్థితిని తీసుకువచ్చేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి, దీపావళి పర్వదినాన విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుతో తెలుగు ప్రజల్లో నూతన వెలుగులు నింపే దిశగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో నాయకులు వెంకటేష్, పరిమళ, అర్ ఎంఎస్ షఫీవుల్లా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.అనుబంద సంఘాల అధ్యక్షుల నియామకంస్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు పార్టీ అనుబంద సంఘాల అధ్యక్షుల నియామకాలను ఎమ్మెల్యే కార్యాలయం నుండి కార్యదర్శి బాలాజీ బుధవారం విడుదల చేశారు. తెలుగు యువత అధ్యక్షులు తలుపుల భార్గవ్, తెలుగు మహిళా అధ్యక్షురాలిగా భారతి కౌన్సిలర్, బిసి సెల్ అధ్యక్షులుగా రాజశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రవికుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా అశ్వర్థప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా అన్వర్ ఖాన్ ను నియమిస్తున్నట్లు తెలిపారు.

# పటాసుల విక్రయంపై నిబంధనలు తప్పనిసరి

### – అతిక్రమిస్తే కఠిన చర్యలు

### -ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి




ప్రజాభూమి ఒంటిమిట్ట: దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా విక్రయాలు ఊపందుకోనున్న నేపథ్యంలో, పటాసులు అమ్మే దుకాణదారులు ప్రభుత్వం విధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ఒంటిమిట్ట ఎస్సై శ్రీ ప్రణయ్ కుమార్ రెడ్డి హితవు పలికారు బుధవారం నాడు విలేకరులతో మాట్లాడిన ఆయన, బాణాసంచా విక్రయించే ప్రతి వ్యాపారుడు తాసిల్దార్, పోలీస్, అగ్నిమాపకశాఖ అధికారుల అనుమతులతో పాటు అవసరమైన లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని సూచించారు నిర్మానుష ప్రాంతాల్లో మాత్రమే దుకాణాలు: పటాసుల దుకాణాలను జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కాకుండా, ఊరికి దూరంగా ఉన్న నిర్మానుషప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, ప్రజల భద్రత దృష్ట్యా ఇది అత్యంత ముఖ్యమని వివరించారు. అలాగే ప్రతి దుకాణంలో నీరు, ఇసుక, అగ్నిమాపక సౌకర్యాలు అందుబాటులో ఉండాలని చెప్పారు నిబంధనల ఉల్లంఘనకు లైసెన్స్ రద్దు: ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు అధిక ధరలకు అమ్మకూడదు: పటాసుల ధరల్లో అధిక లాభాల ఆశతో ప్రజలను మోసం చేయడం వంటి ప్రవర్తనను సహించబోమని, ప్రామాణిక ధరలకే విక్రయాలు జరగాలని దుకాణదారులను సూచించారు. ప్రజలు కూడా అధిక ధరలకు కొనుగోలు చేయవద్దని, అటువంటి దుకాణాలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు ఈ సందర్భంగా ప్రజలందరూ దీపావళిని సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలని ఎస్సై తెలిపారు

# యానం బీచ్ ఫెస్టివల్‌కి ఇప్పటి నుంచే.. ప్రారంభమైన పనులు





## ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పల గుప్తం మండలం ఎస్ యానంలో జనవరి నెలలో బీచ్ లో నిర్వహించే సంక్రాంతి బీచ్ ఫెస్టివల్ కార్యక్రమానికి సంబంధించి సమీక్ష సమావేశం బుధవారం ఎస్ యానం బీచ్ ఆవరణలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి సంక్రాంతి పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు ఈ ఉత్సవాలకు హాజరవుతారని, వీటికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు. గ్రామ ప్రజలంతా సహకరించి సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై బీచ్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ రావిరాల, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఆర్డీఓ మాధవి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, పలచోళ్ల పద్మనాభం, దంగేటి చిట్టిబాబు, అయితా బత్తుల రాజశేఖర్, ఇసుకపట్ల రఘుబాబు, పొలమూరి ధర్మపాల్ వివిధ శాఖల అధికారులు పంచాయతీరాజ్ రాజకుమార్ తహసిల్దార్ వాసా దివాకర్ ఎండిఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని కొబ్బరి చెక్కల వేలం పాట రూ.72,23,499



ప్రజా భూమి ప్రతినిధి-అయినవిల్లి

ప్రసిద్ధి చెందిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకుని తీసుకుని వెళ్ళు హక్కునకు బుధవారం ఆలయం వద్ద ఇ-టెండర్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆలయ కమీషనర్ కార్యనిర్వహ ణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.ది.16.11.2025 నుండి ది.15.11.2026 వరకు ఒక సంవత్సరం కాలమునకు కొబ్బరి చెక్కలను తీసుకుని వెళ్ళు హక్కునకు బహిరంగ వేలం నిర్వహించగా హెచ్చు పాటదారుగా తొండంగి మండలం, సీతారామపురం గ్రామానికి చెందిన గింజాల నాగ వెంకట సత్తిబాబు రూ.72,23,499లకు పాటను దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు. గత సంవత్సరం పాట రూ.45,00,000లు కాగా ఈ సంవత్సరం ఆధనంగా రూ.27,23,499లు అధికంగా వచ్చిందని ఆయన తెలిపారు. ఈ వేలం పాట అమలాపురం తనిఖీదారు జంపా రామలింగేశ్వర రావు పర్యవేక్షణలో జరగగా సదరు పాట గ్రామ పెద్దలు, పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి

## కుమ్మరి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి-అయినవిల్లి



శాలివాహనుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, ఆ సంఘం శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పేరేపి ఈశ్వర్ అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాగం గ్రామంలో తాడినాటి రామకృష్ణ నివాస గృహం వద్ద జరిగిన సమావేశంలో ఈశ్వర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి శాలివాహనులకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కుమ్మరి కుటుంబాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. శాలివాహన (కుమ్మరి) వర్గాలకు చెందిన వారు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శాలివాహనులకు సమాజంలో సముచిత స్థానం కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. కుండలు తయారికి కావలసిన మట్టిని ఉచితంగా ఇచ్చేందుకు ప్రభుత్వం జివో ఇచ్చేలా తన వంతు కృషి చేస్తానన్నారు.50 సవత్సరాల దాటిన వార్కి పెన్సన్ ,గ్రామ శివర్లో కుండల తాయరికి స్థలం ఎర్పాటు చేసేవిదంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తిసకు వెళ్లడం జరిగిందని, అందుకు అయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. శాలివాహన కుమ్మరి సంక్షేమ సంఘం అధ్యర్యంలో చైర్మన్ ఈశ్వర్ ను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలొ అంబేద్కర్ కోనసీమ జిల్లా డైరెక్టర్ ఎమ్.విజయ కుమారి, మాగాం తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తాడినాటి రామకృష్ణ,మానేపల్లి వీర బ్రహ్మం, తాడినాటి ప్రసాద్,మానేపల్లి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యోగివేమన నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట





రావులపాలెం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలానికి చెందిన గోపాలపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రముఖ తత్త్వవేత్త, ప్రజా కవి శ్రీ యోగి వేమన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి యోగివేమన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయనతో పాటు యోగి వేమన విగ్రహ దాత క్రియేటివ్ గ్రూప్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన సామాజిక సందేశాలు, ఆచరణలో విలువలు ఈనాటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. సమాజంలో సమానత్వం, నైతికత, మానవతా విలువలను ప్రతిఒక్కరూ తన జీవితంలో అవలంబించాలి అని పేర్కొన్నారు. యోగి వేమన విగ్రహం గ్రామానికి స్ఫూర్తిదాయక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అనంతరం కమిటీ పెద్దలు యువత అందరూ కలిసి జగ్గిరెడ్డి ని, నరేష్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కి సమస్యల పరిష్కారం కోసం

# వినతిపత్రం ఇచ్చిన ఎంపీపీ పాయమరంగమ్మ..

ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం





మండలంలోని చినార్కూర్ పంచాయతీ పరిదిలో అనేక సమస్యలతో కూడిన వినతి వినతి పత్రాన్ని కలెక్టర్ దినేష్ కుమార్ అందజేయడం జరిగింది అని ఎంపీపీ పాయం రంగమ్మ తెలియజేశారు అలాగే వారు మాటాడుతూ చినార్కూరు పంచాయతీలో 550 ఎకరాల భూమి సాగు జరుగుతుందని తరచూ వరదలు రావడంతో వ్యవసాయం ఆలస్యమవుతుందని వరదలు తీసిన తర్వాత నీళ్లు లేక పంటలు వెండి పోతున్నాయని అందుకు గాను శబరి నది నుండి మోటార్ ద్వారా పొలాలకు నీళ్లు అందించాలని అందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి మోటారు ఏర్పాటు చేయాలని అలాగే టేకుల బోరు గ్రామం నుండి కొండ్రాజుపేట సచివాలయం వరకు సి సి రోడ్డు నిర్మాణం చేయాలని అనేక సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చినార్కూర్ సర్పంచ్ అభిరామ్ లక్ష్మణరావు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఎన్ఆర్ఈజీ యస్ పనులు గుర్తింపు

-సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి





ప్రజా భూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామంలో గ్రామ సచివాలయము నందు గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన ఎం.జిఎన్ ఆర్.ఇ జి యస్ ఫైనల్ గ్రామసభ నిర్వహించుట జరిగింది సభలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ 2026/ 2027 ఆర్థిక సంవత్సరమునకు గాను పనులను గుర్తించుట జరిగిందని. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు మరియు సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ బి దేవానందం మెట్ట శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం తాసిల్దార్ కార్యాలయంలో గంధం దుర్గా కొండల రావుకు చెందిన భూమిని ఆన్లైన్ చేయడానికి లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ అశోక్ ప్రసాద్ 50వేల రూపాయలకు సెటిల్ చేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్ రాము.రాము ద్వారా తహసీల్దార్ అశోక్ ప్రసాద్ 50వేల నగదు తీసుకుంటుండగా రెడ్ హాండెడ్‌గా పట్టు కున్న ఎసిబి అధికారులు. దీంతో పాటు తహసీల్దారు టేబుల్‌లో అనధికారికంగా ఉన్న రూ.5,84,500 స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు.మొత్తం రూ.6,34,500 స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు.ఎసిబి దాడులలో పాల్గొన్న డిఎస్పీ ఎం. కిషోర్ కుమార్, సిఐలు వై.సతీష్, ఎన్.వి.బాస్కరరావు తహసీల్దార్ అశోక్ ను రాజమండ్రి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. గురువారం ఆయనను ఏసీబీ కోర్టు లో హాజరు పరుస్తారు. అనంతరం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తారు.

# సూర్య, చంద్రప్రభ వాహనాలపై శ్రీవారి విహారం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన బుధవారం స్వామివారు సూర్య, చంద్రప్రభ వాహనాలపై ఊరేగి భక్తులకు కనువిందు చేశారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలైన కార్యక్రమాలు నవనీత హారతి, విష్వక్సేనపూజ, పుణ్యాహవచనము, పారమాత్మిక ఉపనిషత్ పూర్వక అష్టోత్తర శతకలశాభిషేకం, ప్రధాన హెూమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ జరిపారు. శ్రీ కృష్ణ అలంకరణలో సూర్యప్రభ వాహనంపై స్వామివారు మాడ వీధుల్లో ఊరేగారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హెూమములు, నవగ్రహ హెూమములు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర మూల మంత్ర పూర్వక శ్రీ వేంకటేశ్వర హెూమము, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణ జరిపారు. అనంతరం మోహినీ అలం కరణలో చంద్రప్రభ వాహనంపై స్వామివారు పుర వీధుల్లో ఊరేగారు. ఉదయం నుంచి జరిగిన కార్యక్రమాల్లో స్వామివారి దర్శనానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు దగ్గర ఉండి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## శరవేగంగా నాల్గవవార్డ్ లో సీసీరోడ్డు నిర్మాణ పనులు

-దగ్గరుండి పరిశీలిస్తున్న కౌన్సిలర్ స్వేతామధు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో గీత థియేటర్ సమీపంలో నాలుగో వార్డ్ నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు బుధవారం ఇక్కడ జరుగుతున్న సిసి రోడ్డు పనులను నాలుగో వార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా మధు, సచివాలయం కార్యదర్శి సత్తి ధన కృష్ణారెడ్డి, దగ్గరుండి పరిశీలించారు.అలాగే కాంట్రాక్టర్ పెంటపాటి అన్నవరం బాధ్యతగా రోడ్డు పనులను దగ్గరుండి చేయిస్తున్న ఈ సిసి రోడ్ నిర్మాణ గీత థియేటర్ వద్ద మున్సిపల్ 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి కేటాయించిన 7లక్షల 74 వేల 551 రూపాయలతో 98 మీటర్లు పొడవు,3 మీటర్లు వెడల్పు గల సీసీ రోడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని కౌన్సిలర్ స్వేతామధు ఈసందర్భంగా పేర్కొన్నారు.ఇప్పటి వరకూ అస్తవ్యస్తంగా ఉన్న ఈ రహదారికి సిసి రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గుడ్ సమారిటన్ ఇవాంజిలికల్ లూథరన్ చర్చి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఘనంగా బిషప్ డే సెలబ్రేషన్స్





ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని చిన్నార్కూర్ గ్రామంలో చర్చి గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు ఆసియా ఖండము లోని తొలి మహిళా బిషప్ రెవ.డా.కటాక్షమ్మ పాల్ రాజ్ గారి జయంతి సభ ను సంస్థ అధ్యక్షులు రెవ.డా.రాధాఅబ్రాహాం అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్,సి.యస్.ఐ. చర్చి భద్రాచలం పాస్ట్రేట్ గ్రూప్ చైర్మన్.రెవ. కె.తిమోతి విజయ్ కుమార్ హాజరై ప్రసంగించారు. కటాక్షమ్మ పాల్ రాజ్ కి, నివాళులు అర్పించారు .వారి సేవలు,పరిచర్య జీవితం గూర్చి కొనియాడారు సంస్థ అధినేత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.కె. అబ్రహం మాట్లాడుతూ సంస్థ స్థాపించి 51 సంవత్సరాలు అయింది.ఈ మధ్య కాలంలో సంస్థ పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాల, సెయింట్ పాల్స్ విద్యాసంస్థలు,పేదలకు ఉచితంగా విధ్య, వైద్యం,ఉపాధి కల్పించడం జరిగింది అని యేసుక్రీస్తు సువార్తను ప్రకటించడం తో సమాజంలో మార్పు వచ్చింది , సంఘాలు నిర్మించబడ్డాయి. శాంతి, సమాధానం నెలకొల్పబడింది.అన్నారు.ఈ సభకు 500 మంది సంఘ సభ్యులు హాజరయ్యారు. సంస్థ అధికారులు రెవ.తిమోతి,రెవ.జాన్ పున్నయ్య,రెవ.జోషప్,రెవ.ఆశీర్వాదం,రెవ.పాల్ సుధాకర్,స్థానిక పాస్టర్.రెవ.కోట.కరుణాకర్, పాస్టర్లు రెవ.యోహాను,రెవ.పాల్ సత్యం,చిన్నార్కూరు సర్పంచ్ సున్నం.అభిరామ్, స్థానిక మండలం యం.పి.పి. పాయం రంగమ్మ,, పాస్టర్స్, విశ్వాసులు,గ్రామ పెద్దలు.పాస్టర్.రెవ.రమేష్ , పాస్టర్.యిర్మీయా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భీమేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీల్లో ఆదాయం లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 05-07-2025 నుంచి 15-10-2025 వరకు 102 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ24,72,056/-రూపాయలు, 2.200మిల్లి గ్రాములు బంగారం,99 గ్రాములు వెండి రాగా, అన్నదానం హుండీ ద్వారా లక్షా 64,వేల 675/-రూపాయిలు వచ్చినట్లు భీమేశ్వర స్వామి దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని మీడియాకు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ పర్యవేక్షించారు. అలాగే రామచంద్రపురం డివిజన్ తనిఖీదారులు బాలాజీ రాంప్రసాద్ , గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వి. బాలకృష్ణ , వెల్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వై వి వి సత్యనారాయణ , అర్చకులు సిబ్బంది ,సేవా సిబ్బంది, భక్తులు, పెంకే సాంబశివ ,ఆళ్ల బుజ్జి , దవులూరి రామకృష్ణ ,అల్లం రామకృష్ణ , నవీన్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సవరపాలెంలో శ్రీ సత్య దేవ రథం దర్శించుకున్న భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం సత్యదేవ రథం టూర్ ప్రోగ్రామ్ ఇంచార్జి తాటిపాక రాంజీ, ఆలయ అర్చకులు నరసింహ మూర్తి లను మరియు సత్తి బాలకృష్ణ సహకారాలతో అన్నవరం ప్రసాదం తెచ్చి ఉన్నారుశ్రీ రమా వీరవెంకట సత్యనా రాయణ స్వామి వారి పంచాయతన క్షేత్రం( సవరప్పాలెం) ఆలయ కమిటీ పెద్దలు, ఆలయ అర్చకులు వీర వెంకట సత్యనారాయణ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారికి స్వామివారి ఖండువాలు వేసి వేదఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు గ్రామ పెద్దలు రథం దగ్గరికి వచ్చి దర్శించుకున్నారు ఇలాంటి అవకాశం వచ్చినందుకు చాలా ఆనందంతో గ్రామ స్తులు దర్శించుకున్నారు

ప్రజాభూమి
జనరల్ 18
గురువారం 16 ,అక్టోబర్ 2025

# గూగుల్ క్లౌడ్ సర్వీసులు రాష్ట్రానికి రావడం చారిత్రక ఘట్టం

## జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్



ప్రజాభూమిప్రతినిది - ఏలూరు జిల్లా.

అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ క్లౌడ్ సర్వీసులు రావడం చారిత్రక ఘట్టమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాఐటీ రంగంలో విశేషమైన అభివృద్ధి జరగడంతో పాటు నిరుద్యోగ యువతకు సరికొత్త ఉద్యోగ అవకాశాలు, పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఐటీ మంత్రి, నారా లోకేష్ దూరదృష్టి, కృషి, మరియు ప్రగతిశీల ఆలోచనల ఫలితంగానే అంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో మరో గొప్ప విజయాన్ని సాధించిందన్నారు. గూగుల్ క్లౌడ్ పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ద్వారా ఐటీ రంగంలో విశేషమైన అభివృద్ధి జరగడంతో పాటు నిరుద్యోగ యువతకు సరికొత్త ఉద్యోగ అవకాశాలు, శిక్షణా అవకాశాలు విస్తృతంగా లభించనున్నాయన్నారు. ఇది కేవలం పెట్టుబడి మాత్రమే కాదని,రాష్ట్ర టెక్నాలజీ భవిష్యత్తుకు నూతన దశను తెరుస్తున్న చారిత్రక అడుగు అని అన్నారు. గతంలో అమరావతి రాజధాని ప్రణాళికలోనే ఐటీ, ఇన్నోవేషన్, డిజిటల్ ఎకానమీపై నారా చంద్రబాబు నాయుడు వేసిన పునాదులు నేడు ఫలిస్తున్నాయని, ఈ సాఫల్యం దేశవ్యాప్తంగా అంధ్రప్రదేశ్కు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలియజేస్తూ"ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర యువతకు భవిష్యత్తు మరింత వెలుగునిచ్చేలా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో వేలాది కొత్త ఉద్యోగాలు, సాంకేతిక అవకాశాలు రాష్ట్రంలోకి వస్తాయన్నారు.

### విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

- కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

సమాజంలో విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం జాతీయ వైట్ కేన్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ వద్ద ర్యాలీ ని కలెక్టర్ వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని వాటి జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలన్నారు. అర్హులైన ప్రతీ దివ్యంగులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని, ఇంకా ఎవరైనా సంక్షేమ కార్యక్రమాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఏలూరు కలెక్టరేట్ ఆవరణలోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పిస్తే, తప్పక పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్, విజువల్లీ ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి. రాధ రాణి, ఏలూరు జిల్లా అధ్యక్షులు జి. డి.వి.ఎస్.వీర భద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మదన్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్. కర్ణుడు, కోశాధికారి వై. రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ నుండి ప్రారంభమైన ర్యాలీ జన్మభూమి పార్క్ మీదుగా ఏటిగట్టు నుండి తిరిగి కలెక్టరేట్ కి చేరుకుంది.

## ప్రధాని సభకు తరలి వెళ్ళిన ఎమ్మెల్యే పార్టీ శ్రేణులు



ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

కర్నూలులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై గురువారం జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు తరలి వెళ్లిన దెందులూరు శ్రేణులు - దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో దుగ్గిరాల క్యాంపు కార్యాలయం వద్ద నుంచి కర్నూలుకు బయలుదేరిన ప్రత్యేక బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ శ్రీమతి గారపాటి రామసీత.

# గోకులం షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం



బుట్టాయగూడెం మండలంలో సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మంజూరైన గోకులం షెడ్ల నిర్మాణ పనులకు పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు. మండలంలోని దొరమామిడిలో బుధవారం గోకులం షెడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బాలరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పశు పోషకుల సంక్షేమం, పాల ఉత్పత్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గోకులం షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రైతులకు, పశు పోషకులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, నాయకులు జి.ఎస్. నాయుడు, మనోహర్, తీగల గోపాలకృష్ణ, పూనెంరాజా పాల్గొన్నారు.

## గ్రేడ్ వర్జీనియా పొగాకుకు కిలోకు రూ.300 ధర కల్పించాలి



ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం

లో గ్రేడ్ వర్జీనియా పొగాకుకు కిలోకు రూ.300 ధర కల్పించాలని రైతులు వద్దనున్న వర్జీనియా పొగాకును పూర్తిగా కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు బుధవారం జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో నిర్వహించిన రైతు సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు లో గ్రేడ్ వర్జీనియా పొగాకుకు కనీస ధర కల్పించకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇలా చేసి రైతులకు మేలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తొందరగా ఆలోచన చేసి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు

## ఏజన్సీ గిరిజన గ్రామాలలో రోడ్డు నిర్మాణాలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

### రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర




ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

పోలవరం మండలంలోని రేపల్లెవాడ వింజరం, ఇటుకలకోట మీదుగా పోలవరం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ పోలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర చేపట్టింది. రేపల్లెవాడ ప్రధాన కూడలి వద్ద ప్రజా సంఘాల నాయకులు బోరగం భూచంద్రరావు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ రేపల్లెవాడ నుండి పోలవరం రహదారిని 20 ఏళ్ల కిందట నిర్మాణం చేశారని అన్నారు.ప్రభుత్వాలు పాలకులు ప్రజా ప్రతినిధులు మారుతున్న ఈ రహదారి నిర్మాణం మాత్రం అలానే ఉందని అన్నారు. రహదారులు అభివృద్ధి చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. 2022 సంవత్సరంలో 6 కోట్ల రూపాయల నిధులను కేటాయించిన, నిర్మాణం చేపట్టలేదని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రహదారి అభివృద్ధి చేస్తున్నామంటు, నిత్యం ప్రచారం చేస్తున్నరని, ఈ రహదారికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ రహదారి వెంబడి నాలుగు హైస్కూల్ లు, ఒక ప్రభుత్వ ఆస్పత్రి, మండల కార్యాలయాలు ఉన్నాయని, ప్రజల నిత్యం ఈ రహదారినే ఉపయోగిస్తున్నారని అన్నారు. మండల కేంద్రానికి తరచూ వచ్చే ప్రజల ప్రయాణికులు ఉద్యోగులు ఈ రహదారిలో గోతులుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులు ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. నెలరోజుల గడువులో ప్రభుత్వం రహదారి నిర్మాణం పనులు ప్రారంభించక పోతే ఈ ప్రాంత ప్రజానికం, ఈ ప్రాంత ప్రజలతో పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా గ్రామ గ్రామన ఆందోళన చేపడతామని హెచ్చరించారు. యాత్ర ముగింపు సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి యాత్ర ముగించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు తామ బాలరాజు, మడివి చలపతిరావు, టి.శాంతి కుమారి,గోకూరి పాండవులు, కృష్ణ, నాగమణి, గంగాదేవి, పోసి బాబు, ఇంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## చలో ఐటిడిఎ ను విజయవంతం చేయాలి

### సిపిఐ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య



ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి సిపిఐ తలపెట్టిన ఛలో ఐటీడీఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ పోలవరం డివిజన్ కార్యదర్శి కారం దారయ్య అన్నారు. మండల కేంద్రంలోని కొత్తపేటలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశాన్ని తెల్లం మునేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధారయ్య మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏలు స్థాపించిన అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే ఉందని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 22న ఛలో ఐటీడీఏ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని గత ఏడు రోజులుగా స్థానిక తహసి ల్దార్ కార్యాలయం ఎదుట నిరావధిక నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి ప్రణీత్ కు సంఘీభావం తెలియచేసి, ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చోడెం దుర్గ, సహాయక కార్యదర్శి ఊకే చంద్రం,బేతి కిషోర్, బుద్ధుల ముత్యాలమ్మ, చోడెం వేంకటేశ్వరావు, చోడెం రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దెందులూరులో ప్రపంచ చేతుల భద్రత దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

డిఆర్ అండి స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో కళాశాలలో అబ్దుల్కలాం జయంతి, ప్రపంచ చేతుల భద్రత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అబ్దుల్ కలాం 1931 వ సంవత్సరం తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించారు. ఈయన జయంతినే అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు కలాం పేద కుటుంబంలో జన్మించడం చేత చిన్న వయసు నుండే పనులు చేయటం అనగా ఇంటి ఇంటికి వార్తాపత్రికను పంపిణీ చేసేవారు. ఒక సాధారణ వ్యక్తి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగారు. అంతేకాకుండా మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజనీరుగా పనిచేశారు .భారతదేశానికి 2002 నుండి 2007 వరకు రాష్ట్రపతిగా సేవలు అందించారు. యువతలో విజయకాంక్ష పెంపొందించేవారు కలలు కనడం కాదు వాటిని సహకారం చేసుకోవాలి అన్నారు. చిన్నచిన్న లక్ష్యాలు ఉండటం వేరు అని చెప్పేవారు 1997 భారతరత్న బిరుదు పొందారు. ఈయన ఆత్మ కథ వింగ్స్ ఆఫ్ ఫైర్. ఎస్ హేమ మాట్లాడుతూ ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం గురించి విద్యార్థులకు మృత్య రూపంలో నాటిక రూపంలో తెలియజేశారు. చేతులను సబ్బుతో కడుక్కోవడం వల్ల కలిగే ప్రయోజనాలు చేతుల శుభ్రతను హైలెట్ చేస్తూ సరిగ్గా కడుక్కోకపోతే వచ్చే వ్యాధులు గూర్చి చెబుతూ ఈ డేని నిర్వహిస్తారు .మనం చేతులను ఫ్రీక్వెంట్గా కడగాలి లేకుంటే చాలా ప్రమాదం. ఉదాహ రణ డయేరియా ,కలరా ,టైఫాయిడ్, జలుబు, వ్యాధులు వంటి వ్యాపిస్తాయి. కాబట్టి ఆహారం తినే ముందు తప్పని సరిగా చేతులు శుభ్రపరుచుకోవాలి, టాయిలెట్కి వెళ్ళిన తర్వాత కూడా చేతులు శుభ్రంగా చేసుకోవాలి. ఈ టిప్స్ ఫాలో అయితే వ్యాపించే వ్యాధులను అడ్డుకోవచ్చు .విద్యార్థులు హ్యాండ్ వాష్ను ఏ పద్ధతి అవలంబించాలో చక్కటి నృత్య ప్రదర్శన రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భూమి పట్టాలు మీవే, పంట గురించి అడగవద్దు



ప్రజా భూమి ప్రతినిధి - తాళ్లపూడి



తాళ్లపూడి మండలం తుపాకుల గూడెం రెవెన్యూ పరిధి లోని 28 ఎకరాల కొండ పోరంబోకు భూమి విషయంలో తాళ్లపూడి రెవెన్యూ అధికారులు తమ ఎస్సిల కు న్యాయం చెయ్యటం లేదని, తమ స్థలాలను ఆక్రమించుకున్న గోపవరం రైతులకు అండగా వుంటున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. గత కొంత కాలంగా 25 మందికి ఇచ్చిన 28 ఎకరాలు భూమి ఉమ్మడిగానే ఉండిపోగా, సబ్ డివిజన్ చెయ్యలేదు. ఇవే భూములను తమ వంటూ గోపవరంకి చెందిన కొంతమంది పంట వేసుకుంటున్నారు. ఇటీవల కలెక్టర్ దృష్టికి వెళ్లగా, దానిని ఎట్టకేలకు తుపాకుల గూడెం రైతులకు చెందిన భూములుగానే గుర్తించామని సబ్ డివిజన్ చేయిస్తామని తహస్లిల్ర్ద్ మాట ఇచ్చారని, తీరా పంట విషయానికి వస్తే దాని విషయం సంబంధం లేదని అంటున్నారని డాకే రాజు భాదితులు తరపున వెల్లడించారు. ఇటీవల గోపవరం రైతులు జామయిల్ నరికి పట్టుకెళుతుంటే పిర్యాదు చేసిన పట్టించుకోలేదని, బుధవారం తాము పొలం లోకి వెళ్తే గోపవరం వాళ్ళు పిర్యాదు చేస్తే మమ్మల్ని నిలువ రిస్తున్నారని ఆరోపించారు. పట్టలున్నాయి, పాస్బుక్ లున్నాయి కానీ గోపవరం రైతులకు అధికారులు వత్తసు పలుకుతున్నారని రాజు ఆరోపించారు. అంతే కాక సోమవారం సబ్ డివిజన్ చేస్తానని మమ్మల్ని నమ్మించి అవతల వారికి వత్తాసు పలుకుతున్నారని డాకే వెంకయమ్మ, గండి రత్నకుమారి, తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం లో న్యాయం జరగక పోతే ఆందోళన తప్పదని బాధిత రైతులు వెల్లడించారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

## కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి - కొవ్వూరు

జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చులను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రైతు నీరుకొండ సత్యనారాయణ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో 12 ఎకరాల్లో చెరకు, బొప్పాయి, అరటి, పసుపు, కంద, డ్రాగన్ ఫ్రూట్, జామ మొక్కలను సాగు చేయడం అభినందనీయమని, పలువురికి ఆదర్శం అని తెలిపారు. జిల్లాలో మొత్తం 43 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోందని, అందులో 2300 మంది రైతులు పూర్తిస్థాయిలో ప్రకృతి పద్ధతులను అనుసరిస్తున్నారని చెప్పారు. అలాగే 18 డ్రోన్ల టెక్నాలజీ ద్వారా 7800 మంది రైతులు 10600 ఎకరాల్లో కషాయాలు వాడుతూ పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆవుపేడ, మూత్రం ద్వారా జీవామృతం తయారీ, మల్చింగ్, లింగాకర్షణ బుట్టల వాడకం వంటి ప్రకృతి పద్ధతులపై కలెక్టర్ రైతులతో చర్చించారు. ఈ సందర్శనం చాలా సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఏక్కడైనా సంస్కరణలు తొలి అడుగుతో సాధ్యం అవుతుందని, ఆ దిశలో కృషి చెయ్యడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్. మల్లికార్జున రావు, హెచ్.ఓ. డి. సుధీర్ కుమార్ (కొవ్వూరు), ఏపిసిఎన్ఎఫ్ డీపీఎం బి. తాతారావు, అదనపు డీపీఎం మహబూబ్ వలి, వ్యవసాయ శాఖ ఏడి చింతల శ్రీనివాస్, ఏఓ ఎ. గంగాధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257 housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY RNI NO:APTEL/2023/90641. Cell: 9502116677